




www.aksharamtelugudaily.com

# సుఖం అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక

గురువారం 23 నవంబర్ 2023 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12+12 సంపుటి : 06 సంచిక : 246 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



కేసీఆర్‌తోనే గిరిజనులకు సాధికారత



# భూముల దొంగ రేవంత్

పెద్ద కబ్జాదారు.. అసలు కాంగ్రెస్ గెలిస్తే కదా.. రేవంతైనా, ఎవరైనా సీఎం అయ్యేది
ఉద్యమంలో ఆంధ్రోళ్ల పంచన చేరిండు.. ఉద్యమకారులపైకే తుపాకీ ఎక్కుపెట్టిండు
50 లక్షలతో దొరికిపోయిన చోర్.. అది మెడల్ అంటడు.. చిప్పకూడు తిన్నా సిగ్గురాలేదు
ఎన్నికల్లో ఎమ్మెల్యే టికెట్లు అమ్ముకున్నడు.. కాంగ్రెసోళ్లే ఈ సంగతి చెప్పారు
కొడంగల్‌ను ఆయన ఉద్ధరించిందేంది ఇక్కడ చాలదని కామారెడ్డికి వస్తడట!
అక్కడ అంగీ ఊడేదాక తరిమి కొడుతున్నరు.. కొడంగల్‌లో లాగు ఊడగొట్టండి
ఇలాంటి వాళ్లను రాజకీయాల నుంచి తరిమేయాలి.. కొడంగల్ సభలో కేసీఆర్ గర్జన






హైదరాబాద్, నవంబర్ 22 (అక్షరం న్యూస్): జైల్లో చిప్పకూడు తిన్నా పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డికి ఇంకా బుద్ధి రాలేదని ము ఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు విమర్శించారు. దొరికిన చోటల్లా భూ కబ్జాలకు పాల్పడిన రేవంత్‌ను రాజకీయాల నుంచి తరిమికొట్టాలని ప్రజలకు పిలుపునిచ్చారు. పేదల భూము లు గుంజుకొనేందుకే కాంగ్రెస్ పార్టీ ధరణిని తీసేసి భూమాత తెస్తామని చెప్తున్నదని నిప్పు లు చెరిగారు. కొడంగల్, పరిగి, తాండూరు, మహబూబ్‌నగర్‌లో బుధవారం నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభల్లో సీఎం కేసీఆర్ ప్రసంగించారు. 'రేవంత్‌రెడ్డి పెద్ద భూకబ్జాదారు. ఎక్కడపడితే అక్కడ భూకబ్జాలు చేసిండు. పొద్దున లేస్తే ఆయన దృష్టంతా కబ్జాల మీదనే ఉంటది. మహబూబ్‌నగర్ జిల్లాలోనే అనేక భూ కబ్జాలు చేసిండు. నోట్ల కట్టలతో పట్టపగలు దొరికిన దొంగ. ఇంకా సత్యహరిశ్చంద్రు డి లెక్క మాట్లాడితే ఎట్లా? కామారెడ్డిలో ప్రజ లు అంగి ఊడదీసి ఉతుకుతున్నరు. కొండగల్‌లో లాగు ఊడదీసేలా ఓడించాలి' అని ప్రజలకు పిలుపునిచ్చారు. పేదరికం లేని తెలంగాణను చూడటమే తన కల అని ప్రకటించారు.

---

కాంగ్రెస్‌కు ఓటేస్తే మీటర్లకు

## ఒప్పుకొన్నట్టే

బీజేపీ, కాంగ్రెస్ బండారం బట్టబయలు
మోటర్లకు మీటర్లపై 2 పార్టీలది ఒకేమాట
బీజేపీ, కాంగ్రెస్ రాష్ట్రాల్లో మోటర్లకు మీటర్లు
మీటర్లు పెట్టేందుకు కర్ణాటక అసెంబ్లీ తీర్మానం
దేశంలో రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ ఒక్కరే
నిజాలు బయటపెట్టిన కేంద్రమంత్రి నిర్మల
వ్యవసాయంపై స్వామినాథన్ సిఫారసులు
బుట్టదాఖలు చేసిన ఆ రెండు ఢిల్లీ పార్టీలు
సిద్దిపేటలో మీడియాతో మంత్రి హరీశ్‌రావు



**సిద్దిపేట, నవంబర్ 22**
: కేంద్రంలోని బీజేపీ శాసించింది.. రాష్ట్రాల్లోని కాంగ్రెస్ పార్టీ అమలుచేసింది. వ్యవసాయ మోటర్లకు మీటర్లు పెట్టే విషయంలో కాంగ్రెస్, బీజేపీ కుమ్మకయ్యాయన్న సంగతి కేంద్ర మంత్రి నిర్మలాసీతారామన్ మాటలతో బట్టబయలైందని రాష్ట్ర ఆర్థికమం త్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. బాయిలకాడ మోటర్లకు మీటర్లు పెడితేనే రుణాలు తెచ్చుకొనేందుకు అనుమతిస్తామన్న కేంద్రం షరతులను కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలు కూడా అమ లు చేశాయని ఈ విషయాన్ని స్వయంగా కేం ద్ర మంత్రి వెల్లడించారని తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని శివానుభవ మండపంలో బుధవారం హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు. కేంద్రం షరతులకు


---

## రాష్ట్రాన్ని మింగడమే కాంగ్రెస్ పని

-కాంగ్రెస్ వస్తే ఆరు నెలలకో ముఖ్యమంత్రి
-తొమ్మిదిన్నరేండ్ల అభివృద్ధి మీ కండ్లముందే
-హైదరాబాద్‌లో ఇకపై 24 గంటల తాగునీరు 250 కిలోమీటర్ల మేర మెట్రోను విస్తరిస్తాం
-రూ. 25వేల కోట్లతో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ అదనంగా లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు
-జనవరి నుంచి కొత్త రేషన్ కార్డులు, పింఛన్లు
హైదరాబాద్, ముల్కనూరు, చౌటుప్పల్, కోదాడ రోడ్‌షోలలో మంత్రి కేటీఆర్

**హైదరాబాద్, నవంబర్ 22 (అక్షరం న్యూస్)**
తొమ్మిదిన్నరేండ్లలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల్లా చేసుకొని రాష్ట్రాన్ని ప్రగతిపథంలోకి తీసుకు వెళ్లామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పేర్కొన్నారు. ఈ ప్రగతి ఇలాగే కొనసాగాలన్నా, శాంతిభద్రతలు బాగుండాలన్నా, హైదరాబాద్ విశ్వనగరం కావాలన్నా స్థిరమైన ప్రభుత్వం, బలమైన నాయకత్వంతోనే సాధ్యమని తెలిపారు. మంచి చేసే నాయకుడిని, పనిచేసే ప్రభుత్వాన్ని ఆదరించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రేమ ఉంటే వచ్చే టర్మ్‌లో మెట్రోను 250 కిలోమీటర్ల వరకు విస్తరిస్తామని

మిగతా 2లో..



---

## 8 కోట్ల తీగలాగితే.. 200 కోట్ల డొంక!

కాంగ్రెస్ నేత వివేక్ అక్రమాలు బట్టబయలు
నకిలీ సంస్థను స్థాపించి భారీగా మోసాలు: ఈడీ
ఆదాయం 20 లక్షలు.. అప్పులు 64 కోట్లు,
అక్రమ లావాదేవీలు 200 కోట్లు
విజిలెన్స్ సెక్యూరిటీస్‌లో అక్రమాలు
ఈడీ సోదాల్లో అక్రమ ఆస్తులు, అనుమానాస్పద డాక్యుమెంట్లు లభ్యం
సోదరుడు వినోద్ పాత్రపై అనుమానాలు
కావాలనే పనులు ఆలస్యం.. పెరిగినఖర్చు
వివేక్‌పై ఫెమా చట్టం కింద కేసు నమోదు




---

## ఎన్నికల ప్రక్రియలో జోక్యం చేసుకోలేం: హైకోర్టు

**హైదరాబాద్, నవంబర్ 22 (అక్షరం న్యూస్)**
ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేయకుండా అలంపూర్ నియోజకవర్గం నుంచి ఎన్నికల్లో పోటీ చేస్తున్న ఓ అభ్యర్థి నామినేషన్‌ను తిరసరించేలా ఆదేశాలు ఇవ్వాలని దాఖలైన పిటిషన్‌లో జోక్యం చేసుకోలేమని హైకోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయ్యాక తాము ఆ వ్యవహారాల్లో జోక్యం చేసుకోలేమని ప్రకటించింది. ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంటూ.. పిటిషన్‌పై విచారణ ముగించింది. జోగుళాంబ గద్వాల జిల్లా ఉండవల్లి మండలం పుల్లూర్ పంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్ విజయుడు ఆ పదవికి రాజీనామా చేయకుండానే అలంపూర్ నుంచి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారని, దానిని తిరసరించేలా రిటర్నింగ్ అధికారికి ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ ఇదే స్థానం నుంచి పోటీ చేస్తున్న ప్రసన్నకుమార్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ అనిల్‌కుమార్ ధర్మాసనం బుధవారం విచారణ జరిపింది.



---


ఇంటి వద్దే ఓటు వేసిన

## 9 వేల మంది ఓటర్లు

26 కల్లా ఓటింగ్ ప్రక్రియ పూర్తికి ఎన్నికల సంఘం ఆదేశాలు

**హైదరాబాద్, నవంబర్ 22 (అక్షరం న్యూస్)**
రాష్ట్రంలో ప్రస్తుత అసెంబ్లీ ఎన్నికల్లో 9 వేల మంది ఓటర్లు ఇంటి వద్దే తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారు. వీరిలో దివ్యాంగులు, 80 ఏండ్ల పైబడిన వారు, అత్యవసర సేవలందించే 13 శాఖల అధికారులు, ఉద్యోగులు ఉన్నారు. వీరికోసం ఎన్నికల సంఘం పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించింది. దీంతో ఓటింగ్‌కు 12 డీ ఫాం ద్వారా 29,267 మంది దరఖాస్తు చేసుకొన్నారు. వీరిలో ఇప్పటివరకు 9,174 మంది

మిగతా 2లో..



# భూముల దొంగ రేవంత్

ఆ దిశగా చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని చెప్పా రు. బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

కండ్లముందే తెలంగాణ ప్రగతి

బీఆర్ఎస్ పార్టీ చరిత్ర, పదేండ్లలో చేసిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు అందరి కండ్లముందే ఉన్నాయని సీఎం కేసీఆర్ అన్నారు. 'దేశంలో ఎక్కడా లేనివిధంగా పెన్షన్ రూ.2 వేలు ఇస్తున్నాం. రాబోయే రోజుల్లో ఆ మొత్తాన్ని రూ.5 వేలు చేస్తాం. కంటివెలుగు, అమ్మ ఒడి, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ వంటి పథకాలు పెట్టి తొలుత పేదల సంక్షేమాన్ని చేపట్టాం. వ్యవసాయ స్థిరీకరణపై దృష్టిసారించాం. మా రుమూల పల్లెలకు, తండాలకు కూడా తాగునీరు ఇచ్చాం. ప్రజలకు ఏవి అవసరమో తెలుసుకొని మానవీయకోణంలో అనేక కార్యక్రమాలను చేపట్టాం. రైతు పక్షాన, ప్రజల పక్షాన ఉండేటోళ్లను కాపాడాలి. అప్పుడే అభివృద్ధి జరుగుతుంది. 50 ఏండ్ల కాంగ్రెస్ పాలనలో ఏం జరిగిందో పోల్చి చూడాలి. అభ్యర్థుల గు ణగణాలతోపాటు అంతకంటే వారి వెనుక ఉన్న పార్టీల చరిత్రను, పాలసీలను, పేదలు, రాష్ట్రం గురించి పార్టీ దృక్పథాన్ని, అవగాహనను చూసి ఓటేస్తేనే ఐదేండ్లపాటు మంచి పరిపాలన అందుతుంది' అని సీఎం కేసీఆర్ అ న్నారు. ఎన్నికల తర్వాత రైతుబీమాను రూ. 16 వేలకు పెంచుతామని చెప్పారు. తొమ్మిదిన్నరేండ్లలో ముస్లింల సంక్షేమానికి రూ.12 వేల కోట్లు ఖర్చు చేశామని వివరించారు. బీజే పీ భయం చూపి ముస్లింలను కాంగ్రెస్ ఓటుబ్యాంకుగా వాడుకొన్నదని విమర్శించారు. మైనార్టీ యువత కోసం తాము ప్రత్యేక ఐటీ పార్కులను ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపట్టామని, ప్రతి ఒక్కరి ముఖంలో నవ్వులు చూ డాలన్నదే బీఆర్ఎస్ లక్ష్యమని చెప్పారు.

భూ మాత కాదు.. భూ మేత!

రైతుబంధు దుబారా అన్న కాంగ్రెస్ నేతలపై సీఎం కేసీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు. 'ప్రస్తుత పీసీసీ అధ్యక్షుడు 24 గంటల కరెంటు వద్దంటున్నారు. 3 గంటలు సరిపోతుందని చెప్తున్నారు. అదెట్ల అని అడిగితే 10 హెచ్‌పీ మోటర్లు కొనుక్కోవాలని చెప్తున్నారు. రాష్ట్రంలో 30 లక్షల బో ర్లు ఉన్నాయి. వాటన్నింటికి 10 హెచ్‌పీ మోట ర్లు ఎవరు కొనివ్వాలి? పొరపాటున కాంగ్రెస్ గెలిస్తే కరెంటు మళ్లీ కాట కలుస్తది. గతంలో రైతుల బతుకులు ప్రభుత్వం చేతిలో ఉండే. మేం ఆ అధికారాన్ని రైతులకే అప్పగించాం. అ లాంటి ధరణిని బంగాళాఖాతంలో వేస్తామని మాట్లాడుతున్నారు' అని సీఎం మండిపడ్డారు.

ఇక పేదరిక నిర్మూలన జరిగే తెలంగాణ కావాలి. నూరుశాతం అక్షరాస్యత ఉన్న తెలంగాణ కావాలె. ఈ రాష్ట్రం నుంచి పేదరికాన్ని పారదోలేదాక పనిచేయాలనే ఉద్దేశంతోనే ఫైట్ చేస్తున్నం. నేను ఇప్పటికే మీ దయతో రెండుసార్లు సీఎం అయ్యాను. ఇక నాకు పదవని కాదు.. తెలంగాణ అన్నింట్లో నంబర్-1 కావాలనే కమిట్‌మెంట్‌తోని కొట్లాడుతున్న.

-సీఎం కేసీఆర్

సేవాలాల్ సేనకు ప్రత్యేక కృతజ్ఞతలు

బీఆర్ఎస్ ప్రభుత్వం 3,500 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చటంతో ఇప్పు డు లంబాడా బిడ్డలే సర్పంచ్‌లుగా అభివృద్ధి చేసుకుంటున్నారని సీఎం కేసీఆర్ తెలిపారు. 'హైదరాబాద్‌లో పేరుకే బంజారాహిల్స్. కానీ సమైక్యపాలనలో అక్కడ బంజారాలు లేకుంటపోయారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర చరిత్రలోనే మొదటిసారిగా ఎయిర్‌కండిషన్డ్ బం జారా భవన్‌ను, బ్రహ్మాండమైన హాల్‌ను నిర్మించింది. సేవాలాల్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్నం. బీఆర్ఎస్‌కు సేవాలాల్ సేన మద్దతు తెలపడం ఆనందంగా ఉన్నది. అందుకు నా కృతజ్ఞతలు. రాబోయే రోజుల్లో లంబాడాలు, బంజారాలు కోరినవన్నీ చేస్తాం' అని సీఎం కేసీఆర్ భరోసా ఇచ్చారు.

నరేందర్‌రెడ్డికి ప్రమోషన్ వస్తది

నరేందర్‌రెడ్డి గెలిచాకే కొడంగల్ ఎంతో అభివృద్ధి చెందిందని, నియోజకవర్గాన్ని కేటీఆర్ దత్తత తీసుకుని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కేసీఆర్ ప్రశంసించారు. బస్‌డిపో, డిగ్రీ కాలేజీ, రోడ్లు వచ్చాయని చెప్పారు. ఈ సారి నరేందర్‌రెడ్డిని గెలిపిస్తే ఆయన స్థాయి పెరుగుతదని, ప్రమోషన్ వస్తదని చెప్పారు. 'కొడంగల్ నియోజకవర్గం వెనుకబడ్డ ప్రాంతం కాబట్టి ఒక రోజు నేనంతా ఇక్కడే ఉండి ఎన్ని వందల కోట్లు కావాలంటే అంత ఇస్తం. పరిశ్రమలు, ఉద్యోగాలు, రోడ్లు, పారిశ్రామికవాడలు కావాలని అడుగుతున్నరు. అన్నీ చేస్తం. నరేందర్‌రెడ్డి గెలిస్తే ప్రజలకు లాభమైతది. రేవంత్‌రెడ్డి గెలిస్తే పైరవీకారులకు లాభమైతది. కొడంగల్‌ను అభివృద్ధిచేసే బాధ్యతనాది. పాలమూరు రంగారెడ్డి నీళ్లు యాడాది కాగానే వస్తయి. ఈ ప్రాంతం సస్యశ్యామలమైతది' అని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు.

మహేశ్‌రెడ్డి నా కొడుకులాంటివాడు..

పరిగిలో 52 తండాలను గ్రామ పంచాయతీలుగా చేశామని, రిజర్వేషన్లు ఇచ్చామని సీఎం కేసీఆర్ గుర్తుచేశారు. దళితుల అభ్యున్నతి కోసం దళితబంధును ప్రారంభించామ ని, అందరికీ అందేవరకూ ఈ పథకాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. కులం, మతం లేకుండా అందరినీ కలుపుకొని పోతున్న పార్టీ బీఆర్ఎస్ అని, అన్ని వర్గాలకూ మేలు జరిగే విధంగా ప్రవేశపెట్టామన్నారు. 'మహేశ్‌రెడ్డి నా మిత్రుడు హరీశ్వర్‌రెడ్డి కొడుకు. హరీశ్వర్‌రెడ్డి నాకు చాలా సన్నిహిత మిత్రుడు. 20-30 ఏండ్లు మేము కలిసి పనిచేశాం. మహేశ్‌రెడ్డి కూడా నా కొడుకులాంటి వాడు. పరిగిలో పాలిటెక్నిక్ కాలేజీ, ఐటీఐతోపాటు మరో రెండు మండలాలు కావాలని కోరుతున్నారు. ఎన్నికలు ముగిసిన నెలరోజుల్లోనే వాటిని 100 శాతం మంజూరు చేయిస్తా. వచ్చే ఎన్నికల్లో పరిగిలో మహేశ్‌రెడ్డిని గెలిపించండి. నేనే స్వయంగా పరిగి వచ్చి, ఒకరోజు అక్కడే ఉండి అన్నీ చేయిస్తా' అని హామీ ఇచ్చారు.

తద్దినం ఉన్నదని భోజనానికి పిలిస్తే మీ ఇంట్లో రోజూ ఇట్లనే జరగాలన్నడట. అట్లున్నది కాంగ్రెస్ తీరు. మళ్లీ పైరవీకార్లను తెస్తం, వీఆర్వోలను తెస్తం అంటున్నారు. బీఆర్ఎస్‌కంటే మంచిగ చేస్తామని చెప్పాలి కానీ ఉన్నదంతా ఊడగొడతం అంటే అర్థమేంది? కాంగ్రెస్ తీసుకొచ్చేది భూమాత కాదు. భూ మేతనే. ధరణి తీసేస్తే మళ్లా పట్వారీ రాజ్యం, దళారులు, లంచగొండుల రాజ్యమొస్తది.

-సీఎం కేసీఆర్

పాలమూరు రాత మార్చాం

మహబూబ్‌నగర్ గతంలో ఎలా ఉండేదో, ఇప్పుడు ఎట్లయిందో అందరూ ఆలోచించాలని సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు. 'మహబూబ్‌నగర్‌లో అప్పట్లో 14 రోజులకు ఒకసారి మంచినీళ్లు వచ్చేవి. మహబూబ్‌నగర్‌లో ఎంపీగా ఉన్నప్పుడు నా సిగ్గు పోయినంత పనయ్యేది. 50 ఏండ్ల కాంగ్రెస్ రాజ్యం మనకిచ్చిన కానుక 14 రోజులకు ఓసారి మంచినీళ్లు. ఇవాళ పట్టణంలో ఒక్క రూపాయికే నల్లా కనెక్షన్ ఇచ్చాం. ప్రతిరోజూ నల్లా నీళ్లు ఇస్తున్నాం. బైపాస్‌రోడ్డు నిర్మించాం. మురికి గుంతలా ఉన్న మహబూబ్‌నగర్ చెరువు కట్టపై ఇవాళ ప్రజలు ఆహ్లాదకరమైన వాతావరణంలో వాకింగ్ చేస్తున్నరు. మహబూబ్‌నగర్ పక్కనే ఉన్న ఎకో పార్కుకు నా పేరు పెట్టారని తెలిసి సంతోషపడ్డ. శ్రీనివాస్‌గౌడ్ రూ.30 కోట్ల సీఎంఆర్‌ఎఫ్ నిధులు తెచ్చి పంచాడు. పట్టుబట్టి ఐటీ టవర్ తీసుకొచ్చాడు. దివిటిపల్లి దగ్గర రూ.10 వేల కోట్లతో అమరరాజా బ్యాటరీ కంపెనీని ఏర్పాటు చేశారు. శ్రీనివాస్‌గౌడ్ సహకారం లేకుంటే ఆ కంపెనీ వచ్చేదా? పాలమూరు జిల్లాలో ఐదు మెడికల్ కాలేజీలు వచ్చాయి. మహబూబ్‌నగర్ అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడూ ఆలోచించే వ్యక్తి శ్రీనివాస్‌గౌడ్. ఆయన నాయకత్వంలో పాలమూరు మరింత బ్రహ్మాండమైన ప్రగతి సాధిస్తుంది. శ్రీనివాస్‌గౌడ్‌ను మంచి మెజార్టీతో గెలిపించండి' అని కోరారు.

పేదరికం లేని తెలంగాణే నా కల

ఆకలి బాధలు, పేదరికం లేని తెలంగాణను చూడటమే తన కల అని సీఎం కేసీఆర్ తెలిపారు. 'చెట్టుకొకరు.. గుట్టకొకరు అయిన రైతాంగం మొఖాలు ఇప్పుడిప్పుడే తెల్లబడుతున్నయ్. ఇంకో పది-పదిహేనేండ్లు ఇలాగే రైతుబంధు, కరెంటు ఇస్తే ఎక్కడోళ్లక్కడ మంచిగైతరు. నేను కోరుకున్న బంగారు తెలంగాణ అంటే అదే. రైతు తన సొంత పెట్టుబడితో వ్య వసాయం చేసుకునే రోజే బంగారు తెలంగాణ. నేను కలగన్నది అదే. కాంగ్రెసోళ్లకు తెలియదు. నేనేదో పదవికోసం కొట్లాడుతున్న అనుకుంటున్రు. వాళ్లు పిచ్చోళ్లు.. మూరు?లు. తెలంగాణ తెచ్చినం.. ఇక పేదరిక నిర్మూలన జరిగే తెలంగాణ కావాలి. నూరుశాతం అక్షరాస్యత ఉన్న తెలంగాణ కావాలె. ఈ రాష్ట్రం నుంచి పేదరికాన్ని పారదోలేదాక పనిచేయాలనే ఉద్దేశంతోనే మేము ఫైట్ చేస్తున్నం. నేను ఇప్పటికే మీ దయతో రెండుసార్లు సీఎం అయ్యాను. ఇక నాకు పదవని కాదు.. రాష్ట్రం అన్నింట్లో నంబర్-1 కావాలనే కమిట్‌మెంట్‌తోని కొట్లాడుతున్న. తెలంగాణ తలసరి ఆదాయం నేడు రూ.3.18 లక్షలు. ఇది ఇండియాలోనే నంబర్-1 స్థానం. ఇంకా ముందుకు పోవాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలవాలి. ఇంకా తెలంగాణ చిక్కబడాలంటే తప్పకుండా మీ ఆశీస్సులు అవసరం' అని ప్రజలకు సీఎం కేసీఆర్ విజ్ఞప్తి చేశారు.

తాండూరు అభివృద్ధి బాధ్యత నాదే

కాంగ్రెస్ పాలనలో రైతులు, పేద లు పడ్డ ఇబ్బందులు అందరికన్నా ఎక్కువ తాండూరు ప్రజలకే తెలుసని సీఎం కేసీఆర్ అన్నారు. 'నాడు మంచినీళ్లు కూడా ఇయ్యలేదు. కాగ్నా, కాకరవెల్లి నదిలో గుంతలు తీసి వడగట్టుకుని నీళ్లు తాగేది. ఇప్పుడు మిషన్ భగీరథ ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. కరెంటు సక్కగ లేక ఒక్క తాండూరులోనే 30-40 మంది రైతులు చనిపోయారు. బీఆర్ఎస్ ఆధ్వర్యంలో తాం దూరు అభివృద్ధి చెందుతున్నది. పైలట్ రోహిత్‌రెడ్డికి టిక్కెట్ ఇస్తా అంటే మ హేందర్‌రెడ్డి సహకరించారు. జిలుగుర్తిలో ఇండస్ట్రియల్ పార్క్, పాలిటెక్నిక్ కాలేజీ కావాలని కోరుతున్నారు. వాటన్నింటినీ నెరవేర్చుతాం. రోహిత్‌రెడ్డి యువకుడు, కష్టపడేవాడు. బీజేపీ కుట్రను ఛేదించి జైల్లో వేయించిన ఘ నుడు. రోహిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించండి' అని విజ్ఞప్తి చేశారు.

ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఇంకా చేయాల్సినవి ఉన్నాయి. ముఖ్యంగా పేదలకు ఇండ్లు కట్టాల్సి ఉన్నది. వచ్చే సంవత్సరం మిషన్‌మోడ్‌లో ఇండ్లు నిర్మిస్తాం. జాగాలు లేనివాళ్లకు జాగాలిస్తాం. జాగాలు ఉన్నవాళ్లకు గృహలక్ష్మి కింద ఇండ్లు మంజూరు చేస్తాం

%--% సీఎం కేసీఆర్

రేవంత్‌రెడ్డి పెద్ద భూ కబ్జాకోరు

పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పెద్ద భూ కబ్జాకోరు అని సీఎం కేసీఆర్ విమర్శించారు. 'రేవంత్‌రెడ్డి పెద్ద భూ కబ్జాదారు. పొద్దున లేస్తే కబ్జాలు పె ట్టుడు.. పైసల గురించి మా ట్లాడుడు. ఈ జిల్లాలనే చాలా భూ కబ్జాలు చేసిండు. తొమ్మిదేండ్లల్ల రేవంత్‌రెడ్డి ఏకాన పనిచేయలె. వీన్ని తిట్టి.. వా న్ని తిట్టి నోరుపారేసుకోవడం తప్ప కొడంగల్‌లో ఏమన్నా పని చేసిం డా? డిసెంబర్ 3న బీఆర్ఎస్సే గెలుస్తుంది. అనుమానమే లేదు. కాంగ్రెస్‌లో ముఖ్యమంత్రి పోస్టు కోసం 15 మంది పోటీపడుతున్నరు. వీళ్లు ము ఖ్యమంత్రి అయ్యేదెన్నడు? అసలు కాంగ్రెస్ గెలిస్తే కదా! కాంగ్రెస్‌కు 20 సీట్లు కూడా రావు. సీఎం అయితడని మోసపోయి ఓటు వేసిండ్రను కో.. మళ్లీ కథ మొదటికొస్తది. వాళ్లిచ్చే నోట్ల కట్టలు, మందు సీసాలకు మోసపోవద్దు. కొడంగల్‌లో ఇంత పొడుగున్నదని నా మీద కామారెడ్డిల పోటీకొచ్చిండు. అక్కడి వాళ్లు తుక్కుతుక్కు ఓడగొడుతున్నరు. అంగీ ఊడేదాకా సంపుతున్నరు. ఇక్కడ (కొడంగల్‌లో) లాగు ఊడిపోయేలా తుక్కుతుక్కుగా ఓడించండి. మనకు వీళ్ల పీడపోవాలె. రేవంత్‌రెడ్డి రాజకీయాల్లో ఉండదగిన వ్యక్తికాదు. ప్రజలమీద ప్రేమ ఉన్నోడే రాజకీయాల్లో ఉండాలె. భూ కబ్జాలు చేసేటోళ్లు కాదు. రేవంత్ గుణమేంటో కాంగ్రెస్ పార్టీవాళ్లే చెప్తున్నరు. తెలంగాణ కోసం మనం కొట్లాడిన్నాడు రేవంత్‌రెడ్డి ఆంధ్రోళ్ల సంకలుండె. తెలంగాణ ఉద్యమకారుల మీదికి తుపాకీ రాముని లెక్క తుపాకీ పట్టుకుని బయలుదేరిండు. తెలంగాణ వచ్చినంక బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను కొనడానికి రూ.50 లక్షలు ఇచ్చుకుంట దొరికిన దొంగ రేవంత్‌రెడ్డి. చిప్పకూడు తిన్నా సిగ్గురాలే. మళ్లీ సత్యహరిచంద్రుడి లెక్క మాట్లాడితే ఎట్ల? 30 తారీకు వరకు సీసాలిస్తడు. ఆ త ర్వాత అవతల పడుతుడు. పూరా గైర్ జిమ్మేదార్ మాట. ఉస్మానియా విద్యార్థుల అడ్డాకూలీలట! తాగుబోతులట! రైతుబంధు బిక్షమట! జర్నలిస్టులు మాట్లాడితే పండబెట్టి తొక్కుతా అన్నడు. బీఆర్ఎస్ అభ్యర్థి నరేందర్‌రెడ్డి ఎప్పుడన్నా ఇట్ల అన్నడా? ఇంత మంచిగ ఉండేటోళ్లు కావాల్నా? ఏకాణ పనిచేయని రేవంత్‌రెడ్డి కావాల్నా? నిర్ణయించండి' అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

## 8 కోట్ల తీగలాగితే.. 200 కోట్ల డొంక!

**హైదరాబాద్, నవంబర్ 22 (అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ నేత, చెన్నూరు అభ్యర్థి జీ వివేకానంద (వివేక్) అక్రమాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. తెలంగాణలో తన ధన రాజకీయాన్ని చలాయించాలనుకున్న వివేక్‌కు భారీ ఎదురుదెబ్బ తగిలింది. విజిలెన్స్ సెక్యూరిటీ పేరుతో ఆయన చేస్తున్న కోట్ల రూపాయల మోసాలు ఒక్కసారిగా వెలుగులోకి వచ్చాయి. ఆయన హెచ్‌డీఎఫ్‌సీ అకౌంట్ నుంచి జరిగిన రూ.8 కోట్ల నగదు బదిలీపై రాష్ట్ర పోలీసులు ఇచ్చిన సమాచారంతో కూపీలాగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్‌కు అతని దొంగ కంపెనీల నుంచి జరిగిన రూ.200 కోట్ల అక్రమ లావాదేవీలు బయటపడ్డాయి. దీంతో వివేక్‌పై ఫెమా చట్టం కింద కేసు నమోదు చేశారు. ఈ విషయాన్ని ఈడీ అధికారులు బుధవారం పత్రికా ప్రకటనలో వెల్లడించారు. తెలంగాణలోని మంచిర్యాల, హైదరాబాద్‌లోని హైటెక్‌సిటీ, సోమాజిగూడ, రామగుండంలో వివేక్‌కు చెంది ఇండ్లు, కార్యాలయాలపై ఈడీ అధికారులు మంగళవారం ఉదయం నుంచి రాత్రి వరకు సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో విస్తుపోయే విషయాలు వెలుగులోకి వచ్చాయని ఈడీ అధికారులు తెలిపారు.

200 కోట్ల అక్రమ లావాదేవీలు

వివేక్‌కు చెందినవిగా చెప్తున్న హైదరాబాద్‌లోని విశాఖ ఇండస్ట్రీస్, రామగుండానికి చెందిన విజిలెన్స్ సెక్యూరిటీస్ నుంచి కోట్ల రూపాయల అక్రమ లావాదేవీలు జరిగినట్టు ఈడీ అధికారులు గుర్తించారు. వీటిల్లో ఎటువంటి వ్యాపార హేతుబద్ధత లేకుండానే తరచుగా సుమారు 100 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగినట్టు తేల్చారు. ఈ డబ్బు కూడా విజిలెన్స్ సెక్యూరిటీ రాబడి కాదని వెల్లడించారు. అయితే ఈ సంస్థ నుంచి వీరికి వ్యాపారం ద్వారా కేవలం రూ.20 లక్షల ఆదాయం మాత్రమే వచ్చిందని, ఆస్తులు, అప్పులు కలిపి మొత్తం రూ.64 కోట్లకు బ్యాలెన్స్ షీట్ ఉందని గుర్తించారు. కానీ సుమారు రూ.200 కోట్లకుపైగా అక్రమ లావాదేవీలు జరిగినట్టు తాము గుర్తించామని వెల్లడించారు. ఈ రెండు కంపెనీలను కాంగ్రెస్ నేత వివేక్ ప్రత్యక్షంగా, పరోక్షంగా నియంత్రిస్తున్నట్టు ఈడీ పేర్కొన్నది. అయితే, ఈ విజిలెన్స్ సెక్యూరిటీ సంస్థ లావాదేవీల్లో వివేఖ సోదరుడు గడ్డం వినోద్ పాత్ర కూడా ఉన్నట్టు విశ్వసనీయంగా తెలిసింది.

ఫెమా నిబంధనలు ఉల్లంఘించి..

ఈడీ అధికారులు జరిపిన సోదాల్లో వివేక్‌కు చెందిన విజిలెన్స్ సెక్యూరిటీ సంస్థ ఫారిన్ ఎక్స్ఛేంజ్ మేనేజ్‌మెంట్ యాక్ట్ (ఫెమా) నిబంధనలు ఉల్లంఘించినట్టు తేల్చారు. ఈ సెక్యూరిటీ సంస్థకు యశ్వంత్ రియల్టర్స్ మాతృసంస్థగా ఉందని గుర్తించారు. ఈ యశ్వంత్ రియల్టర్స్‌లో ఫెమా నిబంధనలకు విరుద్ధంగా విదేశీయుల షేర్లు ఎక్కువగా ఉన్నాయని వెల్లడించారు. ఇన్నాళ్లూ తన అధికారాన్ని ఉపయోగించి, ఫెమా నిబంధనలకు విరుద్ధంగా విదేశంలో వివేక్ వ్యాపార సంస్థను ఏర్పాటు చేశారని చెప్పారు. ఈ సోదాల్లో వివేక్ భార్య పేరుపై, యశ్వంత్ రియల్టర్స్ పేరు మీద భారీగా ఆస్తులు కొనుగోలు చేసినట్టు అధికారులు గుర్తించారు. ఈ సోదాల్లో ఎన్నో అనుమానాస్పదమైన ఆస్తుల డాక్యుమెంట్లు, లెక్కకురాని లావాదేవీల పత్రాలు, కోట్లాది రూపాయల విలువైన డాక్యుమెంట్లు, చట్టబద్ధం కాని ఇంటర్-కార్పొరేట్ డిపాజిట్లు, వాటిపేరుపై ఉన్న భూముల పత్రాలను స్వాధీనం చేసుకున్నట్టు అధికారులు చెప్పారు. వీటితోపాటు భారీగా ఎలక్ట్రానిక్ పరికరాలు, పలు డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్నట్టు వెల్లడించారు. ఈడీ అధికారుల దర్యాప్తులో భాగంగా విజిలెన్స్ సెక్యూరిటీ సర్వీసెస్ కంపెనీని ఓ బోగస్ సంస్థగా ఈడీ అధికారులు తేల్చారు. వివేక్‌పై ఫెమా చట్టం కింద కేసు నమోదు చేసినట్టు తెలిపారు. త్వరలో మరిన్ని విషయాలు వెల్లడిస్తామని చెప్పారు.

అన్నదమ్ముల అక్రమాలకు అడ్డాగా హెచ్‌సీఏ

వివేక్, వినోద్‌లు హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)ను అడ్డాగా చేసుకొని అనేక అక్రమాలకు పాల్పడినట్టు తెలుస్తున్నది. ఈడీ అధికారులు నిర్వహించిన సోదాల్లో ఈ విషయాలు వెలుగులోకి వచ్చాయి. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్, సెక్రటరీగా వివిధ హోదాల్లో పనిచేసిన గడ్డం వినోద్, శివలాల్ యాదవ్, అర్షద్ అయూబ్ ఇండ్లల్లో ఈడీ సోదాలు నిర్వహించింది. ఎస్ఎస్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ కార్యాలయం, దాని ఎండీ సత్యనారాయణ ఇండ్లలో కూడా తనిఖీలు చేపట్టారు. అక్కడ లభించిన డిజిటల్ పరికరాలు, విలువైన పత్రాలను పరిశీలించగా లెకలో చూపని రూ.10.39 లక్షలు వెలుగులోకి వచ్చాయి. వాటి కోసం వినోద్‌కు చెందిన ఓ ప్రాంతంలో వెతకగా అన్నదమ్ములిద్దరూ హెచ్‌సీఏను అడ్డాగా చేసుకొని అక్రమాలకు పాల్పడినట్టు వెల్లడైంది.

రూ.20 కోట్లు దుర్వినియోగం

ఉప్పల్ క్రికెట్ స్టేడియం నిర్మాణంలో రూ.20 కోట్ల మేర జరిగిన అవకతవకలపై రాష్ట్ర ఏసీబీ వేసిన 3 చార్జిషీట్ల ఆధారంగా ఈడీ కూపీ లాగింది. దీంతో డీజీ సెట్లు, అగ్నిమాపక సామగ్రి, క్యానోపీల కొనుగోలులో తీవ్ర అవకతవకలు జరిగాయని గుర్తించింది. స్టేడియం నిర్మాణానికి సంబంధించిన పనులు విపరీతమైన జాప్యం కారణంగా ఖర్చులు, నిర్మాణ వ్యయం పెరిగి హెచ్‌సీఏకు నష్టాలు వచ్చినట్టు గుర్తించారు. నాటి హెచ్‌సీఏ సెక్రటరీ, ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్ ఆఖరికి ఆఫీస్ బేరర్లు సైతం కుమ్మక్కు కావడంతో ఇష్టారాజ్యంగా టెండర్లు దకించుకుని మారెట్ ధరల కంటే ఎకువ ధరలు చూపి, కాంట్రాక్టర్లకు పనులు కేటాయించినట్టు వెల్లడైంది. రశీదు కంటే ముందే కొటేషన్లు ఇచ్చినట్టు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో చాలామంది కాంట్రాక్టర్లకు ముందస్తుగా కోట్లాది రూపాయలు చెల్లింపులు జరిగినా వారి ద్వారా ఎలాంటి పనులు జరగలేదని వెల్లడైంది. హెచ్‌సీఏలో జరిపిన సోదాల్లో విశాఖ ఇండస్ట్రీస్, దాని గ్రూప్ కంపెనీలు, వారి రియల్ ఎస్టేట్ కార్యకలాపాల లొసుగులు బయటపడ్డాయి. వీటిపై లోతుగా విచారణ జరుగుతుందని, త్వరలోనే మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తాయని ఈడీ అధికారులు చెప్పారు.

## రాష్ట్రాన్ని మింగడమే కాంగ్రెస్ పని

తెలిపారు. శివారు ప్రాంతాల్లో రూ.25 వేల కోట్లతో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. నిరంతర విద్యుత్తు మాదిరిగానే 24 గంటలు తాగునీరు సరఫరా చేస్తామని తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం శేరిలింగంపల్లి, రాజేంద్రనగర్ నియోజకవర్గ అభ్యర్థులు అరెకపూడి గాంధీ, ప్రకాశ్‌గౌడ్‌కు మద్దతుగా కేటీఆర్ రోడ్‌షో నిర్వహించారు. శేరిలింగంపల్లిలో మూడు ప్రాంతాలు తారానగర్ తుల్జాభవానీ దేవాలయం, ఇంద్రారెడ్డి ఆల్విన్ కాలనీ, కూకట్‌పల్లి ఆల్విన్‌కాలనీ లాస్ట్‌బస్టాప్, రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని కాటేదాన్ స్వప్న థియేటర్ వద్ద ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో కేటీఆర్ ప్రసంగించారు.

కాంగ్రెస్ చేతిలో పెడితే ఆగం చేస్తారు

ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్‌ను కాంగ్రెస్ చేతిలో పెడితే ఆగం చేస్తారని మంత్రి కేటీఆర్ హెచ్చరించారు. స్కాములు చేసి రాష్ట్రాన్ని మింగాలనే కాంగ్రెస్ చూస్తుందని ఆరోపించారు. ఆరు నెలలకోసారి ముఖ్యమంత్రి మారితే హైదరాబాద్ అభివృద్ధి కునారిల్లిపోతుందన్నారు. కాంగ్రెస్ పాలనలో మైనార్టీలకు ఒరిగేదేమీ లేదన్నారు. గడిచిన 50 ఏండ్లలో మైనార్టీలు ఓట్లు వేసే యంత్రాలుగానే ఉండిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. డిసెంబర్ 3 తర్వాత ప్రతీ మహిళకు సౌభాగ్యలక్ష్మి పేరిట ప్రతి నెల రూ. 3వేలు ఇస్తామని, ఆసరా పెన్షన్లు రూ.5వేలు చేయబోతున్నామని చెప్పారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి అన్నపూర్ణ పథకం ద్వారా సన్నబియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. తెల్ల రేషన్‌కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి 'కేసీఆర్ బీమా.. ఇంటింటికీ ధీమా' కార్యక్రమం ద్వారా రూ. 5లక్షల జీవిత బీమాను వారం రోజుల్లో అందిస్తామన్నారు. ఆడబిడ్డలకు రూ.400లకే గ్యాస్ సిలిండర్లు అందజేస్తామన్నారు. అదనంగా లక్ష డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టించి పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీ రంజిత్‌రెడ్డి, కార్పొరేటర్లు సింధూ ఆదర్శ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దే ఓటు వేసిన 9 వేల మంది ఓటర్లు

తమ ఓటు హక్కును వినియోగించుకొన్నారని ఎన్నికల సంఘం అధికారులు తెలిపారు. ఇంటి వద్దే ఓటు హక్కు వినియోగించుకొనే వారికి ఓటింగ్ ప్రక్రియను ఈ నెల 26 కల్లా పూర్తి చేయాలని ఆర్‌వోలకు ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఈ ప్రక్రియను అధికారులు వేగవంతం చేశారు. ఇంటి వద్ద ఓటు వేసే ప్రక్రియను వీడియో రికార్డు చేస్తున్నారు. ఆ ఓట్లను భద్రపరిచి ఓట్ల లెక్కింపు రోజున మొదట లెక్కిస్తారు.

# కాంగ్రెస్‌కు ఓటేస్తే మీటర్లకు ఒప్పుకొన్నట్టే

అంగీకరించిన రాష్ట్రాల్లో మోటర్లకు మీటర్లు పెట్టి.. రైతుల ఇంటికి బిల్లులు పంపిస్తున్నారని చెప్పారు. కేంద్రం షరతులకు లొంగని ఒకే ఒక్క రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. 'అందువల్లనే తె లంగాణకు పైసలు ఆపినం' అని నిర్మలా సీతారామన్ స్పష్టం చేశారని పేర్కొన్నారు. కేసీఆర్ తోనే రైతులు సురక్షితంగా ఉన్నారని అన్నారు. 'చేతులు జోడించి రైతులకు విజప్తి చేస్తున్నా.. కాంగ్రెస్‌కు ఓటు వేస్తే బాయిలకాడ మీటర్లు పెట్టేందుకు ఆంగీకరించినట్టే' అని చెప్పారు.

మభ్య పెట్టిన బీజేపీ నేతలు

మోటర్లకు మీటర్లు పెట్టే విషయంలో తెలంగాణ బీజేపీ నేతలు ఇంతకాలం ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నించారని హరీశ్‌రావు విమర్శించారు. మీటర్లు పెట్టుమన్నట్టు రుజువుచేస్తే ఒక నాయకుడు ముక్కు నేలకు రాస్తా అంటే.. మరొకరు ఏకంగా రాజకీయ సన్యాసం తీసుకుంటానని అన్నారని చెప్పా రు. ఇప్పుడు నిర్మలాసీతారామన్ కుండబద్ధలు కొట్టారని, బీజేపీ నేతలు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని నిలదీశారు. ఈ దేశంలో రైతు పక్షపాతి ఒకే ఒక్కడు సీఎం కేసీఆర్ అన్న మరో సంగతి కూడా నిర్మలా సీతారామన్ వ్యాఖ్యలో స్పష్టమైందని అన్నారు.

12 రాష్ట్రాల్లో మోటర్లకు మీటర్లుదేశంలో 12 రాష్ట్రాలు మోటర్లకు మీటర్లు

పెట్టారని, తమ (కేంద్రం) వద్ద డబ్బులు తీసుకున్నారని, మరికొన్ని రాష్ట్రాలు దరఖాస్తు చేశాయని, వాటికి రేపో మాపో నిధులు విడుదల చేస్తామని కూడా నిర్మల చెప్పారని హరీశ్‌రావు గుర్తుచేశారు. దరఖాస్తు చేయనిది, రైతుల పక్షాన నిలిచింది కేవలం సీఎం కేసీఆర్ మాత్రమేనని దీనిని బట్టి రుజువవుతున్నదని చెప్పా రు. రాష్ట్రంలోని 69 లక్షల మంది రైతుల ప్రయోజనాలు ముఖ్యమా? కేంద్రం ఇచ్చే 25 వేల కోట్లు ముఖ్యమా? అన్నప్పుడు కేసీఆర్ రైతుల పక్షానే నిలిచారని వెల్లడించారు. కాం గ్రెస్ అధికారంలో ఉన్న రాజస్థాన్, హిమాచల్‌ప్రదేశ్ రాష్ట్రాలు మోటర్లకు మీటర్లు పెడతామని చెప్పి పైసలు తెచ్చుకున్నారని చెప్పారు. కర్ణాటకలో కూడా కాంగ్రెస్ సర్కార్ మీటర్లు పెడతామని అసెంబ్లీలో తీర్మానం చేశారని తెలిపారు. బీజేపీ పాలిత యూపీ, అస్సాం, మణిపూర్‌లో, ఇండియా కూటమి అధికారంలో ఉన్న తమిళనాడు, బెంగాల్, కేరళలో కూడా మీటర్లు పెట్టారని చెప్పారు. తప్పిపోయి రేపు తెలంగాణలో కాంగ్రెస్ లేదా బీజేపీ గానీ గెలి స్తే.. మోటర్లకు మీటర్లు పెట్టి, ఉచిత కరెంట్ లేకుండా చేస్తారని హెచ్చరించారు.

కాంగ్రెస్, బీజేపీ రైతుల పాలిట శత్రువులు

దేశంలో వ్యవసాయ రంగ అభివృద్ధికి స్వామినాథన్ కమిటీ ఇచ్చిన నివేదికను కాంగ్రెస్, బీజేపీ ప్రభుత్వాలు బుట్టదాఖలు చేశాయని హరీశ్‌రావు ఆరోపించారు. 2004 నుంచి 2014 వరకు అధికారంలో కాంగ్రెస్ ఆ రిపోర్టును తుంగలో తొక్కిందని చెప్పారు. తాము అధికారంలోకి వస్తే స్వామినాథన్ కమిటీ సిఫారసులను అమలు చేస్తామని, దేశమంతా కాలికి బలపం కట్టుకొని తిరుగుతానని ప్రధాని మోదీ చెప్పారని గుర్తుచేశారు. కానీ తొమ్మిదేండ్లు గడిచిపోయినా ఆ సిఫారసులను అమలు చేయలేదని మండిపడ్డారు. స్వామినాథన్ సిఫారసుల అమలుకు కాంగ్రెస్ ఏనాడైనా పోరాటం చేసిందా? అని ప్రశ్నించారు.

బీజేపీది గురివింద నీతి

అప్పుల గురించి కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు చెప్పడం నిజంగా సిగ్గుచేటని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చేనాటికి దేశం మీద ఉన్న అప్పు దాదాపు రూ.55 లక్షల కోట్లు అని, ఇప్పుడు అది రూ.155 లక్షల కోట్లు దాటిందని చెప్పారు. దాదాపు ప్రతి నెల లక్ష కోట్లు అప్పు చేసిన ఘనత కేంద్ర ప్రభుత్వానిదని మండిపడ్డారు. బీజేపీ నేతలు తమకు నీతులు చెప్పడం గురివింద సామెతను గుర్తు చేస్తున్నదని అన్నా రు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకార మే.. జీఎస్డీపీలో తెలంగాణ అప్పుల వాటా 28% అని తెలిపారు. దేశ జీడీపీలో 57 శాతం అప్పులతో దేశాన్ని అప్పుల కుప్పగా మార్చిన ఘనత బీజేపీది అని దుయ్యబట్టారు. రూపా యి విలువ తగ్గించింది, నిరుద్యోగ సమస్యల కు కారణం, బీడీ కట్టల మీద పన్ను వేసింది, సిలిండర్ ధరను 400 నుండి 1200కు పెం చింది బీజేపీ కాదా అని ప్రశ్నించారు.

తెలంగాణపై బీజేపీ కక్ష

కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల ఉద్యోగులకు జీతాలు ఇవ్వడంలో కొంత ఆలస్యమైందని మంత్రి హరీశ్‌రావు చెప్పారు. రాష్ట్రానికి నిధులు ఆపిన విషయాన్ని స్వయంగా కేంద్రమంత్రి నిర్మల నిన్ననే అంగీకరించారని తెలిపారు. దాదాపు లక్ష కోట్ల రూపాయలు ఆపి బీజేపీ మనమీద కక్ష కట్టిందని ఆరోపించారు. కేసీఆర్ సర్కార్ ఉద్యోగుల సన్నిహిత ప్రభుత్వమని అంటూ.. రెండు పీఆర్సీలు ఇచ్చింది, తొమ్మిదేండ్లలో 133 శాతం వేతనాలు పెం చింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. గత కాం గ్రెస్ ప్రభుత్వాలు అంగన్‌వాడీ, ఆశ, వీఏవోల ను గుర్రాలతో తొకించిందని, ఆ పార్టీని న మ్మితే మోసపోతామని అన్నారు. వీఆర్ఏల ను, ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా చేసింది కేసీఆర్ అని చెప్పారు. సీపీఎస్ నుండి ఓపీఎస్ విధానానికి రాష్ట్రం కట్టుబడి ఉందని చెప్పారు. సమావేశంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేలేటి రాధాకృష్ణ శర్మ, పట్టణ అధ్యక్షుడు కొండం సంపత్‌రెడ్డి, చిన్నకోడూరు ఎంపీపీ కూర మాణిక్యరెడ్డి పాల్గొన్నారు.

నూకలు తినమన్న బీజేపీకి నూకలెల్లేకుండా చేయాలి ఈ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్‌కు గట్టి బుద్ధి చెప్పాలి.. దుబ్బాక రోడ్‌షోలో హరీశ్


తెలంగాణ రైతులను నూకలు బుక్కమని చెప్పిన బీజేపీకి రాష్ట్రంలో నూకలు లేకుం డా చేయాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావు పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు మోటరుకు మీటర్ అంటుంటే కాంగ్రెస్ నేతలు 3 గంటల కరెంటు అంటున్నారని, ఆ రెండు పార్టీలను నమ్మితే మోసపోతామని హెచ్చరించారు. బుధవారం ఆయన దుబ్బాక నియోజకవర్గ బీఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డితో కలిసి మిరుదొడ్డి, భూంపల్లి-అక్బర్‌పేట, నార్సింగ్ మండల కేంద్రాల్లో నిర్వహించిన రోడ్‌షోల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మా ట్లాడుతూ.. రామక్క పాటలో ఎక్కడ కొట్టుకపోతామోనన్న భయం కాంగ్రెస్, బీజేపీకి పుట్టుకున్నదని ఎద్దేవా చేశారు. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ ఒక్క రూపాయి పని కూడా చేయలేదని, ఇవాళ మళ్లీ కొత్త నాటకాలకు తెరలేపుతున్నారని విమర్శించారు. బీజేపీ గెలిస్తే బోరు కాడ, బాయి కాడ మోటర్ వస్తదని చెప్పానని, ఇప్పుడు కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ కూడా బాయిలకాడ మీటర్లు తెలంగాణ ప్రభుత్వం పెట్టలేదని, అందుకే నిధులివ్వలేదని చెప్పారని గుర్తుచేశారు. ఆమె మాటలు విన్నాక రఘునందన్‌రావు తలకాయ ఎక్కడ పెట్టుకుంటాడని ప్రశ్నించారు. ప్రభుత్వం భూములను గుంజుకుంటుందంటూ ప్రతిపక్షాలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. అసైన్డ్ భూములకు పూర్తి హక్కు లు ఇచ్చేలా పట్టాలు ఇవ్వాలని సీఎం కేసీఆర్ నిర్ణయించారని చెప్పారు.

ప్రభాకరన్నను చంపాలని చూశారు

బీఆర్ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకరన్నను కొందరు చంపాలని చూశారని మంత్రి హరీశ్‌రా వు ఆవేదన వ్యక్తంచేశారు. మీ అందరి ఆశీస్సు లు, దేవుడి దయతో బతికి బయటపడ్డారని చె ప్పారు. దీన్నికూడా కొందరు చిల్లర రాజకీయం చేస్తున్నారని మండిపడ్డారు. దుబ్బాక ప్రజలకు సేవ చేయడానికి వచ్చిన ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## కాళీప్రసాద్ ను ఎమ్మెల్యే గా గెలిపించాలి

-ఐఎంఏ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డా. పీ వీ సత్యనారాయణ



**హనుమకొండ/ఆత్మకూరు,నవంబర్ 22, అక్షరం న్యూస్.**
హనుమకొండ జిల్లా పరకాల సెగ్మెంట్ లో బీజేపీ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఖాళీ ప్రసాద్ ను గెలిపించాలని ఐ ఎం ఏ స్టేట్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ పీ వీ సత్యనారాయణ అన్నారు. అత్మకూర్ మండల కేంద్రంలో బుధవారం ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ తోనే అభివృద్ధి సాధ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో భాజాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అందిస్తున్న టిఆర్ఎస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం...



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/ నవంబర్ 22 (అక్షరం న్యూస్)**
: గర్జనపల్లి గ్రామంలో టీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న మంత్రి కేటీఆర్ కు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, గ్రామ సర్పంచ్ గొర్రె కరుణా రంజిత్ ,దర్శనాల రామస్వామి, గ్రామ నాయకులు ప్రజలు సోషల్ మీడియా కన్వీనర్ చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ ఇంటింటా ప్రచారం...



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 22 (అక్షరం న్యూస్):**
మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి కేటీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో, నాంపల్లి, బాబు, సీనియర్ నాయకుల భగవంతుం, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త పనిచేయాలి...

– బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 22 (అక్షరం న్యూస్):**
మండల కేంద్రంలోని బిఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం బూత్ ఇన్చార్జిలతో సమావేశాన్ని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య మాట్లాడుతూ. ప్రతి ఒక్క కార్యకర్త గెలిపి లక్ష్యంగా పనిచేయాలి కార్యకర్తలకు దిశా నిర్దేశన చేశారు. కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి కేటీఆర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు మండల ప్రజాప్రతినిధులకు దిశ నిర్దేశించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుజ్జుల రాజిరెడ్డి ఎంపీపీ భూల సంతోష్ నాయక్, జెడ్పిటిసి కళావతి సురేష్ నాయక్, సెస్ డైరెక్టర్ మాడుగుల మల్లేశం,జిల్లా జడ్పీ కోఆప్షన్ సభ్యుడు చాంద్ పాషా, సర్పంచి దినకర్, ఉప సర్పంచ్ రవి ,మహిళ అధ్యక్షురాలు కల, గ్రామ శాఖ అధ్యక్షుడు నాగరాజు, యువత అధ్యక్షులు దేవరాజు, యూత్ ప్రధాన కార్యదర్శి అన్నారం అజయ్, దేవేందర్ ,కరుణాకర్, సోషల్ మీడియా కన్వీనర్ ప్రకాష్ నాయక్, చిరంజీవి రాజశేఖర్ రఫీ వాట్స్ సభ్యులు రజిని, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కడియంను కలిసిన జనగామ. వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సభ్యులు

**జనగామ జిల్లా/రఘువాథపల్లి,/( అక్షరం న్యూస్ ) నవంబర్ 22 :**
జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ ఆధ్వర్యంలో మార్కెట్ డైరెక్టర్లతో కలిసి స్టేషన్ ఘనపూర్, జనగామనియోజక వర్గాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు కడియం శ్రీహరి, పల్ల రాజేశ్వర్ రెడ్డిలను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కడియం శ్రీహరికి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా కడియం, రాజేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ ఈఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను రైతులకు ప్రజలకువివరించాలన్నారు నాణ్యమైన,విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం బి ఆర్ఎస్అని వారన్నారు, ప్రభుత్వాన్ని ఆశీర్వదించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు నూనెముంతల యాకస్వామిగౌడ్, మాల్ల రాజు. శివరాత్రి రాజు, సేవెల్లి మధు, బాల మల్లేషం, గువ్వల రవి, నాయకులు ముసిపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.



# కడియం 30 సంవత్సరాల రాజకీయంలో ప్రజలకు ఒరగబెట్టింది శూన్యం

స్టేషన్ ఘనాపూర్ కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర





**జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరంన్యూస్), నవంబరు 22:**
నన్ను నిండు మనస్సుతో ఆశీర్వదించి అసెంబ్లీకి పంపిస్తే నియోజకవర్గ సమగ్రాభివృద్దే ధ్యేయంగా అంకిత భావంతో పని చేస్తానని కాంగ్రెస్ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని ఫతేషాపూర్, ఇబ్రహీంపూర్, రామచంద్రగూడెం,లక్ష్మీ తండా, మల్లం పల్లి, శివాజీనగర్, కంచనపల్లి, ఖిలాషాపూర్, గ్రామాల్లో ఇందిర బుధవారం రాత్రి వరకు విస్తృత ప్రచారం నిర్వహించారు. అంతకు ముందు అన్ని గ్రామాలలో మహిళలు, యువకులు డప్పు చప్పుళ్ళ, కోలాటాలు, నృత్యాలతో ఇందిరకు ఘన స్వాగతం పలికారు గ్రామాలలో బీఆర్ఎస్ చెందిన నాయకులు, కార్యకర్తలు ఇందిర సమక్షంలో కాంగ్రెస్ లో చేరారు. ఈ సం దర్భంగా సింగపురం ఇందిర మాట్లాడుతూ నియోజకవర్గం నుండి ఇప్పటి వరకు మహిళ ఎమ్మెల్యే కాలేదని, మహిళను ఎమ్మెల్యేగా ఎన్నుకునే అవకాశం నియోజకవర్గం ఓటర్లకు వచ్చినందున ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోని మహిళల శక్తిని నిరూపించుకోవాలన్నారు. కడియం శ్రీహరి 30 సంవత్సరాల నుండి మంత్రిగా, ఉప ముఖ్యమం త్రిగా, ఎంపీగా, ఎమ్మెల్సీగా ఉండి ఇప్పటి వరకు ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదని, తనకు ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం – ఇస్తే అభివృద్ధిని ప్రత్యకంగా చేసి చూపిస్తానని ప్రజలను కోరారు, దళితుడిని సిఎంగా చేస్తానని డోకా చేసి రెండు సార్లు ప్రజలను మాయ మాటాలతో మోసం చేసి సీఎం పదవి చేపట్టిన కేసీఆర్ను ప్రజలు మూడోసారి నమ్మితే నట్టేట ముంచుతాడని గర్తించాల్సిన అవసరం ఉందన్నారు. దళితులకు మూడెకరాల భూమి ఇస్తానని చెప్పిన కేసీఆర్ మూడు గుంటల భూమి కుడా ఇవ్వలేదని, తన కూతురు కవిత, కొడుకు కేటీఆర్, అల్లుడు హారీష్ రావుకు మాత్రం కోట్ల రూపాయల విలువైన వందల ఎకరాలను కట్టబెట్టడం ఎంత వరకు సమం జనమో ప్రజలే ఆలోచించుకోని కేసీఆర్ అసెంబ్లీ ఎన్నికలలో తగిన గుణ పాఠం చెప్పాలని అన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన మహిళలకు ప్రతి నెల రూ.2వేల 500, రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15 వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12 వేలు, ఉచిత విద్యుత్తు. ఇల్లు లేని వారికి ఇళ్ల స్థలాలతో పాటు ఇంటి నిర్మాణం కోసం రూ.5 లక్షల ఆర్థిక సాయం. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, చేయూత పథకం కింద నెలకు రూ.4 వేల ఆసరా పెన్షన్లు. పేద ఆడపిల్లల పెళ్లికి రూ.1.15 లక్షల నగదుతో పాటు తులం బంగారం, రూ.10 ల క్షల రాజీవ్ ఆరోగ్య భీమాకు సంబందించిన ఎనిమిది గ్యారెంటీ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన మొదటి రోజు నుండే విజయవంతంగా అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పట్టం కట్టి తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ రుణం తీర్చు కోవాలని ఆమె ప్రజలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపిపి మేకల వరలక్ష్మి నరేందర్, కోళ్ల రవి.పెర్నే ఉషరవి. పోకల శ్రీనివాస్, షబ్బీర్ మియా, నాగరాజు,గౌస్, యాకుబ్, చింత నరేష్, గిరబోయిన సతీష్, భాస్కర్ రెడ్డి, హాయత్ ఆలీ.గొల్లూరి పృథ్వీ, ముప్పిడి శ్రీధర్, అంజిరెడ్డి, గాదె రమేష్, వెంకటేశ్వర్లు, లింగాజీ, జోగా రెడ్డి, నీలం యువరాజ్, కావటి భాస్కర్, రాజ్ కుమార్, తాటికొండ వెంకటేష్ యాదవ్, కారం పూడి వెంకటనర్సు. లోనే రవి. మల్లేష్, రంగు మురళి, బోనాసి క్రాంతి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అభివృద్ధి చేస్తున్న మంత్రి కేటీఆర్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి...



**రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం /నవంబర్ 22 (అక్షరం న్యూస్)**
మండల కేంద్రంలోని రంగంపేట గ్రామంలో ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ. దొంగ హామీలతో ఇది ఇస్తాం అది ఇస్తామని చెప్పి ప్రజలను మాయమాటలు చెప్పి మభ్యపెడుతూ ఉంటారు. ప్రజలు గమనించి అభివృద్ధి చేస్తున్న మంత్రి కేటీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామ ప్రజలకు సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు ఈ కార్యక్రమంలో పున్నమి దేవరాజు, సల్మాన్ ,గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక



**రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్22 (అక్షరం న్యూస్)**
లింగన్నపేట విశ్వ బ్రాహ్మణ సమిష్టి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా. ఎన్నుకున్నారు.అందులో అధ్యక్షుడిగా ఇందిరాల ఆంజనేయులుచారి,ఉపాధ్యక్షుడు దాసోజు శ్రీనివాస్ చారి,కోశాధికారి దురుసోజు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి గడిల శ్రీనివాస్ చారి,కార్యదర్శి రంజిత్ కుమార్,లను ఎన్నుకున్నరు

## హోటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు పర్యవేక్షించుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్.

**నాగర్ కర్నూల్ నవంబర్ 22(అక్షరం న్యూస్)**
నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో మంగళవారం నుండే హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పోలింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో జరిగే హెూం ఓటింగ్, పోస్టల్ ఓటింగ్ కు సంబంధించిన పూర్తి ప్రక్రియను, ఓటింగ్ అంశాలను రాజకీయ పార్టీలకు ముందస్తుగానే తెలియజేయడం జరిగిందని తెలిపారు.
జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పోస్టల్ బ్యాలెట్ హెూమ్ ఓటింగ్ పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు కూడా పోలింగ్ ప్రక్రియను పరిశీలించుకోవచ్చని ఆయన సూచించారు.నాగర్ కర్నూల్ కలెక్టరేట్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఓటింగ్ ప్రక్రియను పోలీస్ భద్రతతో, పూర్తిగా వీడియో కవరేజ్ చేస్తున్నట్లు తెలిపారు.హెూమ్ ఓటింగ్ తో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను కూడా రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లను నిర్వహించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించుకోవచ్చని సూచించారు.
రాజకీయ పార్టీల ప్రతినిధులు కొల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల్లో పోటీ ఉన్న శిరీష బర్రెలక్క కుటుంబ సభ్యులపై జరిగిన దాడి ఘటనను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.జరిగిన ఘటనను ఆధారం చేసుకుని శిరీష కు భద్రతను కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ వారికి తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రతినిధులు జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఎన్నికల సెక్షన్ తహసిల్దార్ జాకీర్ అలీ, వివిధ రాజకీయ పార్టీల నుండి వెంకటయ్య, శివశంకర్, బాలకృష్ణ ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రిసైడింగ్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి,

**ఈవీఎంలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి .**

**అచ్చంపేట నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్.**

**నాగర్ కర్నూల్ నవంబర్ 22(అక్షరం న్యూస్)**

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారుల (పీఓల)దేనని అచ్చంపేట కొల్లాపూర్ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్ అన్నారు.
బుధవారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అచ్చంపేట నియోజకవర్గానికి కేటాయించబడిన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న రెండోవ విడత శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు.పోలింగ్కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు ఎన్నికల సిబ్బంది చేయాల్సిన పనులను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు పూర్తి అవగాహనతో ఎన్నికల విధులను నిర్వహించగలరని అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికలకు సంబంధించి ప్రతి విషయాన్ని తెలియజేసే హ్యాండ్ బుక్లను తప్పనిసరిగా సరిచూసుకోవాలన్నారు.పీఓలు, ఏపీఓలు, పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి తీసుకువెళ్లే ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఈనెల 29వ తేదీన వారికి కేటాయించిన నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకొని రిపోర్ట్ చేయాలని సూచించారు.పివో, ఏపీఓలు ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు.ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత సెక్టర్ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపిరామ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు, పదరా తాహసిల్దార్ తబిత, తహసీల్దార్ బల్మూర్ సలీముద్దీన్, మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్, శ్రీకాంత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు

## స్వతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న లగిశెట్టి శ్రీనివాస్ అన్న బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి..



**రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం/ నవంబర్ 22 (అక్షరం న్యూస్):**
వన్ పల్లి శాంతినగర్ గ్రామాల్లో సంజీవ్ ఆధ్వర్యంలో ఇంటింట ప్రచార కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంజీవ్ మాట్లాడుతూ ఒక్కసారి అవకాశం ఇచ్చి స్వాతంత్ర అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న లగిశెట్టి శ్రీనివాస్ అన్న గుర్తు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్, సతీష్, శేఖర్, వినోద్, అజయ్, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ దళితులకు క్షమాపణ చెప్పాలి..!

### యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గజ్జల సురేష్ డిమాండ్

**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 22 (అక్షరం న్యూస్):**
బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, రాష్ట్ర మంత్రి కేటీఆర్ దళితులకు క్షమాపణ చెప్పాలని హుస్నాబాద్ యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ గజ్జల సురేష్ డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని ముల్కనూర్ గ్రామంలో కేటీఆర్ రోడ్ షోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్ షోలో కేటీఆర్ మాట్లాడుతూ ఈ ప్రాంత ప్రజలకు సంక్షేమ పథకాలు దళిత బంధు గృహలక్ష్మి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు అందరికీ అందాయా..? అని అడగగా, ముల్కనూర్ గ్రామానికి చెందిన దళిత యువకుడు మాట్ల వెంకటేశ్వర్లు స్పందిస్తూ దళిత బంధు రాలేదని సమాధానం ఇచ్చాడు. దీంతో అక్కడే ఉన్న బి ఆర్ ఎస్ కార్యకర్తలు అతనిపై దాడి చేసి అతని మొబైల్ ఫోన్ ను పగలగొట్టారు. దళిత యువకుడు పై దాడి చేసిన బి.ఆర్.ఎస్ కార్యకర్తల పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, దాడికి కారకులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు తాళ్లపల్లి పవన్, బొల్లంపల్లి కాంతారావు, అంబాల రాజ్ కుమార్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులను కడుపులో పెట్టుకోని కాపాడుతుంది సిఎం కేసీఆర్.

**దొంగ మొక్కులు మొక్కుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మొవద్దు.**
**మనకు మంచి చేసిన సిఎం కేసీఆర్ కి అండగా నిలువాలి.**
**పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వాదించండి.**
**కారు గుర్తుకు ఓటు వేసి దీవించండి.**
**రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.**








**గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 22/అక్షరం న్యూస్:**
రైతులను కడుపులో పెట్టుకిని కాపాడుతుంది సిఎం కేసీఆర్.కాంగ్రెస్ పార్టీ మాటాలు నమ్మితే మన బతుకులు అగం అయుతాయని దొంగ మ్నెక్కులు మెక్కుతూ దొంగ మాటాలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ మాటాలు నమ్మవద్దని మనకు మంచి చేసిన కేసీఆర్ కి అండగా ఉండాలని కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.బుధవారం సాయంత్రం పాలకుర్తి మండలం గుంటూరుపల్లి, ఎలకలపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తూ పేదల పాలిట దేవుడిగా నిలిచారని అన్నారు. ఎన్నికలు రాగానే దొంగ మ్నెక్కులు మ్నెక్కుతూ లేని పోని వాగ్ధానాలు చేస్తూ ప్రజలను మోసం చేసేమాటలు చెబుతున్నా కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాల బుగ్గిపాలవుతాయని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సంక్షేమ అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన కెసిఆర్ కి బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.55 ఏళ్లకాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్,బిజెపి నాయకులు ప్రజలను మోసం చేయడానికి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఆయా పార్టీల కుళ్లు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు కేసీఆర్ గొప్ప ఆలోచనలతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలు సంక్షేమ బాటలో ముందుకుసాగుతున్నాయని అన్నారు.నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన నా రామగుండం ప్రజానీకం ఆరోగ్యం కోసం జిల్లాలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలను రామగుండంలో ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరిక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.రామగుండం నియోజకవర్గంలోని ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలని అందుకు అనుగుణంగానే ప్రతి ఆరు నెలల కు ఒకసారి స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలంతా అరిగోసపడ్డారని, వారిని నమ్మితే గోసపడుతామని మోసపోతాం అని అన్నారు.
తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నా సీఎం కేసీఆర్ కి ప్రజలందరూ అండగా ఉండాలని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సకల జనుల సంక్షేమయోగ్యంగా ఉందని,ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.ఈ మేనిఫెస్టోలో గత పథకాల కొనసాగింపుతో పాటు,వాటికి మరింత ఆర్థిక లబ్ధిని చేకూర్చుతూ కొత్త పథకాలను ప్రవేశపెట్టారన్నా రు.గత ప్రభుత్వాల హయాంలో రూ.200 ఉన్న 'ఆసరా పెన్షన్' ను కెసిఆర్ రూ.2,016కు పెంచడం జరిగిందని, తిరిగి అధికారంలోకి రాగానే దశల వారీగా రూ.5,016కు పెంచుతామని అన్నారు.అలాగే దివ్యాంగుల పెన్షన్ ఇటీవలే రూ.4,016కు పెంచడం జరిగిందని,నూతన ప్రభుత్వ హయాంలో 6 వేలకు పెంచుతామన్నారు.పంట పెట్టుబడి సాయం 'రైతు బంధు' ప్రవేశపెట్టింది కేసీఆర్ రేనని ప్రస్తుతం 10వేల రూపాయలు ఉన్న రైతుబంధును దశలవారీగా 16 వేలకు పెంచుతామన్నారు.రాష్ట్రంలోని ఏ పేద కుటుంబం ఆకలికి అలమటించకూడదని, రేషన్ బియ్యంపై ఉన్న పరిమితిని ఎత్తివేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని అందజేయడం జరుగుతోందని, రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం తినడానికి ఇబ్బందికరంగా ఉందని కొన్ని వర్గాలనుంచి వస్తున్న విజ్ఞప్తి మేరకు 'అన్నపూర్ణ' పథకం ద్వారా రేషన్ కార్డుపై అందరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచిన గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం వెయ్యి రూపాయలకు చేరుకుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని అర్హులైన కుటుంబాలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందజేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు 'కేసీఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా' పథకం కింద 5లక్షల రూపాయల ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన పేద కుటుంబాల మహిళలకు 'సౌభాగ్య లక్ష్మి' పథకం కింద నెలకు 3వేల రూపాయల జీవన భృతి అందజేస్తామన్నారు. సొంత ఇంటి జాగాలేని పేదలకు ఇండ్ల స్థలాలను సమకూరుస్తామన్నారు. 5లక్షల రూపాయలుగా ఉన్న ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 'కెసిఆర్ ఆరోగ్య రక్ష' పేరుతో 15 లక్షలకు పెంచుతామన్నారు. అర్హులైన జర్నలిస్టులకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య రక్ష పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. నిర్ణయం తీసుకుంటుందన్నారు ఈ ప్రాంతంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.30 కోట్లతో ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్, రూ.26 కోట్లతో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల సముదాయం,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, దాదాపు ఆరు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పెద్దంపేట, రాయదండి గ్రామ రైతులకు ఖుర్జ్ కమ్మి భూములకు పట్టాలు, యైటింక్లైన్ కాలనీ-పోతన కాలనీ మధ్య బ్రిడ్జి, కుందన పల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి,చౌరస్తాల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను తన హయాంలో చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పసూల నాగలక్ష్మి,బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి,గోపు అయిలయ్య యాదవ్, ఇంజపురి పులిందర్,పల్లే శ్రీనివాస్ యాదవ్, చిలుముల నాగరాజు,రాగం శ్రీనివాస్,నర్సింగ్, చంద్రయ్య,రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రచారంలో వేగం పెంచిన కారు

**కాంగ్రెస్ గెలిస్తే రైతులకు కరెంటు కష్టాలే**
**ఓటు వేసే అవకాశం ఐదేళ్లకొకసారే వస్తుంది**
**ఆలోచించి ఓటు వేయండి**
**అందుబాటులో ఉండి సేవలందిస్తున్నా**
**మరొక అవకాశం కల్పించి ఆశీర్వదించండి**
**ఎల్లారెడ్డి ఎమ్మెల్యే బి ఆర్ఎస్ అభ్యర్థి: జాజాల సురేందర్**





**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 22/అక్షరం న్యూస్:**
ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎ మ్మెల్యే బి.ఆర్.ఎస్ అభ్యర్థి జాజాల సురేం దర్ ఎన్నికల ప్రచారం జోరుగా కొనసాగు తుంది బుధవారం మండల కేంద్రంలోని లక్ష్మాపూర్ హాజీపూర్ హాజీపూర్ తండా బాలాజీ నగర్ తండా జత్య తండా అడవి లింగాల కొక్కొండ మీసాన్పల్లి బికనూర్ శివాపూర్ కళ్యాణి తిమ్మారెడ్డి తిమ్మారెడ్డి తండా వెల్లుట్ల వెలుట్ల పేట వెంకటాపూర్ ఆజామాబాద్ అన్నాసాగర్ సోమార్పేట్ గ్రామాలలో ఆయన తన ఎన్నికల ప్రచారా న్ని నిర్వహించారు గ్రామాలలో ఆడపడు చులు బోనాలతో పెద్ద ఎత్తున ఆయనకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడుతూ ఓ టర్లు తమ ఓటును వేసే ముందు ఆలోచిం చాలని ఓటు వేసే అవకాశం ఐదు సంవత్స రాలకు ఒకసారి మాత్రమే వస్తుందని అం దుబాటులో ఉండే అభ్యర్థిని చూసి తమ ఓటును వినియోగించుకోవాలని సూచిం చారు బిఆర్ఎస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు తాను చేసిన అభివృద్ధి పనులను గ్రామస్తులకు వివరిం చారు తెలంగాణ ఏర్పడిన తర్వాత రైతుల కు అందుకున్న సౌకర్యాలను పథకాలను వివరిస్తూ సమైక్యాంధ్రలో ఎదుర్కొన్న ఇ బ్బందులను గుర్తు చేశారు 2018 లో తా ను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కరోన కా రణంగా రెండు సంవత్సరాలు ఎటువంటి అభివృద్ధి పనులు జరగలేదని కేవలం రెం డున్నర సంవత్సరాలలోనే ఎంతో అభివృద్ధి చేశానని ఎల్లారెడ్డి పట్టణానికి 70 కోట్లు కే టాయించి అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు ఎల్లారెడ్డిలోఎన్నోఏండ్లుగా రెం డు మండలాల ప్రజలు ఇబ్బంది పడే చెరు వు కట్టపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టిరెండు మం డలాల ప్రజలకు రవాణాసౌకర్యం కల్పించి నట్లు తెలిపారు వంద పడకల ఆసుపత్రిని నిర్మిస్తున్నానని త్వరలోనే ప్రజలకు సేవలు అందించడానికి అందుబాటులోకి రానుంద ని తెలిపారు బీఆర్ఎస్ హయాంలోనే ఎ ల్లారెడ్డి పట్టణంతోపాటు పల్లెల్లో కూడా ఎ న్నో అభివృద్ధి పనులను చేపట్టినట్లు ప్రతి గ్రామంలో సిసి రోడ్లు రైతు వేదికలు లక్ష్మ పూర్ గండి మాసానిపేట్ లింగారెడ్డిపేట్ లలో బస్తీ దవాఖానాలను ఏర్పాటు చేసి నట్లు తెలిపారు గత పాలకుల కంటే తన హయాంలో ఎంతో అభివృద్ధిని ప్రజలకు అందించినట్లు పేర్కొన్నారు దీర్ఘకాలంగా రైతులు ఎదుర్కొంటున్న అసైన్డ్ భూముల సమస్యను కూడా కమిటీని ఏర్పాటు చేసి ఆరు నెలల్లో సమస్య పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారు తెలం గాణ ఏర్పాటుకు ముందున్న పరిస్థితులను ప్రజలు గమనించాలని కరెంటు కష్టాలతో రాత్రుల్లో ఎంతోమంది రైతులు తేలు పా ముకాటుకు గురై మరణించే వారిని రైతు లు పండించిన ధాన్యాన్ని అమ్మడానికి రై తులు ఎంతో ఇబ్బంది పడేవారని అన్న బి.ఆర్.ఎస్ హయాంలో ప్రతి గ్రామంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి వరి ధాన్యాన్ని మక్కలను ప్రభుత్వమే కొనుగో లు చేస్తుందని అన్నారు కాంగ్రెస్ పార్టీ రైతు లపై కపట ప్రేమ చూపిస్తుందని కాంగ్రెస్ అ ధికారంలోకి వస్తే మళ్లీ కరెంటు కష్టాలు త ప్పవని అన్నారు బి ఆర్ ఎస్ ప్రభుత్వ హ యాంలో కెసిఆర్ రైతులకు 24 గంటల ఉ చిత విద్యుత్ ను అందించి సమయానికి విత్తనాలు ఎరువులతో పాటు రైతుబంధు రైతు బీమా అందించి ఆదుకుంటున్నాడని తెలిపారు రైతు బంధు పథకం ద్వారా ఇప్ప టివరకు రైతులకు 72,000 కోట్ల రూపాయ లను అందించినట్లు తెలిపారు బి.ఆర్.ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెం టనే రైతు బంధును16000 కు పెంచి విడ తల వారీగా రైతులకు అందిస్తుందని భూ మిలేని రైతులకు ఐదు లక్షల బీమా సౌక ర్యాన్ని కల్పిస్తుందని తెల్ల రేషన్ కార్డు కలి గి ఉన్న ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథ కం ద్వారా నెలకు 3000 రూపాయలతో పాటు గ్యాస్ సిలిండర్ ను 400 రూపాయ లకే అందించనున్నట్లు తెలిపారు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాల ద్వారా ఎం తోమంది పేద ప్రజలకు లబ్ధి చేకూరిందని దేశంలోఎక్కడ లేని విధంగా సంక్షేమ పథ కాలు తెలంగాణలోనే అమలవుతున్నాయ ని తెలిపారు ఒంటరి మహిళలకు బీడి కా ర్మికులకు దివ్యాంగులకు పెద్ద మొత్తంలో పెన్షన్లు అందించే రాష్ట్రం తెలంగాణ మాత్ర మేనని అన్నారు కాంగ్రెస్ అధికారంలో ఉ న్న కర్ణాటకలో రైతులకు కేవలం ఐదు గం టల కరెంటు మాత్రమే ఇస్తున్నారని ఐదు గంటల కరెంట్ ఇచ్చే కాంగ్రెస్ పార్టీ కావాలా 24 గంటలు ఇచ్చే బీ ఆర్ ఎస్ కావాలో ప్ర జలే ఆలోచించి ఓటేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి నేరెళ్ల ఆం జనేయులు మాజీ ఎమ్మెల్యే జనార్ధన్ గౌడ్ మాజీ జడ్పిటిసి సాయి ప్రకాష్ దేశ్పాండే గాంధారి ఏఎంసి చైర్మన్ సత్యంరావు ఎల్లా రెడ్డి మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్య నారాయణ జడ్పిటిసి ఉషా గౌడ్ డిసిసి డై రెక్టర్ కాసాలా శ్రీనివాసరెడ్డి సొసైటీ చైర్మన్ ఏగుల నర్సింలు బైండ్ల పోచన్నరవీందర్ గౌడ్ శ్రవణ్ కుమార్ అబ్దుల్ వహాబ్ యూ సుఫ్ తదితరులు పార్టీ నాయకులు కార్య కర్తలు గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొ న్నారు

## నంబూరి రామలింగేశ్వర రావు విజయాన్ని కాంక్షిస్తూ గడపగడపకు బిజెపి జనసేన ప్రచారం..

**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)**
భారతీయ జనతా పార్టీ తల్లాడ మండల శాఖ జనసేన ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్నిలోని మంగాపురం కృష్ణాపురం గ్రామాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు ఆపత్తి వెంకట రామారావు ఓటర్లను కమలం గుర్తుపై ఓటు వేసి నంబూరి రామలింగేశ్వర రావు ని గెలిపించాలని విజ్ఞప్తి చేస్తూ పార్టీ విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ దేశంలో మోడీ సర్కార్ తెలంగాణలో కూడా భాజాపా సర్కార్ రావాలని రామమందిరం నిర్మించిన పార్టీ అని యువతకి ఉద్యోగాలు రావాలంటే బీజేపీకి ఓటు వేయాలని రైతులకు మద్దతు ధర ఇచ్చే పార్టీ అని ఇది సంబండ వర్గాల పార్టీ అని మనందరి పార్టీ అని కుటుంబ పార్టీలకు వ్యతిరేకమైన పార్టీ అని కుటుంబ పార్టీల పాలన అంతం కావాలంటే మీ ఓటు భాజపాకు వేయాలని విజ్ఞప్తి చేస్తూ ఓటర్లను ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కాదే కృష్ణారావు, కార్యదర్శి రాయల రమేష్, యువమోర్చా అధ్యక్షులు ఎల్లంకి సుధాకర్, కిసాన్ మోర్చా అధ్యక్షులు చౌడ నాగేశ్వరరావు, నాయకులు కర్ణాట సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## బిఆర్ఎస్‌లో చేరిన రాంనగర్ గ్రామస్తులు.

**ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో చేరిక**



**హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 22 (అక్షరం న్యూస్):**
హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం రాంనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని రాంనగర్ తండా వాసులు బుధవారం నాడు భూక్యా తిరుపతి ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే సతీష్ కుమార్ సమక్షంలో బి ఆర్ ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన చేరిన వారికి హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ బి ఆర్ ఎస్ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగ రవీందర్, మండల పార్టీ అధ్యక్షుడు మార్పాటి మహేందర్ రెడ్డి, పార్టీలో చేరిన వారిలో భూక్య వీరన్న, భూక్యరాజు, భూక్య రఘు, ఆశ నాయక్, భీక్య, కోభి, బద్రు, మాజీ సర్పంచ్ కనకమ్మ సీతమ్మ, వీరమ్మ తదితరులు చేరారు.

## బీఆర్‌యస్‌లో చేరిన మాజీ ఉప సర్పంచ్ మైఖేల్



**ఖమ్మం/ వైరా నవంబర్ 22 (అక్షరంన్యూస్)**
వైరా మండలం గోవింద పురం గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్ శాగ మైఖేల్
వైరా నియోజకవర్గ బీఆర్ యస్ పార్టీ అభ్యర్థి బాణోత్ మదన్ లాల్ సమక్షంలో బీఆర్ యస్ లో చేరారు.ఈ సందర్భంగా బాణోత్ మదన్ లాల్ కండవ కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.
ఈ కార్యక్రమంలో బీఆర్ యస్ నాయకులు గుజ్జర్లపుడి దేవ రాజు, పాములు వెంకటేశ్వర్లు, ఓర్సు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరికీ పెట్టుబడి రెమిడిసీవర్

**అక్రమ డబ్బే ఎవరు గెలిచినా ఫామ్ హౌస్ కే... కొండపల్లి శ్రీధర్ రెడ్డి**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)**
సత్తుపల్లి నియోజకవర్గంలో బీఆర్ఎస్ కాంగ్రెస్ లో ఎవరు గెలిచినా ఫార్మ్ హౌస్ కే పోతారని, నంబూరి రామలింగేశ్వర రావుగెలిస్తేనే ప్రజల పక్షాన నిలబడతాడని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు బిజెపి అభ్యర్థి నంబూరు రామలింగేశ్వర రావు విజయాన్ని కాంక్షిస్తూ కల్లూరు మండలంలో వివిధ గ్రామాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న
శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ బీఆర్ఎస్ అభ్యర్థులు ఇద్దరికీ పైసల పెట్టుబడి దారు హెటిరో పార్థసారథి రెడ్డి అని ఎన్నికల అనంతరం ఇద్దరిలో ఎవరు గెలిచినా ఫామ్ హౌస్ కే తీసుకపోతాడని ఈ కుట్రను భగ్నం చేయాల్సిన బాధ్యత సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలదేనని శ్రీధర్ రెడ్డి అన్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుంటే వాటిని తెలంగాణలో అమలు కాకుండా అడ్డుకున్న చరిత్ర కేసీఆర్ ప్రభుత్వానిది అన్నారు.దేశమంతా అమలవుతున్న పంటల బీమా పథకం తెలంగాణలో ఎందుకు అమలు చేయలేదో కేసీఆర్ చెప్పాలన్నారు. 2018 లో తిరిగి అధికారంలోకి రావడం కోసం ఒక లక్ష రూపాయల వ్యవసాయ రుణం మాఫీ చేస్తానని నమ్మబలికిన కేసీఆర్ సత్తుపల్లి నియోజకవర్గంలో ఎంతమందికి రుణమాఫీ చేశారు. శాసనసభ్యుడు సండ్ర వెంకట వీరయ్య చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు కర్ణాటకలో కంచికి చేరాయని కాంగ్రెస్ నుండి గెలిపిస్తే ఆ పార్టీలో ఉంటారో లేదో గ్యారెంటీ లేదని ఈ విషయం గత శాసనసభ ఎన్నికల్లోనే ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని రుజువైందన్నారు సామాన్యుడు సంక్షేమ భద్రత లక్ష్యంగా పనిచేస్తున్న బిజెపి ప్రభుత్వం తెలంగాణలో కూడా అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని డబల్ ఇంజన్ సర్కార్ వస్తేనే తెలంగాణ అభివృద్ధి అవుతుందని శ్రీధర్ రెడ్డి అన్నారు. ప్రచార కార్యక్రమంలో బీజేవైఎం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు కోటమర్తి సుదర్శన్, సత్తుపల్లి అసెంబ్లీ కన్వీనర్ వీరంరాజు, అసెంబ్లీ పరిశీలకులు కనగాల వెంకటరామయ్య, మండల అధ్యక్షులు రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి పుల్లారావు, అనీల్, ఈఊరి నాగేశ్వరరావు, కృష్ణమోహన్, కృష్ణ, విజయ, దుర్గ తదితర నాయకులు పాల్గొన్నారు.

## దొరని గడీలోనే బంధించి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలి

**పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**ఖమ్మం/తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)**
నేలకొండపల్లి:దొరని గడీలోనే బంధించిశాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని ముజ్జుగూడెం, అనాసాగరం, కొత్త కొత్తూరు తిరుమలపురం, పైనంపల్లి రామచంద్రపురం, సుర్దేపల్లి మద్రాజుపల్లి చెన్నారం బోదుల బండ గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ...సాధించుకున్న తెలంగాణా లో కేసీఆర్ ప్రజల సొమ్ము దోచుకుంటున్నాడన్నారు. దొరని గడీలోనే బంధించి శాశ్వతంగా రాజకీయ సమాధి చేయాలనీ పిలుపునిచ్చారు.ఇందిరమ్మ రాజ్యం వచ్చిన మొదటి సంవత్సరం లోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని,అలాగే పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం లో నాణ్యమైన సన్నబియ్యం అందిస్తుందన్నారు.కేసీఆర్ దోపిడీని రోజూ ప్రశ్నిస్తున్నామని రేవంత్ రెడ్డిని,నన్ను ఓడించడానికి డబ్బుల సంచులు పంపిస్తున్నాడన్నారు. ఆ డబ్బును మీరు తీసుకొని ఓటు మాత్రం హస్తం గుర్తుకు ఓటేసి మీ గుండెల్లో ఉన్న శ్రీనన్న ను గెలిపించలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే గ్రామాల్లో ఉన్న సమస్యలు పరిషరిస్తామన్నరు. డిసెంబర్ తొమ్మిది న కాంగ్రెస్ ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేయబోతున్నాడన్నారు. రాబోయేది ఇందిరమ్మ రాజ్యమే అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# నాపై నిరాధారమైన ఆరోపణలు చేయడం తగదు...

- బిఆర్ఎస్ లో కష్టపడే వారికి గుర్తింపు కరువు...
- అందుకే కాంగ్రెస్ లో చేరా...
- రైతుబంధు మండల కన్వీనర్ దామర కొండ ప్రవీణ్ కుమార్...



**మహబూబాబాద్/కేసముద్రం/నవంబర్ 22/అక్షరం న్యూస్:-**
టిఆర్ఎస్ లో 2001 నుంచి కష్టపడి పని చేస్తూ,పార్టీ నిర్ణయం మేరకు స్థానిక ఎన్నికలతో పాటు రెండు పర్యాయాలు మహబూబాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా భానోత్ శంకర్ నాయక్ గెలుపు కోసం కృషి చేసినప్పటికీ తగిన గుర్తింపు లేకపోవడం వల్ల,కొందరి ప్రవర్తన వల్ల పార్టీకి దూరం కావలసి వచ్చిందని,పార్టీ మారగానే తనపై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ మానసికంగా ఇబ్బందులకు గురి చేయడం సరైనది కాదని కేసముద్రం మండల రైతు బంధు కన్వీనర్,టిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు దామర కొండ ప్రవీణ్ కుమార్ అన్నారు.ఇటీవల టిఆర్ఎస్ ను వీడి కాంగ్రెస్ పార్టీలో చేరిన నేపథ్యంలో అమీనాపురం గ్రామంలో జరిగిన రోడ్ షో లో మంత్రి సత్యవతి రాథోడ్,ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో కొందరు తనపై అనుచిత నిరాధారమైన వ్యాఖ్యలు,ఆరోపణలు చేయడాన్ని ప్రవీణ్ కుమార్ బుధవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖండించారు.పదేళ్లుగా టిఆర్ఎస్ లో అలుపెరగకుండా పార్టీ పటిష్టత కోసం,పార్టీ తనకు అప్పగించిన ప్రతి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి తన సొంత డబ్బులను ఖర్చు చేసినప్పటికీ నామినేటెడ్,ప్రోటోకాల్ పదవులు ఇవ్వకపోవడం,తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం ఎమ్మెల్యే శంకర్ నాయక్ ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండకపోవడంతో మనస్థాపానికి గురై పార్టీకి దూరమయ్యానని చెప్పాడు.తాను ఎలాంటి భూఆక్రమణలకు పాల్పడలేదని కష్టార్జితంతో భూమిని ఖరీదు చేశానని,తన చెల్లి బావ సహకారంతో ఆర్థికంగా బలపడి తన పిల్లలను ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దానని,గ్రామ సర్పంచ్ గా నిస్వార్థంగా పనిచేసి అమీనాపురం గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత కూడా తనదేనని చెప్పాడు.అటు పార్టీ అభివృద్ధికి,ఇటు గ్రామ అభివృద్ధికి ఎనలేని కృషిచేసినా,మార్కెట్ చైర్మన్ పదవి తనకు ఇస్తానని మూడుసార్లు వాగ్దానం చేసినప్పటికీ చివరి క్షణంలో ఇతరులకు ఇవ్వడం వల్ల తనకు మనస్థాపం కలిగించారని చెప్పాడు.ఆర్థికంగా తాను నష్టపోయిన విషయాన్ని అనేక పర్యాయాలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందని,కొందరి వల్ల పార్టీకి నష్టం కలిగించే వ్యవహారంపై ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లినప్పటికీ స్పందించలేదని చెప్పాడు.పొమ్మనలేక పొగ పెట్టిన చందంగా తనపై అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేశారని దీనితో తప్పని పరిస్థితుల్లో తాను పార్టీ విడాల్సి వచ్చిందని చెప్పాడు.తాను ఎలాంటి అక్రమాలకు అన్యాయాలకు పాల్పడలేదని ఎక్కడైనా ఏ చిన్న పొరపాటు చేసినా రుజువు చేయాలని సవాల్ విసిరాడు.ఎన్నికల ప్రచార సభలో ఎమ్మెల్యే,మంత్రి సమక్షంలో తనపై కొందరు స్థానిక నాయకులు నిరాధారమైన,వ్యక్తిగత ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఎమ్మెల్యే,మంత్రి అడ్డుకోకపోవడం సరైంది కాదన్నారు.పార్టీ అభివృద్ధి కోసం అనేక సంవత్సరాలుగా తాను కృషి చేసిన అంశాన్ని పూర్తిగా విస్మరించడం శోషనీయమన్నారు.తన చేయుతతో రాజకీయంగా ఆర్థికంగా నిలదొక్కుకున్న వారే తనను విమర్శించడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నట్లు చెప్పాడు.పార్టీ కోసం,అమీనాపురం గ్రామ అభివృద్ధి కోసం తాను చేసిన కృషి ప్రజలందరికీ తెలుసని ప్రవీణ్ స్పష్టం చేశారు.పార్టీ మారగానే తనను శత్రువుగా చూడడం సరైన పద్ధతి కాదన్నారు.రాజకీయాలు శాశ్వతం కాదని,మానవ సంబంధాలు ముఖ్యమని ఆ విషయాన్ని గుర్తుంచుకోవాలని ప్రవీణ్ ఈ సందర్భంగా హితవు పలికారు....


## పాలేరు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి మద్దతు..

**తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్..**



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)**
తిరుమలయపాలెం: ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె.వి కృష్ణారావు మీడియా సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ కు రెండు సార్లు అధికారాన్ని కట్టబెట్టిన తెలంగాణ ప్రజల ప్రయోజనాలను గాలికి వదిలేశారు.ఉద్యమకారులను పూర్తిగా విస్మరించారు.రాష్ట్రం కోసం ప్రాణ త్యాగం చేసిన తెలంగాణ అమరవీరులను స్మరించకపోవడమే కాక వారి కుటుంబాలను ఆదుకోవాలని కనీస వింకిత జ్ఞానం మానవత్వం లేని దుర్మార్గుడు ఈ కెసిఅర్..బీఆర్ఎస్ ప్రభుత్వా పాలనలో ఉద్యోగ నియామకాలు లేక నిరోద్యగా శాతం పెరగడం, ఆరచకాలు, అవినీతి, అన్యాయాలు దౌర్జన్యాలు,అక్రమాలు, దోపిడీ,నియంతృత్వ పోకడలు రాజ్యం మేలుతున్నాయి అని ఆవేధన వ్యక్తపర్చారు.కెసిఅర్ తన కుటుంబ రాజకీయ ప్రయోజనం కోసం మిగత సబండవర్గాల రాజకియ ప్రాధాన్యతను తగ్గించటం జరిగిందని తెల్పారు. కెసిఆర్ పాలనలో లాండ్ మాఫియా, లిక్కర్ మాఫియా, కాళేశ్వరం ప్రాజెక్ట్ మాఫియా, మీషన్ భగరిథ మాఫియా, హరితహారం మాఫియా, మద్యం మాఫియా, డ్రగ్స్ మాఫియా, ఇసుక మాఫియా %ఛ% పారిశ్రామిక మాఫియా ఈ విధంగా పలు రకాల మాఫియా రూపంలో కెసిఆర్ కుటుంబం తెలంగాణ ఖజానాను ఖాళీ చేసి రాష్ట్రాన్ని 5 లక్షల కోట్ల రూపాయలుఅప్పుల పాలు చేశారు. దీని ఫలితంగా ప్రతి పౌరుడి నెత్తిమీద ఒక లక్షా పాతిక వేల రూపాయల అప్పు భారం పడుతుంది.తెలంగాణ ఉద్యమకారులకు 250 చ,, గజాలు ప్రకటించింది. కాబట్టి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ కు కృతజ్ఞతగా. ప్రజా తెలంగాణ కోసం ప్రతి ఉద్యమకారుడు తనవంతుగా పది ఓట్లుకాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుకు వేపియ్యలని మరియు కాంగ్రెస్ పార్టీ విజయం కోసంకృషి చేయాలనీ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ కన్వీనర్ బచ్చాల పద్మాచారి, జిల్లా ఉద్యమకారుల ఫోరమ్ నాయకులు భూక్యా రాంబాబు నాయక్, భూక్యా శ్రీనివాస్ నాయక్,బట్టు రాజేందర్ నాయక్,,కాంగ్రెస్ నాయకులు ఇబ్రాయిల్, ఎస్ డి సైదా, పిడమర్తి రాజేశ్ ,పెరుగు బీక్షం, బెల్లంకొండ నాగేశ్వరావు,యాదగిరి చారి, సంగయ్య , సైదులు దొడ్డ శ్రీనివాసరెడ్డి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## అవకాశం ఇవ్వడి అభివృద్ధిలో నియజకవర్గ రూపు రేఖల్ని మారుస్తాడు : పవన్ కల్యాన్



**వరంగల్ జిల్లా /తూర్పు నియోజకవర్గం /అక్షరం న్యూస్ :**
వరంగల్ తూర్పు నియోజకవర్గ బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి ప్రదీప్ రావు కు మద్ధతుగా ఈ రోజు హంటర్ రోడ్ లోని సి.ఎస్.ఆర్. గార్డెన్స్ వద్ద ఎన్నికల ప్రచారసభలో పాల్గొన్నాడు. పవన్ కళ్యాన్ ను చూసేందుకు భారీగా అభిమానులు కదలివచ్చారు. ఈ సభలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... తెలంగాణలో బీజేపీతో పొత్తు పెట్టుకొని జనసేన కూడా పోటీ చేస్తోందని.. వరంగల్ తూర్పులో ఎర్రబెల్లి ప్రదీప్ రావు కు తన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు తెలిపాడు. జనసైనికులంతా ఏకపక్షంగా భారతీయ జనతా పార్టీ గెలుపొందడానికి కృషి చేయాలన్నాడు. ప్రదీప్ రావు వ్యక్తిగతంగా కూడా చాలా సౌమ్యుడు అని, అవినీతికి దూరంగా, వివాద రహితుడిగా పేరుందని తెలిపాడు. 2009 అసెంబ్లీ ఎన్నికల సందర్భం నుంచి చూస్తున్నానని, ప్రజల్లో వారికి మంచి ఆధరణ ఉన్నదన్నాడు.తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలనే ఏకైక లక్ష్యంతో ముందుకు వెల్తున్నారన్నాడు. నియోజకవర్గంలోని సమస్యలపై ఇంత అవగాహన ఉన్న నాయకుడిని గెలిపించుకుంటే అభివృద్ధి అనేది వేగంగా జరుగుతుందని సూచించాడు. ప్రజల మనిషిగా నియోజకవర్గంలో ప్రదీప్ రావు కు పేరుందని.. సామాన్యప్రజలు సైతం వారిని కుటుంబ సభ్యునిగా భావిస్తారని తెలుసుకున్నానన్నాడు. అనంతరం ప్రదీప్ రావు మాట్లాడుతూ... బిజెపి పట్ల ప్రధాని నరేంద్ర మోడీ పాలనపట్ల ప్రజలు ఆకర్శితులవుతున్నారన్నారు. ఈ సారి ఎన్నికల్లో సమిష్టిగా అందరం కలిసి తూర్పు నియోజకవర్గంలో కాషాయజెండా ఎగురవేద్దామని, తూర్పు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోదామని పిలుపునిచ్చాడు. వివాదరహితుడినైన, ప్రజల కష్టాలు, సమస్యలు తెలిసిన నన్ను బిజెపి అభ్యర్థిగా గెలిపించాలని కోరాడు. ఎన్నికల్లో విజయం సాధించి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించి ప్రజల రుణం తీర్చుకుంటానన్నాడు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గోమాతలకు గో గ్రాసం అందజేత

**మెదక్ బ్యూరో/ శివంపేట/ నవంబర్ 22 (అక్షరం న్యూస్):-**
శివంపేట మండలం దొంతి గోషాలకి గోమాతలపై ప్రేమతో ఉపాధ్యాయులు మధుసూదన్ రావు, మల్లు పల్లి ఉపాధ్యాయుడు మరియు సూర్యారావు,దొంతి స్కూల్ ఉపాధ్యాయుడు వీరు సొంత శ్రీకాకుళం జిల్లా అయినప్పటికీ ఉద్యోగం మనవద్ద చేస్తూ మన గోశాలకి గోమాతలకి ప్రతి సంవత్సరం గ్రాసం తెచ్చి ఇస్తుంటారు. ఇప్పుడు కూడా పదివేల రూపాయల విలువచేసే గ్రాసం మన గోమాతలకి ఇవ్వడం జరిగింది. వారికి మన గోమాతల తరఫున మన కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

## కార్మికుల పక్షాన నిలబడిన వారికే మా కార్మికుల ఓట్లు వేస్తాం

**కార్మిక ప్రజాసంఘాల నాయకులు అరుణ్ కుమార్**



**రాజన్న సిరిసిల్ల జిల్లా/వీర్నపల్లి మండల/నవంబర్22(అక్షరం న్యూస్):**
కేంద్రంలో కార్మిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశంలో బుధవారం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి మండలంలో సుమారు 400ల మంది కార్మిక ప్రతినిధులు హాజరైనారు ఇటీవలే అనారోగ్యంతో చనిపోయిన కార్మికులకు మొదటగా సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులు అర్పించారు .ఈ కార్యక్రమం జాలపల్లి మనోజ్ అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా సిఐటియూ జిల్లా అధ్యక్షుడు ఎగుమంటి ఎల్లారెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కార్మిక ప్రజాసంఘాల ప్రతినిధి మల్లారపు అరుణ్ కుమార్ మాట్లాడుతూ 75 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో కార్మికుల బ్రతుకులు మారడం లేదని అన్నారు, రెక్క కాడితే కానీ డొక్కాడని కార్మికుల జీవితల్లో వెలుగులో నింపే వారే కరువయ్యారని అన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించిన వారికే మా కార్మికుల ఓట్లు వేస్తామని అన్నారు, రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలో కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి జరిగేలా మేనిఫెస్టోలో పెడితేనే కార్మికుల అండ ఉంటుందని అన్నారు. కార్మికులకు సమాన పనికి సమాన వేతనాన్ని అమలు చేయాలని అన్నారు, హమాలి కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని అన్నారు, గ్రామపంచాయతీ కార్మికులకు గౌరవ వేతనాన్ని పెంచి,పెండింగ్ జీతాలను వెంటనే విడుదల చేయాలని అన్నారు, భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు, మండలంలో పోడు వ్యవసాయం చేసుకుంటున్న గిరిజన గిరిజనేతర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ అగ్రవర్ణాల పేదలకు పోడు పట్టాలి ఇవ్వాలని అన్నారు పోడు భూముల కోసం పోరాడిన ప్రజాసంఘాల నాయకులపై పోడు రైతులపై అక్రమ కేసులు ఎత్తివేయాలని అన్నారు, వీర్నపల్లి వెంకట్రాయు ని చెరువులో భూములు కోల్పోయిన దళిత భూ నిర్వాసితులకు నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. మండలంలో వేలాది మంది కార్మికులు కార్మిక సంఘాలు ఉన్నప్పటికీ కార్మిక భవనం లేకపోవడంతో ప్రతి నెల చెట్ల కింద సమావేశాలు జరుపుకుంటు ఇబ్బందులు పడుతున్నామని మండల కేంద్రంలో కార్మిక భవనం నిర్మాణం చేయాలని కోరారు పై సమస్యల పరిష్కారాలు పరిష్కారానికి అండగా నిలబడిన వారికే కార్మికుల మద్దతు ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి అంజయ్య హమాలి సంఘం మండల అధ్యక్షుడు అన్నారం రాజేష్, భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు దేవయ్య, గ్రామపంచాయతీ కార్మిక సంఘం అధ్యక్షుడు నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్‌తోనే గిరిజనులకు సాధికారత

హైదరాబాద్, నవంబర్ 22 రాష్ట్రంలో సీఎం కేసీఆర్ తోడ్పాటుతోనే గిరిజనులు సాధికారత సాధించారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చెప్పారు. రిజర్వేషన్ల పెంపుతో విద్యాసంస్థల్లో గిరిజన బిడ్డలకు అడ్మిషన్లు పెరిగాయని తెలిపారు. 3,300 తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దేనని చెప్పారు. బుధవారం హైదరాబాద్ నుంచి జూమ్‌లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అంతర్జాతీయ బంజారా విద్యార్థులతో ఆమె మాట్లాడారు. సబ్‌ప్లాన్ నిధులను సమర్థంగా వినియోగించుకుంటున్న ఏకైక రాష్ట్రం మనదేనని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా పూర్తిస్థాయి నిధులను వినియోగించలేదని గుర్తుచేశారు. గిరిజనులను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు సీఎం ఎస్టీ ఆంత్రప్రెన్యూర్ కార్యక్రమం అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ పథకం కింద రూ.2 కోట్ల వరకు రాష్ట్ర ప్రభుత్వం రుణం ఇస్తున్నదని పేర్కొన్నారు. తెలంగాణలో గిరిజన జనాభా పెరిగినందున ఎస్టీ రిజర్వేషన్లను పెంచాలని కేంద్రాన్ని తాము విజ్ఞప్తి చేశామని, కేంద్రం పట్టించుకోకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వమే రిజర్వేషన్లను పెంచిందని గుర్తు చేశారు. తద్వారా మెడికల్, ఇంజినీరింగ్ కాలేజీల్లో ఎస్టీ విద్యార్థుల ప్రవేశాల సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. ఎస్టీలకు ప్రత్యేక రిజర్వేషన్లు వ్యవసాయ మారెట్ కమిటీ పదవుల్లో, ప్రభుత్వ కాంట్రాక్టుల్లో, మెడికల్ షాపుల ఏర్పాటులో కూడా ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించామని కవిత వివరించారు. గిరిజన ప్రాంతాల్లో విద్య, వైద్య వసతులను మెరుగుపర్చడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కృషిచేస్తూనే ఉన్నదని చెప్పారు. ఎస్సీ, ఎస్టీలే కాకుండా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కేసీఆర్ సర్కారు కృషి చేస్తున్నదని, అన్ని సామాజికవర్గాల సాధికారతకు పాటుపడుతున్నామని కవిత చెప్పారు. తెలంగాణ నుంచి అనేక మంది విద్యార్థులు విదేశాలకు వెళ్లి చదువుకుంటుండటం సంతోషకరమని పేర్కొన్నారు.

## అయ్యప్ప భక్తులకు శుభవార్త.. శబరిమలకు 22 ప్రత్యేక రైళ్లు

హైదరాబాద్ : శబరిమలకు వెళ్లే భక్తుల కోసం దక్షిణ మధ్య రైల్వే (సౌత్ సెంట్రల్ రైల్వే) తీపి కబురును అందించింది. ఎస్‌సీఆర్ పరిధిలో ఉన్న సికింద్రాబాద్ తో పాటు ఏపీలోని పలు స్టేషన్ల నుంచి శబరిమలకు 22 ప్రత్యేక రైళ్లను నడుపనున్నట్లు వెల్లడించింది. డిసెంబర్ ఒకటి నుంచి వచ్చే జనవరి 20 వరకు ఈ ప్రత్యేక రైళ్లు రాకపోకలు కొనసాగుతాయని బుధవారం రైల్వే అధికారులు తెలిపారు. శబరికి వెళ్లే భక్తుల కోసం ఈ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు.

నాన్ ఇంటర్ లాకింగ్ వల్ల 28 రైళ్లు రద్దు..

బుద్రి-బర్‌కేరా స్టేషన్ల మధ్య కొనసాగుతున్న నాన్ ఇంటర్ లాకింగ్ పనుల వల్ల ఆయా మార్గంలో నడువాల్సిన 28 రైళ్లను రద్దు చేసినట్లు పేర్కొన్నారు. ఈ నెల 27 నుంచి డిసెంబర్ 9 వరకు టైంటేబుల్ వారీగా రైళ్లను రద్దు చేసినట్లు వివరించారు.

## 38 సంవత్సరాల వయసులో 20 ఏళ్ల పోరాట అనుభవం

**అమరవీరుల పోరాట వారసత్వం**

**ప్రజా సంక్షేమం కోసమే పోటీలో నిలుచున్న... కారం పుల్లయ్య**



**భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 22 /అక్షరం న్యూస్ :**
18 ఏళ్ల వయసులోనే పోరాట బాట పట్టి బడుగు బలహీన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై అమరవీరుల స్ఫూర్తితో పోరాటాల నిర్వహిస్తూ భద్రాచల నియోజకవర్గం సిపిఐఎం పార్టీ నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కారం పుల్లయ్య తో "అక్షరం" ప్రత్యేక ముఖాముఖి

ప్ర :- మీ రాజకీయ నేపథ్యం ఏమిటి

నాకు 18 సంవత్సరాలు వచ్చినట్టే ఎలమంచిలి సీతారామయ్య బండారు చంద్రావు గార్ల స్ఫూర్తితో పార్టీలోని యువజన రంగమైన డివైఎఫ్ఐ బాధ్యతలోకి రావడం జరిగింది. యువజన రంగం తర్వాత వ్యవసాయ కార్మిక సంఘం గిరిజన సంఘం బాధ్యతలను చూస్తూనే పార్టీ మండల కార్యదర్శి బాధ్యతలు తోపాటు జిల్లా కమిటీ సభ్యుడిగా జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడిగా గిరిజన గిరిజనేతరులు ఎదుర్కొంటున్న అనేక రకాల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంతో నియోజకవర్గం సమస్యలన్నీ పూర్తిస్థాయిలో అవగాహన ఉంది

ప్ర :- మీరు నిర్వహించిన ప్రధాన పోరాటాలు ఎదుర్కొన్న నిర్బంధాలు గురించి

జ :- పోలవరం ఎత్తు తగ్గించాలని పార్టీ నిర్వహించిన పోరాటంలో భాగస్వామినై అనేక నిర్బంధాలను ఎదుర్కొంటూ 25 రోజులపాటు జైలు జీవితాన్ని గడిపాను. పోడు భూములకు పట్టాల కోసం జరిగిన పోరాటంలో అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నాను. గిరిజన గిరిజన ఇతర పేదల కోసం జరిగిన ఇండ్ల స్థలాల పోరాటాలు సంక్షేమ పథకాల పోరాటాలకు నాయకత్వం వహించి అనేకమార్లు పోలీస్ లాఠీ దెబ్బలతో పాటు పలు కేసులను ఎదుర్కొన్నాను.
కరోనా కష్టకాలంలో దుమ్ముగూడెం మండలంలో ఎలమంచిలి సీతారామయ్య ట్రస్టు పేరుతో వందలాది కుటుంబాలకు నిత్యవసర వస్తువుల తో పాటు వైద్య సదుపాయాలను అందించారు. బండారు చంద్రావు ట్రస్టు పేరుతో భద్రాచలంలో నిర్మించిన ఐసోలేషన్ కేంద్రం నిర్వహిస్తూ 300 మంది కరోనా రోగులకు వైద్యం అందించడంలో భాగస్వామిని అయ్యాను. ఎస్ టి ఎస్ సి సబ్లా నిధులు విడుదల చేయాలని నియోజకవర్గ వ్యాప్తంగా సైకిల్ యాత్రను నిర్వహించాను

ప్ర :- మీరు అధ్యయనం చేసిన భద్రాచల నియోజకవర్గ ప్రధాన సమస్యలు

జ :- భద్రాచలం పట్టణాని ముంపు నుండి కాపాడేందుకు కరకట్ట ఎత్తు పొడవు పెంచడం ఆంధ్రాలోకి వెళ్లిన ఐదు పంచాయతీలను భద్రాచలంలో కలిపేందుకు కృషి చేస్తాను.

ప్ర :- ఏజెన్సీలో వైద్యంపై

జ :- నియోజకవర్గ కేంద్రమైన భద్రాచలం పట్టణంలో ఉన్నటు వంటి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఖాళీగా ఉన్న వైద్యులు సిబ్బంది పోస్టుల భర్తీ అదేవిధంగా అన్ని మండల కేంద్రాలలో ఉన్నటువంటి పీహెచ్సీలలో వైద్యుల నియామకం పాటు ఏజెన్సీలో మెరుగైన వైద్యాన్ని అందించేందుకు కృషి.

ప్ర :- గిరిజనుల సమస్యలపై ప్రత్యేక ప్రణాళిక

జ :- వలస ఆదివాసీలకు గుర్తింపుతో పాటు మిగిలి ఉన్న పోడు భూములకు పట్టాలు తునికాకు కార్మికులకు బోనస్సు ఆదివాసీలందరికీ ఇంటి స్థలం తో పాటు సొంత ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం నుండి సహాయం. ఆదివాసి గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు కృషి

ప్ర :- కార్మిక సమస్యల పరిష్కారానికి మీరు కృషి ఏమిటి
జ :- ప్రధానంగా భవన నిర్మాణ కార్మికులకు ప్రతిరోజు పని దొరికేందుకు ఇసుకని అందుబాటులోకి తీసుకురావడం. కాంట్రాక్ట్ కార్మికులు అదేవిధంగా స్కీం వర్కర్ల అయిన అంగనవాడి, ఆశ, మిడ్ డే మీల్స్, హాస్టల్ డైలీ వేజ్ వర్కర్లకు, ఉద్యోగ భద్రతతో పాటు 26 వేల రూపాయల కనీస వేతన చట్టం కోసం అసెంబ్లీలో పోరాడుతా

ప్ర :- మీపై పోటీ చేస్తున్న కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల పై మీ అభిప్రాయం
జ :- ఈ నియోజకవర్గంలో మాకు ప్రధాన పోటీ కాంగ్రెస్ పార్టీ అని తెలుస్తుంది. ఆ పార్టీ సిట్టింగ్ ఎమ్మెల్యే పొదెం వీరయ్య పై అనేక రకాల అవినీతి ఆరోపణలు ఉన్నాయి ప్రధానంగా దళిత బంధు లబ్ధిదారుల నుండి మూడు లక్ష రూపాయలు వసూలు చేయడంతో పాటు ఇతర సంక్షేమ పథకాలలో కూడా చేతివాటం చూపించారు. భద్రాచలం నియోజకవర్గం పై ఏమాత్రం అవగాహన లేకపోగా భద్రాచలానికి ఒక అతిథి ఎమ్మెల్యే గానే వ్యవహరిస్తున్నారు. పొదెం వీరయ్య గెలిచిన ఐదు సంవత్సరాల కాలంలో భద్రాచల నియోజకవర్గ అభివృద్ధికి ఏమాత్రం కృషి చేయకపోగా ప్రభుత్వంపై పోరాడిన సందర్భాలు కూడా లేవు ఇటువంటి అసమర్థ ఎమ్మెల్యే నాకు ప్రత్యర్థిగా ఉండటం దురదృష్టకరంగా భావిస్తున్న. అదేవిధంగా బిఆర్ఎస్ నుంచి పోటీ చేస్తున్న తెల్లం వెంకట్రావు సైతం సంవత్సరానికి ఒక పార్టీ మారుతూ ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియక ప్రజల్ని గందరగోళం గురి చేయడమే కాక అన్ని పార్టీలో ఉన్న అరాచక వాదులను తన పార్టీలో చేర్చుకొని భద్రాచలం నియోజకవర్గం ప్రజలను ఒక భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. భద్రాచల నియోజవర్గంపై అత్యంత నిర్లక్ష్యం చూపిస్తున్న బిఆర్ఎస్ అభ్యర్థికి ప్రజా సమస్యలపై ఏమాత్రం అవగాహన లేదు బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల్లో సిపిఐఎం కి ఏమాత్రం పోటీ కాదని తేలిపోయింది.
ప్ర :- 30 తారీకు జరిగే ఎన్నికల ఫలితాలపై మీ అంచనా
జ :- కచ్చితంగా ఎన్నికలలో సిపిఐఎం పార్టీ భద్రాచలం నియోజవర్గంలో గెలిచి తీరుతుందని విశ్వాసం ఉంది. ప్రస్తుత భద్రాచల అభివృద్ధి మొత్తం సిపిఐఎం ప్రజాప్రతినిధులు కుంజా బుజ్జి ముర ఎర్రయ్య రెడ్డి సున్నం రాజయ్య మీడియం బాబురావులు ప్రజా ప్రతినిధులుగా ఉన్నప్పుడే జరిగింది ఇప్పుడు సిపిఐఎం అధికారంలో లేని లోటు స్పష్టంగా కనబడుతుంది ఈ విషయం పై ప్రజల్లో విస్తృతంగా చర్చ జరగటంతో పాటు పార్టీ కార్యకర్తలు కూడా విస్తృతంగా ప్రజల్లోకి తీసుకు వెళ్ళటంలో విజయం సాధించారు పార్టీ కార్యకర్తల కృషితో పాటు భద్రాచలం నియోజవర్గ ప్రజల ఆశీస్సులతో ఎన్నికల్లో గెలిచి భద్రాచలం అభివృద్ధికి కృషి చేస్తానని తెలియజేస్తున్న

# సింగరేణి కార్మికుల సంక్షేమంను పట్టించుకోని కాంగ్రెస్ బిజెపిలు

- సీఎం కేసీఆర్ సహకారంతోనే కారుణ్య నియామకాలు.
- సింగరేణి ఉనికిని దెబ్బతీసేందుకు కుట్రలు.
- కార్మికులను కంటికి రెప్పలా కాపాడుకుంటున్న కేసీఆర్.
- భావితరాల బాగు కోసం బిఆర్ఎస్ ను గెలిపించండి.
- రామగుండం శాసనసభ్యులు, బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 22/ అక్షరం న్యూస్

రక్తాన్ని చెమటగా మార్చి.. దేశ అభివృద్ధిలో భాగస్వాములు అవుతున్న సింగరేణి కార్మికుల సంక్షేమాన్ని ఏనాడు కూడా కాంగ్రెస్ బిజెపి పార్టీలు పట్టించుకోలేదని రామగుండం శాసనసభ్యులు, టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆర్జీవన్ పరిధిలోని 2 ఏ బొగ్గు గనిపై ఏర్పాటు చేసిన ప్రజా ఆశీర్వాద యాత్ర కార్యక్రమంలో ఆయన పాల్గొని, కార్మికులను ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 55 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో సింగరేణి కార్మికులను నడిరోడ్డు మీద పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ హయాంలో బొగ్గు కుంభకోణం సింగరేణి ప్రాంతమంతా అతలకుతలమైందని అన్నారు. తెలంగాణ రాకముందు మన బతుకులు ఎలాగా ఉండేవో ఒక్కసారి కార్మిక అన్నలు ఆలోచించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావడంతో ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో ప్రతి కార్మిక కుటుంబంలో సంతోషం వెల్లివిరిసిందని అన్నారు. గని కార్మికులను కంటికి రెప్పలగా కాపాడుకోవడం కోసం సీఎం కేసీఆర్ నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించి రాష్ట్ర అభివృద్ధిలో సంక్షేమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

సీఎం కేసీఆర్ సారథ్యంలో రాష్ట్రం అన్ని రంగాల అభివృద్ధి చెందుతుండటంతో.. ఓర్వలేని కాంగ్రెస్ బిజెపి పార్టీలు ఆంధ్ర పార్టీలతో పొత్తులు పెట్టుకోవడంపై లోనున్న కుట్రలను గ్రహించాలని అన్నారు. సింగరేణి ఉనికిని దెబ్బతీసేందుకే కాంగ్రెస్ బిజెపిలు మోసపూరిత విధానాలను అవలంబిస్తున్నాయని అన్నారు. ప్రపంచంలోనే కాలేశ్వరం ప్రాజెక్టుకు ఒక గుర్తింపు ఉందని.. ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టుతో రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు నీళ్లు అందడంతో.. తెలంగాణ ప్రాంతమంతా పచ్చని పంట పొలాలతో సస్య శ్యామలంగా రూపుదాల్చిందని అన్నారు. రైతన్నల సంక్షేమం కోసం 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత కరెంటు, రైతుబంధు రైతు బీమా నించడం జరుగుతుందని అన్నారు. కెసిఆర్ సహకారంతో రామగుండం నియోజకవర్గంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్టు ఎమ్మెల్యే చందర్ తెలిపారు. గత ఎన్నికల్లో నన్ను ఆశీర్వదించి గెలిపించిన రామగుండం ప్రజానీక ఆరోగ్యం కోసం రూ.500 కోట్లతో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని పేదల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. అంతేకాకుండా సింగరేణి కార్మిక పిల్లలకు స్థానిక మెడికల్ కళాశాలలో 5 శాతం కోటాను కేటాయించడం జరిగిందని తెలిపారు. అంతేకాకుండా సింగరేణిలో వారసత్వ హక్కును పునరుద్ధరించి కారుణ్య నియామకాలు చేపట్టడంతో సుమారుగా 20,000 మంది యువతకు ఉపాధి కలిగిందని అన్నారు. స్థానిక యువత ఉపాధి కోసం పరిశ్రమ శాఖ మంత్రి కేటీఆర్ రూ. 30 కోట్లతో ఐటీ పార్కు, 102 ఎకరాల్లో ఇండస్ట్రియల్ పార్కులకు ఫౌండేషన్ చేశారని అన్నారు. అంతేకాకుండా రామగుండంలోని మౌలిక వసతులతో ఉపయోగించి పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తానని.. రామగుండం ఇండస్ట్రియల్ కారిడారిగా తీర్చిదిద్దుతానని ఆయన అన్నారు. మోసపూరిత విధానాలతో వస్తున్న కాంగ్రెస్ బిజెపి మాటలను నమ్మవద్దని ఎమ్మెల్యే కోరారు. బంగారు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ తో సాధ్యమవుతుందని ఆయన అన్నారు. సింగరేణి కార్మికుల బిడ్డగా సమస్యలు ఇబ్బందులు నాకు తెలుసునని.. వాటి సమస్య పరిష్కారం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తానని ఆయన అన్నారు. సింగరేణి కార్మిక వాడలకు మిషన్ భగీరథ మాదిరిగా స్వచ్ఛమైన నీరును అందేలా కృషి చేస్తానని ఆయన అన్నారు. అభివృద్ధిపై చర్చ పెట్టకుండా వ్యక్తిగత మాటలు మాట్లాడుతున్నారని.. రాబోయే కాలంలో ప్రజలే వారికి తగిన గుణపాఠం నేర్పుతారని ఆయన అన్నారు. సీఎం కేసీఆర్, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కవిత సహకారంతో ఆదాయ పన్ను రద్దు అయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. సింగరేణి కార్మికులు ఉద్యమంలో వెన్నుదన్నుగా నిలిచారని.. రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ కు మద్దతుగా ఉండి బంగారు తెలంగాణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మనమే పాలించుకుందామని ఆయన అన్నారు. భావితరాల బాగు కోసం నవంబర్ 30వ తేదీన జరిగే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి అండగా నిలవాలని, కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. అదేవిధంగా ఈనెల 24వ తేదీన ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభకు వస్తున్న నేపథ్యంలో.. నియోజకవర్గ ప్రజలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా స్థానిక జీఎం మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎస్అండ్ పిసి సిబ్బందిని కలిసి ఆయన మాట్లాడారు. సింగరేణి రామగుండం రీజియన్ పరిధిలోని ఎస్అండ్ పిసిల సంక్షేమానికి కృషి చేస్తానని అన్నారు. ఎస్ అండ్ పిసి సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారాన్ని కృషి చేస్తానని అన్నారు. సింగరేణి ఆస్తుల రక్షణ కోసం ఎంతగానో కృషి చేస్తున్నారని.. మీ రక్షణ కోసం మేమున్నామని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే కాలంలో బిఆర్ఎస్ కు మద్దతుగా నిలిచి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో టీబీజీకేఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, నాయకులు గంద్ర దామోదర్ రావు, నూనె కొమురయ్య, కనకం శ్యామ్సన్, జావిద్ పాషా, వడ్డేపల్లి శంకర్, దేవా వెంకటేశం, లావుడ్య వెంకటేష్, దొరగాండ్ల మల్లయ్య, రొడ్డ సంపత్, మంద రమేష్, పుట్ట రమేష్, నారాయణ, నరసయ్య, నాయిని శంకర్, కూసనపల్లి శంకర్, కొంద్ర అంజయ్య, గండు శ్రావణ్, ముదిగిరి మల్లేష్, దాసరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## జగదీష్ కాలనీలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం/ నవంబర్ 22/ అక్షరం న్యూస్ : పట్టణంలో ని జగదీష్ కాలనీలో బుధవారం సాయంత్రం భద్రాచలం ఎమ్మెల్యే పోడెం వీరయ్య విస్తృతంగా ప్రచారం చేశారు. జగదీష్ కాలనీ వాసులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే వీరయ్య పాల్గొని హస్తం గుర్తుకే ఓటు వేయమని అభ్యర్థించారు. తెలంగాణ రాష్ట్రంలో ఎట్టి పరిస్థితుల్లో కాంగ్రెస్ ప్రభుత్వమే వస్తుందని భద్రాచలంలో ఉన్న సమస్యలన్నిటిని పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావులపల్లి రవికుమార్, కల్లూరి వెంకటేశ్వర్లు కాంగ్రెస్ కు మద్దతుగా నిలవాలని,పోడెం వీరయ్యను భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. అరకు మాజీ ఎమ్మెల్యే గంగాధర స్వామి మాట్లాడుతూ వీరయ్య లాంటి మంచి మనిషిని గెలిపించుకుంటే భద్రాచలం భవిష్యత్తు బాగుంటుందని, నిజాయితీగా అందరికీ వీరయ్య కృషి చేస్తాడని, అందువల్ల పోడెం వీరయ్యను గెలిపించాలని కోరారు.అనంతరం ఏఐసీసీ నాయకులు శివ శంకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం పట్టణ అధ్యక్షుడు సరెళ్ల నరేష్, ఏఐసీసీ నాయకులు బుడగం శ్రీనివాస్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరేల రవికుమార్, భోగాల శ్రీనివాస్ రెడ్డి, ఎన్ ఎస్ యు ఐ యూత్ అధ్యక్షులు సరెళ్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బీ.ఆర్.ఎస్ పార్టీ లో మహిళలు చేరికలు



గోదావరిఖని ప్రతినిధి/ పెద్దపల్లి/ నవంబర్ 22/ అక్షరం న్యూస్

రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 4 వ డివిజన్ లో బుధవారం మహిళలు సుగున నీలిమ శారద లక్ష్ సుశీల పుష్ప లత నీరజ స్వరూప సుశీల కృష్ణ వాజీదా లు బీ.ఆర్.ఎస్ పార్టీ లో చేరారు. వారిని ఎమ్మెల్యే కుమార్తె కోరుకంటి ఉజ్వల గులాబీ కండువాలు కప్పి పార్టీ లొకి ఆహ్వానించారు.రామగుండం నియోజకవర్గం లో బీ ఆర్.ఎస్ పార్టీ విజయం సాధించడం ఖాయమని ఎమ్మెల్యే కోరుకంటి చందర్ రెండవ సారి గెలబోతున్నరన్నారు. సాగర్ రావు రాజమణి తదితరులు పాల్గొన్నారు.



## 24 న హుస్నాబాద్ కు ప్రియాంక గాంధీ

**హుస్నాబాద్/సిద్దిపేట, నవంబర్ 22(అక్షరం న్యూస్)**

కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు ప్రియాంక గాంధీ హుస్నాబాద్ నియోజక వర్గ కేంద్రానికి విచ్చేయనున్నట్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలిపారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఏఐసిసి సెక్రటరీ,, పార్లమెంటు పరిశీలకులు క్రిస్టోఫర్ తిలక్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పాల్గొనీ మాట్లాడారు. 24 న మధ్యాహ్నం 1 గం.కు విచ్చేస్తుందని తెలిపారు. ఆమె తో పాటుగా పలువురు కాంగ్రెస్ పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులు పాల్గొననున్నారనీ చెప్పారు. హుస్నాబాద్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాజి ఎంపి పొన్నం ప్రభాకర్ తరపున ప్రచార కార్యక్రమంలో భాగంగా హుస్నాబాద్ నిర్వహించ బోయే ప్రియాంక గాంధీ సభను పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని, విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశం లో అసెంబ్లి ఇంచార్జి గోపీ నాథ్ పలని అప్పన్, ఏఐసిసి నాయకులు సెల్వ కుమార్, రాష్ట్ర అధికార ప్రతినిధి మెన్నెనీ రోహిత్ రావు, టౌన్ కౌన్సిలర్ చిత్తారి పద్మ, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, చిగురు మామిడి మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, కోహెడ మండల అధ్యక్షులు మంద ధర్మయ్య, అక్కన్న పేట్ మండల అధ్యక్షులు జంగపల్లి అయిలయ్య, బూర్గు కిష్త స్వామి, బందేల బాల కిషన్, యాదవ రెడ్డి, బోయిని నరేష్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గెలుపే లక్ష్యంగా ప్రచారంలో దూసుకుపో తున్న వడ్డేపల్లి

**కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 22/అ క్షరంన్యూస్:**

ఎల్లారెడ్డి నియోజకవర్గ బిజెపి అభ్యర్థి వడ్డేపల్లి సుభాష్ రెడ్డి గెలుపే ల క్ష్యంగా చాప కింద నీరులా తన ప్రచారంలో దూసుకుపోతున్నారు బుధవారం నియోజ కవర్గంలోని నాగిరెడ్డిపేట మండలానికి చెం దిన పోచారం వదలపర్తి మాటూర్ మాసన్ పల్లి పెద్దఆత్మకూర్ చిన్నఆత్మకూర్ జలాల్ పూర్ లలో తన ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేం ద్ర ప్రభుత్వం పేద ప్రజల అభ్యున్నతి కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిందని తెల్ల రేష న్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి ఐదు కిలోల ఉచిత బియ్యాన్ని అందిస్తుందని ఈ పథ కాన్ని మరో ఐదేళ్లపాటు పొడిగించడం జరి గిందని అన్నారు బిజెపి అధికారంలోకి వస్తే నే రాష్ట్రం అన్నివిధాలుగా అభివృద్ధిచెందు తుందని తెలిపారు తాను20 ఏళ్లుగా ఎల్లా రెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఎన్నో రకాల సే వలను అందించాననీ కాంగ్రెస్ పార్టీ నాయ కులు తనకు మోసం చేసిటిక్కెట్ నుఅమ్ము కుని తనకు తీరని అన్యాయం చేశారని పే ర్కొన్నారు నియోజకవర్గ ప్రజలు సురేందర్ ను భారీ మెజారిటీతో గెలిపిస్తే బి ఆర్ ఎస్ కుఅమ్ముడుపోయాడని ఆరోపించారుమూ డు రోజులు ఎల్లారెడ్డిలో 6 నెలలు అమెరి కాలో ఉండే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మదన్ మోహన్ ను గెలిపిస్తే ఆయనకూడా అమ్ము డు పోతాడని పేర్కొన్నారు తనకు ఒక అవ కాశం కల్పించి కమలంపువ్వు గుర్తుకుఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలనిఆయ న కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల బిజెపి నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు

## అడుగడుగునా ఎర్రబెల్లి దయన్నకు జననీరాజనం

- పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలే నాకు శ్రీరామరక్ష
- మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు



కొడకండ్ల,నవంబర్22 (అక్షరం న్యూస్) :తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు కొడకండ్ల మండల కేంద్రంలో బుధవారం రోజున ప్రచారంలో ఇసికేస్తే రాలనంతా జనసంద్రంగా కిక్కిరిసిపోయింది కొడకండ్ల.అడుగడుగునా ఎర్రబెల్లి దయన్న అంటూ ప్రజలు జననీరాజనం పట్టారు.వివిధ రకాల సంప్రదాయ మహిళల పూణే కళాకారుల డప్పుచప్పుళ్ళ తో మారుమ్రోగింది మండల కేంద్రం.అంతేకాకుండా కేరళ కళాకారుల డప్పులతో,మహిళల కోలాటాలతో,ఒగ్గు కళాకారుల విన్యాసాలతో బోనాలతో ఎదురెల్లి ఎర్రబెల్లి దయన్నకు ఘన స్వాగతం పలికారు.అడుగడుగునా దయాకర్ రావును పూలవర్షంలో ముంచెత్తారు.జై దయన్న అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ప్రజలు ప్రచారాన్ని హొరెత్తించారు. ఈ సందర్భంగా మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాధాలే నాకు శ్రీ రామరక్ష అని,నియోజకవర్గ ప్రజలే నా బలం, బలగమని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని ఈ ఎన్నికల్లో కూడా గెలిచేది బిఆర్ఎస్ ప్రభుత్వమేనని,రానున్న రోజుల్లో మరిన్ని పథకాలను అమలులోకి తీసుకొస్తామని,ప్రజలకు ఏ సమయంలో నైనా అందుబాటులో వుంటున్నానని,ఇక ముందు కూడా అందుబాటులో ఉంటానని,అన్ని విధాలా కంటికి రెప్పలా కాపాడుకుంటానని,సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా స్వయంగా నేనె దగ్గరుండి చూస్తానని,నేనుండగా ప్రజలకు ఏ ఆపద రానివ్వనని మీ ఆదరాభి మానాలు,ఆశీర్వాధాలు ప్రేమ ఆప్యాయతలు ఎల్లపుడు అనునిత్యం నాపై ఇలాగే ఉండేలా కాపాడుకుంటానని అన్నారు.

## కమలాదేవి మృతదేహానికి నివాళులు అర్పించినా ఎమ్మెల్యే వొడితల



కరీంనగర్/చిగురుమామిడి/నవంబర్ 21(అక్షరం న్యూస్)

చిగురుమామిడి మండలం ఇందుర్తి గ్రామానికి చెందినా చిట్టంపెల్లి కమలాదేవి, మంగళ వారం రాత్రి మృతి చెందగా, ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, కమల దేవి పార్థివ దేహాన్ని సందర్శించి పుష్ప గుచ్చముంచి నివాళులర్పించారు.మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ, మృతురాలి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు.నివాళులు అర్పించిన వారిలో ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి, జెడ్పీటీసీ గికురు రవీందర్, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, మహిళా విభాగం అధ్యక్షురాలు అందే సుజాత, సర్పంచ్ లు అందే స్వరూప, బోయిని శ్రీనివాస్, సన్నీల వెంకటేశం,ఉప సర్పంచ్ తోట సతీష్, వార్డు సభ్య లు తదితరులు ఉన్నారు.

## బిఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలతో ఇంటింటా ప్రచారం



కరీంనగర్/చిగురు మామిడి/ నవంబర్ 21/అక్షరం న్యూస్

బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ, మండలంలోని నవాబుపేట్, ఇందుర్తి, కొండాపూర్, ఉల్లంపల్లి, రామంచ, ముది మాణిక్యం, చిగురు మామిడి గ్రామాలలో బుధవారం ఇంటింటా తిరుగుతూ,హుస్నాబాద్ బి ఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఒడితల సతీష్ కుమార్ కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ సతీమణి వర్ష, ఎంపీపీ కొత్తవినీత శ్రీనివాస్ రెడ్డి, మహిళా విభాగం మండల అధ్యక్షురాలు అందే సుజాత, మాజీ ఎంపీపీ ఆకవరం భవానీ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఉప సర్పంచ్ ముక్కెర పద్మ, మహిళ విభాగం కార్యదర్శి గొల్లపల్లి అరుణ, సింగపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కాలేజ్ అధ్యాపక బృందం, మరియు పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ నాయకులంతా బీజేపీ పార్టీ గెలుపుకు కృషి చేయాలి..తోకల శ్రీనివాస్‌రెడ్డి



రంగారెడ్డి / రాజేంద్రనగర్ / గండిపేట్ / నవంబర్ 20/ అక్షరం న్యూస్ : ఎస్సీ వర్గీకరణపై పార్లమెంట్ లో చట్టం తీసుకురావడానికి కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఎస్సీ ఉపకులాల రిజర్వేషన్ల కోసం ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ పోరాటం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తి దాయకమన్నారు. ఎస్సీ వర్గీకరణపై ప్రధాని మోదీ హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రస్తుతం తెలంగాణాలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పూర్తిస్థాయిలో మద్దతు ఇవ్వడంతో పాటు ప్రచారం కూడా చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకుడు మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గానికి చెందిన ఎమ్మార్పీఎస్ నాయకులు ఇవాళ మైలార్దేవ్ పల్లిలోని తోకల శ్రీనివాస్ రెడ్డికి ఇంటికి వెళ్లి తోకల శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఎస్సీ వర్గీకరణపై మోదీ సర్కార్ స్పష్టమైన హామీ ఇచ్చినందుకు బీజేపీకి, తోకల శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకుల మద్ధతుపై తోకల శ్రీనివాస్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల రిజర్వే షన్ల కోసం మందకృష్ణ మాదిగ చేస్తున్న పోరాటం అనితర సాధ్యమని కొనియా డారు. నమ్మిన సిద్ధాంతం కొరకు, ఆశయాన్ని నెరవేర్చుకోవడానికి 30 ఏళ్లుగా ఎత్తిన జెండా దించకుండా ఉద్యమం చేయడం అసాధారణమైన విషయమని ప్రశంసించారు. ఎస్సీ వర్గీకరణపై కాంగ్రెస్, బీఆర్ఎస్ సహా ఇతర పార్టీలు మాటలు చెప్పడమే తప్ప చేసిందేమీ లేదన్న ఆయన, ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన హామీ ఇచ్చిన ఒకే ఒక్క పార్టీ బీజేపీ అని స్పష్టం చేశారు. ఇటీవల హైదరాబాద్ లో మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభకు ప్రధాని మోదీ ముఖ్య అతిథిగా హాజరైన విషయాన్ని గుర్తు చేసిన తోకల, ఎస్సీ వర్గీకరణపై అతి త్వరలో కమిటీ ఏర్పాటు చేయడమే కాకుండా పార్లమెంటులో బిల్లు పెట్టడానికి కూడా మోదీ సర్కారు సిద్ధమవుతోందన్నారు. మూడు దశాబ్దాల ఎస్సీల కల త్వరలోనే నెరవేరబోతోందన్న తోకల, 57 ఉప కులాల ఆకాంక్షలు సిద్ధించే సమయం ఆసన్నమైందన్నారు. ప్రధాని మోదీ హామీ ఇస్తే వెనక్కి తగ్గే ప్రసక్తే లేదన్నఆయన, రామమందిర నిర్మాణం, మహి ళా రిజర్వేషన్ల బిల్లులే ఇందుకు ఉదాహరణ అన్నారు. బీసీ, దళిత సామాజిక వర్గాలకు అండగా నిలిచిన ఏకైక పార్టీ బీజేపీ అన్న తోకల, తెలంగాణాలో బీసీ నాయకున్ని ముఖ్యమంత్రిగా చేస్తామని ప్రకటించిన ఏకైక పార్టీ కూడా బీజేపీ అన్న విష యం ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. మందకృష్ణ మాదిగ కూడా మోదీపైనే పూర్తి విశ్వాసం వ్యక్తం చేశారని, పెద్దన్నకు మాదిగ సామాజిక వర్గం పూర్తిస్థాయిలో అండదండగా ఉండాలని కూడా పిలుపునిచ్చారన్నారు. అనంతరం మాట్లాడిన ఎమ్మార్పీఎస్ నాయకులు, మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ అభ్యర్థి తోకల శ్రీనివాస్ రెడ్డికి మద్ధతుగా విస్తృతంగా ప్రచారం చేస్తామన్నారు. బీఆర్ఎస్ పాలనలో దళిత సోదరులపై దాడులు, వేధింపులు పెరిగిపోయాయని మండిపడిన ఎమ్మార్పీ ఎస్ నాయకులు, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు గట్టి గుణపాఠం చెప్పి దళిత సామాజిక వర్గం సత్తా ఏంటో చూపిస్తామన్నారు. దళితులు దండోరా కట్టి దండు కడితే ఎలా ఉంటుందో తెలంగాణ సమాజానికి తెలుసన్న ఎమ్మార్పీ ఎస్, తమకు ద్రోహం చేసిన కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలను ఓడించి తీరతా మని శపథం చేస్తామన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేస్తామని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు, బీజేపీ నాయకులు, దళిత సంఘాల నేతలు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో జోరుగా చేరికలు

- టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్ల నారాయణరెడ్డి
- ఎన్నికల ఇన్చార్జ్ లావణ్య వెంకన్న ఆధ్వర్యంలో చేరికలు

మహబూబాబాద్/ కొత్తగూడ/ నవంబర్ 22/అక్షరం న్యూస్:-

మహబూబాబాద్ జిల్లా కొత్త గూడ మండలంలో కాంగ్రెస్ పార్టీ టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్ర టరీ చల్లా నారాయణరెడ్డి, మండల అధ్యక్షులు వజ్జ సారయ్య,ఎన్నికల ఇంచార్జ్ జిల్లా నాయ కులు లావణ్య వెంకన్న ఆధ్వ ర్యంలో టిఆర్ ఎస్ పార్టీ కి రాజీ నామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన టిఆర్ఎస్ నాయకులు, ఏంచగూడెం, తాటివారి వేంపల్లి గ్రామాలకు చెందిన టిఆర్ఎస్ గ్రామ కమిటీ నాయ కులు వడకాల యాకయ్య టి ఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు,వీరికి ఎంపీపీ భానోత్ విజయ రూప్సింగ్, కాంగ్రెస్ పార్టీ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి దనసరి సీతక్క సలహాల మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు, కొత్తగూడ మండలానికి చెందిన టిఆర్ఎస్ పార్టీ నాయకులు బీరవెల్లి సతీష్ పార్టీ విది విధా నాలు నచ్చక టీపీసీసీ ఆర్గనై జింగ్ సెక్రటరీ చల్ల నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు,వీరికి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క కాంగ్రె స్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు,ఈ సందర్భంగా బీరవెల్లి సతీష్ మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ విధి విధానాలు నచ్చక విసిగి చెంది కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని అన్నారు,టిఆర్ఎస్ పార్టీలో మాయమాటలు తప్ప ఏ కష్టం వచ్చినా పట్టించుకునే నాయ కులు లేరని,టిఆర్ఎస్ పాలనలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని రాష్ట్రంలో అన్ని మండల కేంద్రాల్లో గ్రామాల్లో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలం గాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ప్రతి ఒక్కరు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి సోనియా గాంధీ ఋణం తెర్చుకునే బాధ్యత ప్రతి ఒక్క రిది అని సతీష్ అన్నరు, ప్రతి ఒక్కరూ కాంగ్రెస్ పార్టీ కొరకు సీతక్క గెలుపు దిశగా గెలిపే లక్ష్యంగా పనిచేయాలని సూ చించారు,కష్టం వచ్చిందంటే పిలుపునివ్వగానే వచ్చి పలకరించి ఆప్యాయత చూపించే నాయకురాలు ఒక సీతక్క మాత్రమే అన్నారు, సీతక్క ఎమ్మెల్యేగా మనకు ఉండడం నియోజకవర్గం చేసు కున్న అదృష్టం అని కొనియా డారు, ఈ కార్య క్రమంలో కొత్త గూడ సర్పంచ్ మల్లెల రణధీర్,కొత్తగూడ 1ఎంపీటీసీ హలవత్ సాలూకి సురేష్, ఎస్టీ సెల్ అధ్యక్షు లు బోడ ఈర్య,ఎస్సి సెల్ నాయకులు పసుల గట్టయ్య,సుంకరబోయిన మొగిలి, వల్లెపు రంజిత్, ఓబీసీ జిల్లా కార్యదర్శి నోముల ప్రశాంత్ యాదవ్, భూక్యా శంకర్, తేజవత్ దేశ్య, భూక్య రాజు, జాటోత్ బాలు, వీరన్న తదితరులు పాల్గొన్నా రు.



## అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గెలిపించండి..

- మహిళా అధ్యక్షురాలు కల తిరుపతి నాయక్

రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం/ నవంబర్ 22 (అక్షరం న్యూస్): మండల కేంద్రంలోని మహిళా అధ్యక్షురాలు కల తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మంత్రి కేటీఆర్ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యుడు ఉస్మాన్ , వార్డ్ సభ్యులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సిపిఎం ప్రచారహోరు.....కాంగ్రెస్, బిఆర్ఎస్ బేజారు

- భద్రాచలం పట్టణంలో సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్య విస్తృత ప్రచారం..

భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 22/ అక్షరం న్యూస్ : భద్రాచలం నియోజకవర్గం లో సిపిఎం అభ్యర్థి కామ్రేడ్ కారం పుల్లయ్య గెలుపు కోసం సిపిఎం శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్య భద్రాచలం పట్టణంలో డోర్ టు డోర్ వెళ్లి ఓటర్లను కలిసి తనకు సహకరించాలని, సిపిఎం కు ఓటు వేయాలని కోరుతున్నారు. పట్టణంలోని వ్యాపార వర్గాలను కలిసి తనను ఆశీర్వదించాలని అసెంబ్లీకి పంపించే విధంగా కృషి చేయాలని అభ్యర్థించారు. పుల్లయ్య ప్రచారానికి విశేషమైన ఆదరణ లభిస్తుంది. ఇప్పటికే అన్ని బూతులలోని ఓటర్లను రెండు పర్యాయాలు సిపిఎం కార్యకర్తలు కలిసి ప్రచారం నిర్వహించారు. పట్టణంలో మునుబోతుల చెరువు కాలనీలో పార్టీ పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన స్ట్రీట్ మీటింగ్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బండారు రవికుమార్ మాట్లాడుతూ భద్రాచలం అభివృద్ధికి కాంగ్రెస్ వారు గాని టిఆర్ఎస్ వారు గాని చేసింది ఏమిటో చెప్పాలని ప్రశ్నించారు. భద్రాచలం అభివృద్ధికి ఇసుమంత కూడా భాగస్వామ్యం లేని పార్టీలు నేడు ఓట్ల కోసం ప్రజల వద్దకు వస్తున్నారని ప్రజలు వారిని నిలదీయాలని అన్నారు. నియోజకవర్గంలో ఓట్లు అడిగే హక్కు సిపిఎం కు మాత్రమే ఉందని అన్నారు. గడిచిన 35 ఏండ్ల కాలంలో సిపిఎం ప్రజా ప్రతినిధులు చేసిన అభివృద్ధి తప్ప మరి ఏ పార్టీ అభివృద్ధికి కృషి చేయలేదని విమర్శించారు. సిపిఎం కృషి ఫలితంగా అనేక ఆవాస ప్రాంతాలు, కాలనీలు పట్టణంలో ఏర్పడ్డాయని ఆయన గుర్తు చేశారు. రానున్న కాలంలో భద్రాచలం సమస్యలు పరిష్కారం కావాలన్నా ప్రాంతం అభివృద్ధి చెందాలన్నా సిపిఎం అభ్యర్థి కారం పుల్లయ్యను అసెంబ్లీకి పంపించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉన్నదని అన్నారు. ఈ ప్రచార క్యాంపెయిన్లో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి, జిల్లా కమిటీ సభ్యులు బుక్యా రమేష్,ఎం రేణుక సున్నం గంగా పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు బి వెంకటరెడ్డి, బండారు శరత్ బాబు, పి సంతోష్ కుమార్, యన్. లీలావతి, పట్టణ కమిటీ సభ్యులు డి సీతాలక్ష్మి యు జ్యోతి లక్ష్మి కాంత్, ఏస్ . డి.ఫిరోజ్, జీవనజ్యోతి, కుంజ శ్రీనివాస్, కోరాడ శ్రీనివాస్, రత్నం, చేగుండి శ్రీనివాస్, సత్య, ఎస్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే పొదెం వీరయ్య విస్తృత ప్రచారం

- ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థన
- పెన్షనర్లకు అండగా ఉంటా
- వివిధ వర్గాల ప్రజలను కలిసి ఎన్నికల ప్రచారం
- కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అందరి సమస్యలు తీరుతాయి అన్న పొదెం వీరయ్య



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 22/ అక్షరం న్యూస్ : ఇంటింటికి ప్రచారంలో భాగంగా బుధవారం ఉదయం భద్రాచలం గవర్నమెంట్ హాస్పిటల్ సెంటర్లో ఉన్న తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం భవనంలో రిటైర్ అయిన ఉద్యోగులను భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్య కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా పెన్షనర్ల సమస్యలను రిటైర్డ్ ఉద్యోగులు ఎమ్మెల్యే ముందు ఉంచారు. ఈసారి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తప్పకుండా పెన్షనర్ల సమస్యను పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు. ప్రతి నెల ఒకటో తేదీనే పెన్షన్ అందేలా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ భద్రాచలం అధ్యక్షులు జి భూషణ్ రావు, కార్యదర్శి జి వెంకన్న, అసోసియేట్ ప్రెసిడెంట్ ఎంఏ ఖాదర్, అరకు మాజీ ఎమ్మెల్యే స్వామి, కాంగ్రెస్ టీపీసీసీ సభ్యులు బుడగం శ్రీనివాస్, కాంగ్రెస్ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా అధ్యక్షులు చింతిరాల రవికుమార్, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఒకే వ్యక్తి రెండు పెన్షన్లు పొందుతున్న వారికి విజ్ఞప్తి




భద్రాద్రి కొత్తగూడెం /భద్రాచలం /నవంబర్ 22/ అక్షరం న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగులలో ఒక వ్యక్తి సర్వీస్ పెన్షన్ ఫ్యామిలీ పెన్షన్ (రెండు పెన్షన్లు పొందుతున్న వారికి) పొందుతున్న వారిలో కొందరికి అక్టోబర్ నెలలో ఫ్యామిలీ పెన్షన్ కి ఐదు పర్సెంట్ అయ్యార్ ఫ్యామిలీ పెన్షన్ లో కలపబడలేదు అలాంటివారు ఎవరైనా ఉంటే ఆ పెన్షనరు వెంటనే ఫ్యామిలీ పెన్షన్ ఐడిని పొందుపరుచుతూ అయ్యారు అక్టోబర్ నెల యందు పెన్షన్ లో రాలేదని ధ్రువీకరించుకొని. అలా రానివారు వెంటనే ఫ్యామిలీ పెన్షన్ ఐడి నెంబర్ను తెలియపరుచుతూ భద్రాచలం ఎస్ టి ఓ కార్యాలయంలో సమర్పించినట్లయితే అక్టోబర్ నెల నుండిరావాల్సిన ఐ ఆర్ కలిపి వస్తుంది . గావున భద్రా చలం ఎస్ టి ఓ పరిధిలోని వారు ఎస్ టి ఓ భద్రా చలం వారికి లేదా భద్రా చలం ఆల్ పెన్స నర్స్ అసోసియేషన్ కార్యాలయము లోసమర్పించ వలసినదిగా కోరుతున్నాము ఈ కార్యక్రమంలో అధ్యక్షులు బందు వెంకటేశ్వరరావు ప్రధాన కార్యదర్శి కె ఎస్ ఎల్ వి ప్రసాద్. కోశాధికారి డి కృష్ణమూర్తి. గౌరవ అధ్యక్షులు వై మంగయ్య. ఉపాధ్యక్షులుఎస్ రాజబాబు . కార్యదర్శి టి శివ ప్రసాద్. ఉపాధ్యక్షులు సుబ్బయ్య చౌదరి. నాయకులు బి రాజు. నాలం సత్యనారాయణ. ఉపాధ్యక్షులు గోర్స మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మల్లెల లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో 175 వ బూత్ లో గడప గడప కు వెళ్లి ప్రచారం



భద్రాద్రి కొత్తగూడెం/ భద్రాచలం/ నవంబర్ 22/ అక్షరం న్యూస్ : భద్రాచలం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు విజయాన్ని కాంక్షిస్తూ భద్రాచలం డివిజన్ యూత్ అధ్యక్షుడు మల్లెల లోకేష్ కుమార్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణంలోని 175 వ బూత్ రాజుపేట కాలనీలో గడప గడప కు వెళ్లి ప్రచారం చేశారు , ఈ కార్యక్రమానికి ముఖ్య అధితిగా నక్కప్రసాద్ పాల్గొన్నారు. భద్రాచలం నియెజకవర్గ ప్రజలు కారు గుర్తుకు ఓటు వేసి భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ తెల్లం వెంకట్రావు ను గెలిపించి భద్రాచలం నియెజక వర్గ అభివృద్ధికి కృషి చేయాలనీ కోరారు. ఈ కార్యక్రమంలో యూత్ నాయకులు పంజా సునీల్ కాంత్,డిపో రమేష్,వెల్లెపు ప్రేమ్,బత్తుల శ్రీను,శ్రీకాంత్,175 బూత్ ఇన్చార్జిలు ఎంపీటీసీ జ్యోతి, క్రాంతి, సుజాత, వీరస్వామి, రమేష్, రేణుక, భాను, మమత,జ్యోతి ఆశ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు రైతు బాంధవుడు మంత్రి కేటీఆర్...

**కారు గుర్తుకు ఓటు వేసి మంత్రి కేటీఆర్ ను భారీ మెజారిటీతో గెలిపించండి..**



రాజన్న సిరిసిల్ల జిల్లా/ వీర్నపల్లి మండలం/ నవంబర్ 22 (అక్షరం న్యూస్ ):బాబాయ్ చెరువు తండా గ్రామంలో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని బీఆర్ఎస్ నాయకులు బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న రైతులకు రైతు బాంధవుడు మంత్రి కేటీఆర్ 24 గంటల కరెంటు వివిధ సంక్షేమ పథకాలు అందిస్తున్న మంత్రి కేటీఆర్ కు కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో రాములు, భరత్, మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పొన్నంకు ఓటమి తప్పదు!

- ఎన్నికల తరువాత తట్ట, బుట్ట సర్దుకోవాల్సిందే
- బిఆర్ఎస్ గౌడ జేఏసీ,అక్కన్నపేట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు రాజేశం



అక్కన్నపేట/సిద్దిపేట నవంబర్ 23 (అక్షరం న్యూస్)

హుస్నాబాద్ నియోజకవర్గ గౌడన్నలంతా నా వెంటే ఉన్నారని గౌడ కులస్తులను మభ్యపెడుతున్న పొన్నం ప్రభాకర్ మాటలు గౌడన్నలు నమ్మొద్దని, ఎన్నికల తర్వాత తట్ట బుట్ట సర్దుకొని కరీంనగర్ వెళ్లిపోతారని బీఆర్ఎస్ గౌడ జేఏసీ, అక్కన్నపేట సర్పంచుల ఫోరం అధ్యక్షుడు బొమ్మగాని రాజేశం అన్నారు. బుధవారం అక్కన్నపేట మండల కేంద్రంలో వందలాది మంది గౌడన్నలతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ ఎంపీగా ఉన్నప్పటి నుంచి మొదలు ఏనాడు కూడా హుస్నాబాద్ గౌడన్నల బాగోగులు చూడలేదని అలాంటి ప్రభాకర్ ఈనాడు గౌడన్నలు అంతా నా వల్లే అని చెప్పుకోవడం సిగ్గుచేటని అన్నారు. అసలు నువ్వు కాంగ్రెస్ నుంచి టికెట్ తెచ్చుకున్నావా లేదంటే గౌడ సంఘం నుంచి టికెట్ తెచ్చుకున్నావా అనేది చెప్పాలన్నారు. గౌడ కులం పేరుతో టికెట్ తెచ్చుకొని కులస్తులను మోసం చేస్తున్నావని ఆరోపించారు. కులం పేరుతో గౌడన్నల మధ్య చిచ్చుపెట్టి, పబ్బం గడుపుతున్నాడని, పొన్నం ప్రభాకర్ కు ఓటమి తప్పదని, తట్ట, బుట్ట సర్దుకొని కరీంనగర్ పారిపోతాడని అన్నారు. కాబట్టి గౌడ బాంధవులు ఓపికతో ఉండాలని, వర్గాలుగా ఏర్పడి గొడవలు పెట్టుకోవద్దని కోరారు.కార్యక్రమంలో బీఆర్ఎస్ గౌడ రాష్ట్ర మహిళా విభాగ చైర్మన్ పూదరి రాజేశ్వరి గౌడ్, హుస్నాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ గౌడ మహిళా అధ్యక్షురాలు బొమ్మగాని అనురాధ, కోహెడ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు జాగిరి కుమారస్వామి గౌడ్, గౌడ సంఘం కోహెడ అధ్యక్షులు పరశు రామ్ గౌడ్, చిగురుమామిడి బీఆర్ఎస్ గౌడ సంఘం అధ్యక్షులు చెప్యాలా శ్రీనివాస్, మల్లంపల్లి సర్పంచ్ మార్క తిరుపతి గౌడ్,ఎంపీటీసీ బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ బిజెపి నాయకుల దారేటు?



ఓదెల/. పెద్దపల్లి. నవంబర్ 22

(అక్షరం న్యూస్ ) ఓదెల మండల బిజెపి సీనియర్ నాయకులు కార్యకర్తలు తమ పార్టీ అభ్యర్థి ఇంతవరకు తమరిని కలిసి రావాలని ఒక మాట కూడా చెప్పకపోవడం కార్యకర్తలు సీనియర్ నాయకులు మనోభావాలు దెబ్బతిని అర్థం కాక బుధవారం

జీలకుంట గ్రామంలో పార్టీ కార్యాకర్తలు అందరు సమావేశం నిర్వహించుకున్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మొన్నటిదాకా బిజెపి అభ్యర్థి కోసం బలగం సినిమాలో కాకి కోసం ఎదురుచూసినట్టు చూసామని చివరికి నిమిషములు తెచ్చుకుని నామినేషన్ వేసిన కానుండి ఇప్పటివరకు తమకు సమాచారం కానీ తమను కలిసి రమ్మనడం కానీ ఏ ఒక్క కార్యకర్తకు ఫోన్ ద్వారా చెప్పడం గాని చేయకపోవడంతో మనోభావాలు దెబ్బతిని తాము ఏ పార్టీకి పోవాలో అర్థం కాక అయోమయ పరిస్థితిలో ఉన్నామని ఈ సందర్భంగా అందరం కలిసి ఒక నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఏ పార్టీకి వెళ్లకుండా కొన్ని రోజులు ప్రశాంత జీవితం గడుపుదామని ఆలోచన చేసుకోవడం జరిగిందని దీనికి అందరం ఏకగ్రీవ తీర్మానం చేసుకోవడం జరిగిందని అన్నారు ఇంతకుముందు భారతీయ జనతా పార్టీ ఏ కార్యక్రమానికి పిలిపించిన పాల్గొని నిస్వార్ధంగా ఎలాంటి పదవులు ఆశించకుండా అనేక ప్రలోభవాలు ఒత్తిడికి గురికాకుండా పార్టీ ఆదేశించిన అనేక కార్యక్రమాలు చేశాం కానీ ఇప్పుడు పరిస్థితులు నిరాశ చెందేలా చేస్తున్నారు ఎన్నికల సమీపిస్తున్న తరుణంలో పార్టీ నుండి ఎలాంటి సమాచారం లేదు మేము వాటిలో ఉన్నామా లేమా అనే అనుమానం మాకు కలుగుతుందని మా మనోభావాలు దెబ్బతిని కొన్ని రోజులు దూరంగా ఉండాలని ఏకగ్రీవ తీర్మానం చేసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ కార్యకర్తలు మాజీ ఓబీసీ మండల అధ్యక్షులు బూతు అధ్యక్షులు అగ్గి శ్రీనివాస్ బూతు అధ్యక్షులు వంగల సుమన్ రెడ్డి మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు వంగల భాస్కర్ రెడ్డి మాజీ బీజేవైఎం మాజీ జిల్లా కార్యదర్శి వంగల రాజిరెడ్డి మరియు గడ్డం శ్రీకాంత్ వంగల ప్రవీణ్ రెడ్డి వంగల శ్రీకాంత్ రెడ్డి కంకణాల శ్రీకాంత్ రెడ్డి మహిపాల్ రెడ్డి గుజ్జుల సాయి తేజ నిరంజన్ శ్రీధర్ రెడ్డి అగ్గి మనోజ్ రాజిరెడ్డి పి రాజు రెడ్డి సిద్ధార్థ కుమార్ రెడ్డి రఘురాం రెడ్డి రాజ లక్ష్మారెడ్డి తోపాటు సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు

# సతీష్ కుమార్ ని మూడోసారి గెలిపిద్దాం

- ఎన్నికల ప్రచారంలో జడ్పిటిసి శ్యామల



కోహెడ/సిద్దిపేట,నవంబర్ 22(అక్షరం న్యూస్)కోహెడ మండలంలోని శనిగరం గ్రామ పరిధి శంకర్ నగర్ లో జడ్పిటిసి సభ్యురాలు నాగరాజు శ్యామల మధుసూదన్ రావు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. హుస్నాబాద్ భారాస అభ్యర్థి ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను మూడోసారి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ ఇంటింటా తిరిగారు.హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధి జరుగుతుందన్నారు. పల్లె పల్లెకు సిసి రోడ్లు, ఇంటింటా తాగునీరు అందించిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో గ్రామాలు మరింత అభివృద్ధి చెందాలంటే కేవలం బారాస ప్రభుత్వం తోనే సాధ్యపడుతుందన్నారు. సంక్షేమ పథకాలు ఇంటింటికి అందించిన ఘనత భరోసా ప్రభుత్వానికే చెందుతుందన్నారు. రైతుబంధు, దళిత బంధు, బీసీ బందు తదితర ప్రభుత్వ పథకాలు దేశంలో ఎక్కడ అమలు కావడం లేదు అన్నారు. మన రాష్ట్రంలోని పథకాలను ఇతర రాష్ట్రాల వారు కాపీ కొడుతున్నారని తెలిపారు. ఎన్నికలప్పుడే వచ్చే నాయకులను నమ్మవద్దు అన్నారు. ఎమ్మెల్యే సతీష్ కుమార్ ను మరోసారి గెలిపించి ఆశీర్వదించాలని జడ్పిటిసి కోరారు.

# మాదిగల పూర్తి మద్దతు బిజెపి పార్టీకే..

- మా రిజర్వేషన్ పోరాటం ఏ కులానికి మతానికి వ్యేతిరేకం కాదు..
- ఈ ఎన్నకలలో మొట్ట మొదటి సారిగా దుబ్బాక కు వచ్చిన..
- దుబ్బాక ప్రజలు భారీ మెజారిటీతో రఘునందన్ గెలిపించండి..
- జనాభా ప్రకారం రిజర్వేషన్ కావాలని పోరాటం చేస్తున్నాం..
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ..



దుబ్బాక/సిద్దిపేట,నవంబర్ 22(అక్షరం న్యూస్ )

అసెంబ్లీ ఎన్నికలలో బాగంగా సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో బి జె పి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మాధవనేని రఘునందన్ రావు కు మద్దతుగా జాతీయ మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్తాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్టంలో బీజేపీ అభ్యర్థుల గెలుపు కోసం ప్రచారం చేయాలని నేను నిర్ణయం తీసుకున్న తరువాత మొదటి దుబ్బాకలో రఘునందన్ రావు తమ్ముడిని గెలిపించడానికి మొట్టమొదటి సారి ఇక్కడికి వచ్చినని తెలిపారు.రాష్టంలో మూడు పార్టీ పోటీ పడుతున్నాయి.గెలుపు మాత్రం న్యూట్రల్ ప్రజలు చేతులో ఉంటాది.న్యూట్రల్ ప్రజలే గెలుపు నిర్ణయం చేస్తారు.ఈ సారి న్యూట్రల్ ప్రజలు రఘునందన్ కు ఓటు వేయాలి.నేను న్యూట్రన్ ప్రజల మనిషిని అన్నారు.ఓ పార్టీలో చేరుతా అంటే నా మెడలో ఓ పార్టీ కండువా ఉంటే 25 యేండ్లు కిందట ఎంపీ పదవి వచ్చేదని నేనే పదవులు ఆశించే వ్యక్తిని కాదని తెలిపారు.నా పోరాటం బడుగు బలహీన వర్గాల కోసం జనాభా ప్రకారం రిజర్వేషన్ కావాలని పోరాటం చేస్తున్నని అన్నారు.మాలలకు నేను వ్యతిరేకం కాదని వారికి ఆపద వచ్చిందంటే అందరికంటే ముందు పోయేది నేనే అని అన్నారు.ఏ కులానికి రావాల్సిన ఫలాలు వారికీ అందుతున్నాయని ఎస్సీ కులాలకు ఫలితాలు ఫలాలు అందాలని ముందుగా పోరాటం చేసేది నేనేనని అన్నారు.డా"అంబేద్కర్ మహిళా రిజర్వేషన్ కోసం పోరాటం చేసిండు అప్పడే కేంద్రమంత్రికి రాజీనామా చేసిండు అప్పుడు కానీ పని 48 గంటల్లో మహిళా బిల్లు పాస్ చేసిన గాస్ట్ ఉన్న ప్రధాని మోదీ అని తెలిపారు.మాటలు చెప్పిన వాళ్లకు ఓటు వెయ్యద్దు పని చేసి వాళ్లకు పట్టాం కట్టండి కెసిఆర్ కు కాంగ్రెస్ వాళ్ళకు సామాజిక న్యాయం అంటే ఇష్టం ఉండదని హేదేవ చేశారు.బీజేపీకి దళిత మైనారిటిలకు వ్యతిరేకమని అసత్య ప్రచారం చేస్తున్నారు.గతంలో ఏ ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ బీసీల కోసం ఆలోచన చేయలేదు నేడు బీజేపీ రాష్ట్రపతి పదవి ఏ సామాజిక వర్గానికి ఇచ్చిందో గుర్తు చేసుకోవాలని అన్నారు.రఘునందన్ చేసిన సేవలు గుర్తుంచుకోని గెలిపించండని ప్రజలను కోరారు.నా పోరాటం ధర్మం న్యాయముంది కాబట్టి దేశ ప్రధాని నరేంద్ర మోదీ హైదరాబాద్ లో మొన్నాజరిగిన సభ కు వచ్చిండని తెలిపారు.ఆనాడు నేను చేసిన పోరాటం లో బాగంగా ఆ నాటి ముఖ్య మంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి ఆరోగ్య శ్రీ కార్డును ప్రవేశ పెట్టిండు.నా పోరాటం ద్వారా ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు రఘునందన్ ఓటు వేయాలని తెలిపారు.

ఆ నాడు తెలంగాణ ఉద్యమంలో సామాజిక స్పృహ తోటి కెసిఆర్ కు నిమ్మరసం ఇప్పిస్తే ముఖ్యమంత్రి అయ్యాక నన్ను రెండుసార్లు జైల్లో పెట్టిన కేసీఆర్ ను తమ ఓటు తో బుద్ది చెప్పాలని ఆయన అన్నారు.బీసీ ముఖ్యమంత్రి చేస్తానని బిజెపి చెబితే దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని మోసం చేసి రెండుసార్లు కెసిఆర్ ముఖ్యమంత్రి అయ్యాడు అలాంటి ద్రోహిని ఓడించాలని అన్నారు. నిజమైన బీసీ ఎస్టీ ఎస్సీలు బీసీని ముఖ్యమంత్రి చేసే బీజేపీ కి ఓటు వేయాలని కోరారు.అనంతరం ఎమ్మెల్యే రఘనందన్ రావు మాటలాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం మందకృష్ణ మాదిగ మూడు దశాబద్దాలు పోరాటం చేశారని తెలిపారు.సమాజంలో నెల్సన్ మండలేలాగా మందకృష్ణ పోరాటం చేస్తుండని ఆయన అన్నారు.ఈ ఎన్నికలు తరువాత బావ బావమరిదల పంచాయతి ఉంది ఇక్కడ బావ కండ్లులో ఆనంద చేయడం కోసం నామీద ఆలా మాట్లాడిండు చేశారు.ఈ ఎన్నికల్లో ప్రజలు నాకు ఓటు వేసి ఆశీర్వదించాలని కోరారు.2020 లో జరిగిన ఎన్నికల ఫలితమే ఈసారి మళ్ళీ రిపీట్ కానుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో బిజెపి పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఆకుల విజయ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అంబటి బలేష్ గౌడ్ అసెంబ్లీ కన్వీనర్ ఎస్ ఎన్ చారి మండల అధ్యక్షుడు అంబటి శివ ప్రసాద్ గౌడ్ మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు కిస్టమ్మ గారి సుభాష్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మచ్చ శ్రీనివాస్ జిల్లా దళిత మోర్చ కార్యవర్గ సభ్యులు మరాఠీ బాబు మున్సిపల్ టౌన్ దళిత మోర్చ అధ్యక్షుడు మోతుకుపల్లి బద్రి ఉపాధ్యక్షుడు బెల్లే సంజీవ్ బూతు ఇంచార్జి గడ్డం యాదగిరి దొమ్మట బాలరాజు తదితరులు పాల్గొన్నారు..

# కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో టిఆర్ఎస్ పార్టీ అవుట్

- తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి అమర్ నాథ్



కరీంనగర్ జిల్లా బ్యూరో,22 నవంబర్ (అక్షరం న్యూస్):

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో బి ఆర్ఎస్ నాయకులు ఎక్కడికిపోయినా ఏ గ్రామం వెళ్లిన ప్రజలు స్వచ్ఛందం గా వచ్చి అడ్డుకుంటున్నారని వారు ఎన్నికల్లో పెట్టినటు వంటి మేనిఫెస్టోలు, ప్రజలకిచ్చిన హామీలు అమలు పరచలేదని మీరు మళ్లీ ఏ గ్రామంలోకి వచ్చి మీ ముఖం చూపిస్తున్నారని ఈ గ్రామంలో మీరు చేసిన పనులవి మీరు గతంలో ఎన్నికల్లో ఇచ్చినటువంటి హామీలు ఏవి ఆ ఇచ్చినటువంటి హామీలు నెరవేర్చకుండామళ్లీ ఓట్లు వేయమని అడగడానికి కూడా సిగ్గు లేదని ప్రజలు ఛీకొడుతున్నారు గ్రామంలో ఉన్నటువంటి మహిళలు, ఎస్సీలు ,బీసీలు, మరియు అట్టడుగు వర్గాలు కూడా మూడెకరాల భూమి అయితే నేమి డబుల్ బెడ్రూం ఇల్లు అయితే నేమి ఇంటికో ఉద్యోగం అయితేనేమి రేషన్ కార్డులు అయితే నే మి రైతు రుణమాఫీ అయితేనేమి, మరియు భూకబ్జాలపై పలు అంశాల మీద గత పాలకులను నిలదీస్తూ గ్రామం నుండి తిప్పి పంపుతున్నారు 10 సంవత్సరాలు అధికారంలో ఉండి ప్రతిరోజు అభివృద్ధి చేస్తున్నామని చెప్పుకొని తిరిగి నటువంటి గత ప్రజా ప్రతినిధులు ఈరోజు గ్రామాలకు పోతే ప్రజలు తిరస్కరించి తిప్పి పంపుతున్నారంటే ఇంతకంటే సిగ్గుచేటు మరొకటి ఉండదని తెలంగాణ అంబేద్కర్ సంఘం కరీంనగర్ ఉమ్మడి జిల్లా అధ్యక్షులు కొత్త పెల్లి అమర్ నాథ్ అన్నారు ఇప్పటికైనా ప్రజాభి ప్రాయాన్ని గుర్తించి రేపటినుండి వారు ప్రచారాలు బందు చేసుకొని ఇంటిలో ఉంటే వారి గౌరవం కొంత కాపాడుకున్న వారు అవుతారని వారికి ఈ ఈరోజు చింతకుంట లో ప్రచారం చేస్తున్న సందర్భంగా కొత్తపల్లి అమర్ నాథ్ వారికిసూచనలు చేయడం జరిగింది.

# త్వరలో జరగబోయే ఎన్నికల దృష్ట్యా పోలీస్ బాలగాల కవాతు

జెండా ఊపి ప్రారంభించిన కరీంనగర్ రూరల్ ఏసిపీ టీ. కరుణాకర్ రావ్

చొప్పదండి సీఐ జీ. రవీందర్,తిమ్మాపుర్ సీఐ ఇంద్రశేనారెడ్డి,మానకొండూర్ సిఐ రాజ్ కుమార్ పాల్గొన్న పలువురు ఎస్సై లు



చొప్పదండి/ కరీంనగర్,నవంబర్ 22 (అక్షరం న్యూస్ )

కరీంనగర్ జిల్లా చొప్పదండి పట్టణంలో రాబోయే ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ఎన్నికలు సజావుగా శాంతియుత వాతావరణంలో జరగాలని చొప్పదండి నియోజకవర్గం ప్రజలకు పోలీస్ శాఖ తరపున భరోసా కల్పిస్తూ ఈరోజు ఉదయం కరీంనగర్ రూరల్ ఏసీపీ టీ. కరుణాకర్ రావ్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో చొప్పదండి సిఐ జీ. రవీందర్, తిమ్మాపూర్ సిఐ ఇంద్రశేనారెడ్డి, మానకొండూర్ సిఐ రాజ్ కుమార్, చొప్పదండి ఎస్సై పీ. ఉపేంద్రా చారి, రామడుగు ఎస్సై టీ. తిరుపతి, గంగాదర ఎస్సై అభిలాస్, ఏఆర్ ఎస్సై లు, బీఎస్ఎఫ్ ఎస్సై లు బలగాలు, కరీంనగర్ స్పెషల్ అసాల్ట్ టీములు మొత్తం 150 మందితో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.ఈ సందర్భంగా రూరల్ ఏ సీపీ మాట్లాడుతూ ప్రజలు ప్రలోభాలకు లొంగకుండా ఎవరికి భయపడకుండా స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలని ఎవరైనా ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినట్లయితే సి విజిల్ గాని లేదా పోలీసు వారికి గాని సమాచారం ఇవ్వాలని, ఎన్నికల సందర్భంగా ఎవరైనా చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించినారు, ముందస్తుగా బైండోవర్ చేయబడిన వారు ఇలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడకుండా జాగ్రత్తగా కోరినారు.



# సిరిసిల్ల "గల్ఫ్ కార్మికుల ఆత్మగౌరవ ఎన్నికల ర్యాలీ" లో గర్జించిన గల్ఫ్ కార్మిక కుటుంబా లు

రాజన్న సిరిసిల్ల నవంబర్ 22వ (అక్షరం న్యూస్)

గాంధీ విగ్రహం నుండ,ర్యాలీ వాసవి గార్డెన్స్ చేరుకుని ముగిసింది.ర్యాలీలో డా. ఆ డే స్ భ నూనెఅంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం కృష్ణ దొనికెని మాట్లాడుతూ కేసీఆర్ పాలనలో గల్ఫ్ కార్మికులకు కన్నీళ్ళే మిగిలాయని.. గల్ఫ్ దేశాల నుండి తమ సంస్థ ద్వార 500 డెడ్ బాడీలను పంపించి వారి కుటుంబాలకు 1 లక్ష రూపాయల నుండి 3 లక్షల 20వేల రూపాయాల ఆర్థికసాయం అందించిన కుటుంబాలు వందలాది మంది ఉన్నారని, ఇప్పటి వరకు బాధిత కుటుంబాలకు 50లక్షల పైగా ఆర్థిక సహాయం అందించి, కరోనా వేలాది మందిని గల్ఫ్ దేశాల నుండి స్వగ్రామాలకు చేర్చమని, గల్ఫ్ దేశాల్లో లక్ష సంతకాలు సేకరించి కేటీఆర్ కు అందజేసమని, అన్ని గల్ఫ్ ప్రభావిత జిల్లాల గుండా నిర్మల్ నుండి హైదరబాద్ వరకు పాదయాత్ర చేసి గల్ఫ్ బాధితుల కన్నీటిని ప్రభుత్వాలకు తెలిసేలా చేసినా కేసీఆర్ కు గల్ఫ్ కార్మికుల బాధలు తెలియలేదని చిన్నచూపు చూస్తూ తిడుతుంటే గల్ఫ్ కార్మికుడు ఎదురుతిరగక తప్పలేదని తెలిపారు.

గల్ఫ్ కార్మికుల సమస్యలను పాలకులకు పార్టీలకు మరియు ప్రపంచానికి తెలిసేలా కేటీఆర్ మీద టీవి రిమోట్ గుర్తు తో స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలిచామని, ఇప్పటికీ నాలుగు మండలాలు, 50 గ్రామాలు తిరిగి గల్ఫ్ కార్మికుల కుటుంబాలను కలసి ఐక్యత చూపించాలని కోరామని, టీవి రిమోట్ గుర్తుకు ఓటువేసెల కేసీఆర్ మరియు కేటీఆర్ గల్ఫ్ కార్మికులపై చిన్నచూపు నిర్లక్ష్యాన్ని అర్థమయ్యేలా వివరించి చెప్పడంలో విజయం సాధిస్తామని నమ్మకం ఉన్నామని తెలిపారు.సిరిసిల్ల టౌన్ లో తప్ప వీర్ణపల్లి మండలంతో సహా అన్నీ మండలాలలో రోడ్లు బాగలేవని, యువత ఉద్యోగాలు లేక ఆత్మహత్యలు చెసుకునే పరిస్థితి తీసుకువచ్చారని వారి కుటుంబం రైతు బంధు లాంటి పథకాలతో దోచుకోవడం దాచుకోవడానికి సరిపోయిందని తెలిపారు.

జిల్లేల మరియు చిప్పపల్లీ లాంటి మిడ్ మానేరు ప్రాజెక్ట్ కింద గ్రామాల్లో ఉన్న వారినుండి గల్ఫ్ వెళ్ళాట్లేదని గప్పాలు కోరుతున్న కేటీఆర్ కు దమ్ముంటే అవే గ్రామాలకు కలిసి వెళ్దామని ఎంతమంది గల్ఫ్ బాట పడుతున్నారో చూపిస్తామని సవాలు విసిరారు.గల్ఫ్ కార్మికుల సంక్షేమం పై నిర్లక్ష్యం వహించిన కేటీఆర్ కు తమ ఓట్లతో బుద్ధి చేపుతమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ బాధిత కుటుంబాలతో పాటు %+ఔాజ% సంస్థ ఉపాధ్యక్షులు వంశీ గౌడ్, తెలంగాణ గౌరవ సలహాదారులు దేవాన్న బీజిలి, జగిత్యాల జిల్లా అద్యక్షులు సత్యం గౌడ్ గొల్లపల్లి, కువైట్ శాఖ ప్రధాన సలహాదారుల జంగం చార్లీ, అర్మూర్ మండల అధ్యక్షులు వసంత్ రెడ్డి,అన్ని జిల్లాల కమిటీలు మరియు సిరిసిల్ల నియోజక వర్గ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గ ఏకగ్రీవ ఎన్నిక



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్22 (అక్షరం న్యూస్) లింగన్నపేట విశ్వ బ్రాహ్మణ సమిష్టి సంఘం నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా. ఎన్నుకున్నారు.అందులో అధ్యక్షుడిగా ఇందిరాల ఆంజనేయులుచారి,ఉపాధ్యక్షుడు దాసోజు శ్రీనివాస్ చారి,కోశాధికారి దురుసోజు నరసింహ చారి, ప్రధాన కార్యదర్శి గడిల శ్రీనివాస్ చారి,కార్యదర్శి రంజిత్ కుమార్,లను ఎన్నుకున్నరు

## కడియంను కలిసిన జనగామ. వ్యవసాయ మార్కెట్ పాలకవర్గం సభ్యులు



జనగామ జిల్లా/రఘువాథపల్లి,/( అక్షరం న్యూస్ ) నవంబర్ 22 :
జనగామ వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ ముసిపట్ల విజయ్ ఆధ్వర్యంలో మార్కెట్ డైరెక్టర్లతో కలిసి స్టేషన్ ఘనపూర్, జనగామనియోజక వర్గాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థులు కడియం శ్రీహరి, పల్ల రాజేశ్వర్ రెడ్డిలను బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా కడియం శ్రీహరికి పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో సన్మానించారు. ఈసందర్భంగా కడియం, రాజేశ్వర్ రెడ్డిలు మాట్లాడుతూ ఈఎన్నికల్లో తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. రైతు సంక్షేమం కోసం పాటుపడుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్ చేస్తున్న అభివృద్ధి పనులను రైతులకు ప్రజలకువివరించాలన్నారు నాణ్యమైన,విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వం బి ఆర్ఎస్అని వారన్నారు, ప్రభుత్వాన్ని ఆశీర్వదించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈకార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్లు నూనెముంతల యాకస్వామిగౌడ్, మాల్ల రాజు. శివరాత్రి రాజు, సేవెల్లి మధు, బాల మల్లేషం, గువ్వల రవి, నాయకులు ముసిపట్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## రంగంపేట గ్రామంలోని పాఠశాలలో ఫ్రెషర్స్ డే



రాజన్న సిరిసిల్ల జిల్లా /వీర్నపల్లి మండలం /నవంబర్ 22 (అక్షరం న్యూస్ ):రంగంపేట గ్రామంలో ని పాఠశాలో ఫ్రెషర్స్ డే కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులు రకరకాల పండ్ల వేషాలతో వాటి విశిష్టత వివరించారు. విద్యార్థులకు రోజు పనులు తినడం వలన కలిగే ఆరోగ్య ప్రయోజనాలను వివరించారు ఇలాంటి కార్యక్రమాలతో విద్యార్థిని విద్యార్థులకు ఆడుతూ పాడుతూ వివిధ విషయాలను నేర్చుకోవచ్చు ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మానస, జీవన్ ,దివ్య, రాణి ,సుజాత, రూప ,పేరెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## బీఎస్పీ జోరు ప్రచారం



గద్వాల్ జిల్లా/అయిజ మండలం/నవంబర్22/అక్షరం న్యూస్:-మండల పరిధిలో
అయిజ మండలంలో బీఎస్పీ జోరు ప్రచారం. అయిజ మండలంలో తూముకుంట, బింగిదొడ్డి, దేవబండ గ్రామాలలో అయిజ మండల ఇన్చార్జి వి ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో మండల నాయకులు గడపగడపకు ఏనుగు గుర్తుని పరిచయం చేస్తూ ఆర్ఎస్ ప్రసన్నకుమార్ గెలిపించాలని కోరారు. బీఎస్పీ పార్టీ అధికారంలోకి వస్తే ప్రజలకు ఉచిత విద్యా వైద్యం భూమిలేని నిరుపేదలకు మహిళ పేరు మీద ఒక ఎకరా భూమి ఇస్తారని తెలియజేశారు. గ్రామాలలో బీఎస్పీకి అద్భుతంగా స్పందన ఉందని ప్రేమ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖరు, పోచయ్య బీఎస్పీ మండల నాయకులు హనుమన్న,మాలిక్ భాష,రవి, ధను, శశివర్మ, బుడ్డన్న ఆనందరాజు మరియు ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం పాల్పడిన,నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారగార శిక్ష

- **6000 రూపాయల జరిమానా**

కరీంనగర్ /చిగురుమామిడి /నవంబర్ 21 (అక్షరం న్యూస్)
చిగురుమామిడి మండలం పీచుపల్లి గ్రామానికి చెందిన పీచు శేఖర్ రెడ్డి, (35) సం. అదే గ్రామానికి చెందిన వికలాంగురాలైన మైనర్ బాలికపై 06-02-2023 సోమవారంనాడు ఒంటరిగా ఉన్న సమయంలో అత్యాచారానికి పాల్పడ్డాడు. వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలన అనంతరం స్థానిక పోలీసులు చిగురుమామిడి పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. ఇట్టి కేసులో ముద్దాయి అయిన పీచు శేఖర్ రెడ్డిని కరీంనగర్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ కోర్టులో పలు మార్లు హాజరు పరచగా, కేసు వివరాలు పూర్తిగా పరిశీలించిన అనంతరం, ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ సెషన్స్ జడ్జి జస్టిస్ శ్రీ వాణి బుధవారం ముద్దాయిని, నేరస్థునిగా గుర్తించి 20 సంవత్సరాల కఠిన కారాగారా శిక్షతో పాటు ఆరు వేల (6000) రూపాయల జరిమానా విధిస్తూ తీర్పునిచ్చారు.ఈ కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషి చేసినందుకుగాను, ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్, ఇన్స్పెక్టర్ పర్ష రమేష్, వి వెంకటేశ్వర్లు, డిప్యూటీ డైరెక్టర్ ప్రాసిక్యూషన్, బి రాజేష్ ఎస్.ఐ చిగురుమామిడి పోలీస్ స్టేషన్, హెడ్ కానిస్టేబుల్స్, డి శ్రీనివాస్, డి సతీష్ కుమార్ రెడ్డి లను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మొహంతి ప్రత్యేకంగా అభినందించారు.

## రోడ్డు ప్రమాదం వ్యక్తి మృతి



రాజన్న సిరిసిల్ల/గంభీరావుపేట/నవంబర్ 22 (అక్షరం న్యూస్) గంభీరావుపేటమండలం జగదాంబ తండాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ఎదురుగా వస్తున్న డీసీఎం ఢీకొని పింటూ సింగ్ అనే వ్యక్తి మృతి చెందాడు వివరాల్లోకెళ్తే గంభీరావుపేట నుండి పెద్దమ్మ వైపు వెళ్తున్న %ూ 23+% 0566 హీరో బైక్ మీద రాజస్థాన్ కి చెందిన ముగ్గురు వ్యక్తులు ఒకే బైక్ పైన వెళ్తుండగా ఎదురుగా వస్తున్న %ూ 2ఖజ% 7281 నంబర్ గల డీసీఎం స్పీడ్ గ వస్తూ బైకు నడుపుతున్న పింటూ సింగ్ కు ఢీకొనగా అక్కడికక్కడే మృతిచెందదు,మిగతా ఇద్దరికీ చిన్నపాటి గాయాలయ్యాఇ రాజస్థాన్ రాష్ట్రం వారు వ్యాపారం కోసం వేములవాడ లో ఉంటున్నట్టు సమాచారం మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు ప్రమాద స్థలానికి పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునమని, ఎస్సై మహేష్ ఓ ప్రకటనలో తెలిపారు.

## పోస్టల్ బ్యాలెట్‌తో హోమ్ పోలింగ్

### గాంధీనగర్ లో హోమ్ పోలింగ్ ప్రారంభం



హనుమకొండ/భీమదేవరపల్లి/నవంబర్ 22 (అక్షరం న్యూస్):
హోమ్ పోలింగ్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని గాంధీనగర్ గ్రామంలో ఎన్నికల అధికారులు హోమ్ పోలింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రొసీడింగ్ అధికారి స్నేహ ఆధ్వర్యంలో 98 ఏళ్ల వృద్ధుడికి ఇంటి వద్దె పోస్టల్ బ్యాలెట్ లో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. మండల వ్యాప్తంగా 29 మందికి ఈ అవకాశం రాగా, 25 మంది మాత్రమే ఓటు వేసినట్లు తెలిపారు. వంగర ఎస్సై వెంకటేశ్వర్లు, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ లో చేరిన చొప్పదండి వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి-చందు



**చొప్పదండి /కరీంనగర్,నవంబర్ 22 (అక్షరం న్యూస్ )**

కరీంనగర్ జిల్లా చొప్పదండి మండల ప్రజాపరిషత్ వైస్ ఎంపీపీ మునిగాల విజయలక్ష్మి -చందు లు బుధవారం రోజున చొప్పదండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మునిగాల విజయలక్ష్మి - చందు లు మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీలో 2001 నుంచి 2018 వరకు క్రియాశీలక రాజకీయ నాయకుడిగా పనిచేసిన అనుభవం తో పాటు2014 మంచి నేటి వరకు రెండుసార్లు చొప్పదండి మండల పరిషత్ ఉపాధ్యక్షులుగా, నాలుగు మాసాలు చొప్పదండి ఇన్చార్జి ఎంపీపీగా చేసిన అనుభవం మరో ప్రక్క నియోజకవర్గంలోని పలు కుల సంఘాలతో ప్రజలతో అనునిత్యం ఆప్తునిగా మెదులుతూ రాజకీయ విలువలతో కొనసాగుతున్న నేపథ్యంలోనే తనను, తన అనుభవాన్ని గుర్తించి తన సేవలు కాంగ్రెస్ పార్టీకి అభ్యర్థి గెలుపుకు అవసరమని భావించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ చొప్పదండి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేడిపల్లి సత్యం పలుసార్లు పార్టీలోకి రావాల్సిందిగా కోరడంతో బుధవారం రోజున మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరటం జరిగిందని తెలిపారు.తనకు ఇంతవరకు తన రాజకీయ ప్రస్థానానికి సహకరించిన తమ్ముళ్లు అన్నలు, మేధావులు,బంధువులు,ఆప్తులు,నన్ను మరింత ప్రోత్సహించాలని కోరుతున్నాను అని అన్నారు.అలాగే తనను రెండుసార్లు ఎంపీటీసీగా గెలిపించిన భూపాలపట్నం గ్రామ ప్రజలకు పేరుపేరునా రుణపడి ఉంటానని, ఇక ముందు కూడా నా గ్రామ ప్రజలలో ఒకడిగా ఉంటూ వారి సేవలోనే ముందుకు సాగుతాను అని అన్నారు.

## ప్రచారంలో జోరు పెంచిన సురేష్ యాదవ్..

- **చంద్రుగొండలో ఇంటింట ప్రచారం షురూ..**
- **ప్రజలు నాకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా..!**
- **ప్రజల పక్షాన నిలబడ్డ నన్ను ఆశీర్వదించండి..**
- **లబ్బర్ స్టాంపు గుర్తుతో మీ ముందుకు వస్తున్న..**
- **ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ యాదవ్..**



వరంగల్, నెక్కొండ, నవంబర్ 22,అక్షరం న్యూస్:
నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సురేష్ యాదవ్ అన్న బుధవారం రోజు చంద్రుగొండ గ్రామంలో ప్రచారం జోరు పెంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావంతులు మేధావులు వివిధ ప్రజాసంఘాల నాయకులు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందుకు తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలంగాణ ఏర్పడిన కూడా అణిచివేతకు గురవుతూ ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలలో గాని లబ్ధి చేకూరలేదని అన్యాయమే జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాచరిక పాలనను దొరపాలనను తరిమికొట్టే విధంగా స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల పక్షాన నిలబడ్డ నన్ను ఆశీర్వదించాలన్నారు.నన్ను ఎన్నికలలో గెలిపించినట్లయితే నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో గొంతెత్తి ప్రభుత్వాలను నిలదీస్తానన్నారు.ఎలాంటి పార్టీలకు వెళ్లకుండా మద్యం డబ్బు ఖర్చు పెట్టకుండా చదువుకున్న విద్యావంతుడుగా నేను మీ ముందుకు వచ్చాను ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో ప్రజల పక్షాన గలాన్నివిప్పుతానన్నారు.

## ఖమ్మం జిల్లా లో పది అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలి...

- **తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలప్రచార కమిటీ, స్ట్రాటజీ కమిటీ నెంబర్...**
- **టీపీసీసీ అధికార ప్రతినిధి...డాక్టర్ లోకేష్ యాదవ్**



ఖమ్మం/ వైరా నవంబర్ 22 (అక్షరంన్యూస్
ఉమ్మడి ఖమ్మం జిల్లా లో పది అసెంబ్లీ స్థానాల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ... ఖమ్మం నియోజకవర్గంలో నిర్వహించిన యాదవ కురుమ ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తున్న..టిపిసిసి అధికార ప్రతినిధి, తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచార కమిటీ మరియు స్ట్రాటజీ కమిటీ మెంబర్ డాక్టర్ లోకేష్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీ కూడా యాదవ కులముల వస్తావా తేలేదని, కాంగ్రెస్ పార్టీ మాత్రమే యాదవ కురుమలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నామని, యాదవ కురుమల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం నా వంతు పూర్తిగా బాధ్యత వహించి కృషి చేస్తానని లోకేష్ యాదవ్ అన్నారు. ఖమ్మం ఎస్సార్ కన్వెన్షన్ హాల్ నందు టిపిసిసినెంబర్ పుచ్చకాయల వీరభద్రం అఖిల భారత యాదవ్, మహాసభ నాయకులు మచ్చ శ్రీనివాస్, గంగదేవుల లోకేష్, వాగదాన్ని పుల్లారావు, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎస్పీ రాజయ్య గౌడ్



ఓదెల/పెద్దపల్లి,నవంబర్ 22(అక్షరం న్యూస్ )
ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నేత ఎస్ పి రాజయ్య గౌడ్ ని కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసిన పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్, ప్రకటించారు ఈ సందర్భంగా ఎస్ పి రాజయ్య గౌడ్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ... గత 28 సంవత్సరాలుగా ఎన్ ఎస్ యు ఐ. యూత్ కాంగ్రెస్. విభాగం లో పనిచేసిన నా శ్రమను పట్టుదలను జిల్లా నాయకత్వం గుర్తించి ఈ బాధ్యతను అప్పగించడం చాలా సంతోషంగా ఉందని జిల్లా శాఖ తన మీద ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈనెల 30న జరగబోయే ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థి విజయ రమణారావు గెలుపు కోసం సహకారం అందిస్తానని ప్రతి కార్యకర్త కు అందుబాటులో ఉండి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తానని. కాంగ్రెస్ పార్టీ పటిష్ట పరచడానికి కృషి నా వంతు తప్పకుండా అన్ని సహాయ సహకారాలు అందిస్తారని అన్నారు పార్టీ సిద్ధాంతాలు. ఆదేశాలు. ఆశయాలకు. అనుకూలంగా పని చేయగలను. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఇంటింటికి వెళ్లి వివరించగలను కేంద్ర లో. రాష్ట్రంలో. కాంగ్రెస్ పార్టీ విజయం కోసం కృషి చేయగలను నాకు అప్పజెప్పిన బాధ్యతలు సంపూర్ణంగా నిర్వహిస్తాను పార్టీ అభివృద్ధి కోసం నా సహాయ శక్తుల కృషి చేస్తాను. పార్టీ కష్ట కాలము నుంచి పార్టీ కి వెన్నంటి ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాను. నన్ను గుర్తించి ఈ పదవి ఇచ్చిన నాయకులకు. ఏఐసీసీ కార్యదర్శి శ్రీ దుద్దిల్ల శ్రీధర్ బాబు కి. టి పి సి సి ఉపాధ్యక్షులు విజయ రమణారావు( విజ్జన్న) కి. ఐ ఎన్ టి యు సి రెండు తెలుగు రాష్ట్రాల ఉపాధ్యక్షులు గుమ్మడి కుమారస్వామి కి. కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ కి. టీపిసిసి ప్రచార కార్యదర్శి భూషణ వేణి రమేష్ గౌడ్ కి. హృదయపూర్వక కృతజ్ఞతలు అన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం



కామారెడ్డి జిల్లా/ఎల్లారెడ్డి/నవంబర్ 22/అక్షరం న్యూస్:ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధి లోని12వ వార్డులో బుధవారం బిఆర్ఎస్ నాయకులు ఇంటింటికీ వెళ్లిఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు.వార్డులోని ప్రతి ఇం టికివెళ్లి బిఆర్ఎస్ ప్రభుత్వంప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరించారు బిఆర్ఎ స్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి వచ్చిన వెంటనే తెల్ల రేషన్ కార్డు కలిగి ఉన్న ప్రతి మహిళకు 3000 రూపాయల సౌభాగ్య లక్ష్మి పెన్షన్ అందుతుందని 400 రూపాయ లకే గ్యాస్ సిలిండర్ లభిస్తుందని తెలిపా రు ప్రస్తుతం అందుతున్న ఒంటరి మహిళ ఆసరా దివ్యాంగుల పెన్షన్లు పెరుగుతాయ ని వారికి సూచించారు ఎల్లారెడ్డి పట్టణం లో ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని మరొకసారి తమ విలువైన ఓటును కారు గుర్తుకువేసి బీ ఆర్ ఎస్ అభ్యర్థి జాజాల సురేందర్ ను భారీ మెజారిటీతో గెలిపించా లని కోరారు ఈ ప్రచార కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సలర్లు పద్మశ్రీకాంత్ నీలకంఠం భూమ్ గారి రాము,అల్లంశ్రీను నునుగొండ శ్రీనివాస్,సొసైటీ వైస్ ఛైర్మెన్ ప్రశాంత్ గౌడ్ ప్యాలాల రాములు,తిరుపతి,పోచయ్య సుభాష్ అప్పా, తదితరులు బీఆర్ ఎస్ నా యకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రచారంలో జోరు పెంచిన సురేష్ యాదవ్..

- చంద్రుగొండలో ఇంటింట ప్రచారం షురూ..
- ప్రజలు నాకు అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తా..!
- ప్రజల పక్షాన నిలబడ్డ నన్ను ఆశీర్వదించండి..
- ఇండిపెండెంట్ అభ్యర్థి సురేష్ యాదవ్..





వరంగల్, నెక్కొండ, నవంబర్ 22,అక్షరం న్యూస్:

నర్సంపేట నియోజకవర్గం నుండి ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన సురేష్ యాదవ్ అన్న బుధవారం రోజు చంద్రుగొండ గ్రామంలో ప్రచారం జోరు పెంచి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యావంతులు మేధావులు వివిధ ప్రజాసంఘాల నాయకులు ఒక్కసారి ఆలోచించి ఓటు వేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడక ముందుకు తెలంగాణలో ఎలాంటి అభివృద్ధి జరగలేదని తెలంగాణ ఏర్పడిన కూడా అణిచివేతకు గురవుతూ ప్రజలు నాన్న ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలలో గాని లబ్ధి చేకూరలేదని అన్యాయమే జరుగుతుందన్నారు. ఇప్పటికైనా రాచరిక పాలనను దొరపాలనను తరిమికొట్టే విధంగా స్వతంత్ర అభ్యర్థిగా ప్రజల పక్షాన నిలబడ్డ నన్ను ఆశీర్వదించాలన్నారు.నన్ను ఎన్నికలలో గెలిపించినట్లయితే నర్సంపేట నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. ప్రజల సమస్యలను అసెంబ్లీలో గొంతెత్తి ప్రభుత్వాలను నిలదీస్తానన్నారు.ఎలాంటి పార్టీలకు వెళ్లకుండా మద్యం డబ్బు ఖర్చు పెట్టకుండా చదువుకున్న విద్యావంతుడుగా నేను మీ ముందుకు వచ్చాను ప్రతి సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి అసెంబ్లీలో ప్రజల పక్షాన గలాన్నివిప్పుతానన్నారు.

## కార్తీక్ కి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేసిన ఖమ్మం జిల్లా ఏఈవోల యూనియన్



**ఖమ్మం/ తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)**

వ్యవసాయ శాఖ లో ఔట్సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్న కార్తీక్ అనారోగ్య తో మృతి చెందారు. బుధవారం కార్తీక్ దశదిన కర్మకు కల్లూరు లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఏఈఓస్ ఫోరం జిల్లా అధ్యక్షులు షేక్ నాగుల్ మీరా, టీఎన్జీవోస్ కల్లూరు యూనిట్ అధ్యక్షులు సవర్జన్ పాల్, యూనిట్ సెక్రెటరీ నరేష్ హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగానివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఏఈ ఓ ల ఖమ్మం జిల్లా యూనియన్ ఆధ్వర్యంలోకార్తీక్ కుటుంబానికి 71వేల రూపాయలు వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓల యూనియన్ బాధ్యులు దీపక్ రెడ్డి, నాగేశ్వరావు, సైదులు, వెంకట నరసయ్య, హుస్సేన్, నాగరాజు, బిటిఎం కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను కడుపులో పెట్టుకోని కాపాడుతుంది సీఎం కేసీఆర్

- దొంగ మొక్కులు మొక్కుతున్న కాంగ్రెస్ పార్టీని నమ్మావద్దు.
- మనకు మంచి చేసిన సిఎం కేసీఆర్ కి అండగా నిలువాలి.
- పని చేసే ప్రభుత్వాన్ని ఆశీర్వాదించండి.
- కారు గుర్తుకు ఓటు వేసి దీవించండి.
- రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్.



గోదావరిఖని ప్రతినిధి/పెద్దపల్లి/నవంబర్ 22/అక్షరం న్యూస్:

రైతులను కడుపులో పెట్టుకిని కాపాడుతుంది సిఎం కేసీఆర్.కాంగ్రెస్ పార్టీ మాటాలు నమ్మితే మన బతుకులు అగం అయుతాయని దొంగ మ్నెక్కులు మెక్కుతూ దొంగ మాటాలు చెబుతున్న కాంగ్రెస్ పార్టీ మాటాలు నమ్మవద్దని మనకు మంచి చేసిన కేసీఆర్ కి అండగా ఉండాలని కారు గుర్తు కు ఓటు వేసి గెలిపించాలని రామగుండం ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.బుధవారం సాయంత్రం పాలకుర్తి మండలం గుంటూరుపల్లి, ఎలకలపల్లి గ్రామంలో ఎన్నికల ప్రచార చేపట్టారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణరాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదల సంక్షేమం కోసం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తూ పేదల పాలిట దేవుడిగా నిలిచారని అన్నారు. ఎన్నికలు రాగానే దొంగ మ్నెక్కులు మ్నెక్కుతూ లేని పోని వాగ్ధానాలు చేస్తూ ప్రజలను మోసం చేసేమాటలు చెబుతున్నా కాంగ్రెస్ పార్టీని నమ్మితే మన జీవితాల బుగ్గిపాలవుతాయని,తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చావు నోట్లో తల పెట్టి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించి సంక్షేమ అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా మన రాష్ట్రాన్ని నిలిపిన కెసిఆర్ కి బీఆర్ఎస్ పార్టీకి మద్దతుగా నిలవాలని ఆయన కోరారు.55 ఏళ్లకాంగ్రెస్ పరిపాలన మూలంగానే ప్రజలకు కష్టాలు వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్,బిజెపి నాయకులు ప్రజలను మోసం చేయడానికి మభ్య పెట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.ఆయా పార్టీల కుళ్లు కుతంత్రాలను ప్రజలు తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు కేసీఆర్ గొప్ప ఆలోచనలతోనే రాష్ట్రంలోని అన్ని వర్గాలు సంక్షేమ బాటలో ముందుకుసాగుతున్నాయని అన్నారు.నాపై నమ్మకంతో నన్ను గెలిపించిన నా రామగుండం ప్రజానీకం ఆరోగ్యం కోసం జిల్లాలో ఏర్పాటు కావలసిన మెడికల్ కళాశాలను రామగుండంలో ఏర్పాటు అయ్యేలా కృషి చేశానని అన్నారు.అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య పరిక్షలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు.రామగుండం నియోజకవర్గంలోని ప్రతి ఆడపడుచు ఆరోగ్యంగా ఉండాలని అందుకు అనుగుణంగానే ప్రతి ఆరు నెలల కు ఒకసారి స్థానిక ప్రభుత్వాసుపత్రికి వెళ్లి వైద్య పరీక్షలు చేయించుకోవాలని ఆయన కోరారు.కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ప్రజలంతా అరిగోసపడ్డారని, వారిని నమ్మితే గోసపడుతామని మోసపోతాం అని అన్నారు.

తెలంగాణ రాష్ట్రంలోని ప్రజలను కంటికి రెప్పలా కాపాడుతూ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందిస్తున్నా సీఎం కేసీఆర్ కి ప్రజలందరూ అండగా ఉండాలని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ రూపొందించిన బీఆర్ఎస్ పార్టీ మేనిఫెస్టో సకల జనుల సంక్షేమయోగ్యంగా ఉందని,ఎమ్మెల్యే, రామగుండం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు.ఈ మేనిఫెస్టోలో గత పథకాల కొనసాగింపుతో పాటు,వాటికి మరింత ఆర్థిక లబ్ధిని చేకూర్చుతూ కొత్త పథకాలను ప్రవేశపెట్టారన్నా రు.గత ప్రభుత్వాల హయాంలో రూ.200 ఉన్న 'ఆసరా పెన్షన్' ను కెసిఆర్ రూ.2,016కు పెంచడం జరిగిందని, తిరిగి అధికారంలోకి రాగానే దశల వారీగా రూ.5,016కు పెంచుతామని అన్నారు.అలాగే దివ్యాంగుల పెన్షన్ ఇటీవలే రూ.4,016కు పెంచడం జరిగిందని,నూతన ప్రభుత్వ హయాంలో 6 వేలకు పెంచుతామన్నారు.పంట పెట్టుబడి సాయం 'రైతు బంధు' ప్రవేశపెట్టింది కేసీఆర్ రేనని ప్రస్తుతం 10వేల రూపాయలు ఉన్న రైతుబంధును దశలవారీగా 16 వేలకు పెంచుతామన్నారు.రాష్ట్రంలోని ఏ పేద కుటుంబం ఆకలికి అలమటించకూడదని, రేషన్ బియ్యంపై ఉన్న పరిమితిని ఎత్తివేసి ప్రతి వ్యక్తికి ఆరు కిలోల బియ్యాన్ని అందజేయడం జరుగుతోందని, రేషన్ షాపుల ద్వారా సరఫరా అవుతున్న బియ్యం తినడానికి ఇబ్బందికరంగా ఉందని కొన్ని వర్గాలనుంచి వస్తున్న విజ్ఞప్తి మేరకు 'అన్నపూర్ణ' పథకం ద్వారా రేషన్ కార్డుపై అందరికీ సన్న బియ్యం సరఫరా చేస్తామన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇబ్బడి ముబ్బడిగా పెంచిన గ్యాస్ సిలిండర్ ధర ప్రస్తుతం వెయ్యి రూపాయలకు చేరుకుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని అర్హులైన కుటుంబాలకు 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ను అందజేస్తామన్నారు. తెల్ల రేషన్ కార్డు కలిగిన 93 లక్షల కుటుంబాలకు 'కేసీఆర్ బీమా-ప్రతి ఇంటికి ధీమా' పథకం కింద 5లక్షల రూపాయల ఉచిత భీమా సౌకర్యం కల్పిస్తామన్నారు. అర్హులైన పేద కుటుంబాల మహిళలకు 'సౌభాగ్య లక్ష్మి' పథకం కింద నెలకు 3వేల రూపాయల జీవన భృతి అందజేస్తామన్నారు. సొంత ఇంటి జాగాలేని పేదలకు ఇండ్ల స్థలాలను సమకూరుస్తామన్నారు. 5లక్షల రూపాయలుగా ఉన్న ఆరోగ్యశ్రీ గరిష్ట పరిమితిని 'కెసిఆర్ ఆరోగ్య రక్ష' పేరుతో 15 లక్షలకు పెంచుతామన్నారు. అర్హులైన జర్నలిస్టులకు గ్యాస్ సిలిండర్, ఆరోగ్య రక్ష పథకాన్ని వర్తింపజేస్తామన్నారు. నిర్ణయం తీసుకుంటుందన్నారు ఈ ప్రాంతంలో రూ.500 కోట్లతో మెడికల్ కళాశాల, రూ.30 కోట్లతో ఐటీ పార్క్, ఇండస్ట్రియల్ పార్క్, రూ.26 కోట్లతో సీనియర్ సివిల్ జడ్జ్ కోర్టుల సముదాయం,సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం, దాదాపు ఆరు దశాబ్దాలుగా పెండింగ్ లో ఉన్న పెద్దంపేట, రాయదండి గ్రామ రైతులకు ఖుర్జ్ కమ్మి భూములకు పట్టాలు, యైటింక్లైన్ కాలనీ-పోతన కాలనీ మధ్య బ్రిడ్జి, కుందన పల్లి వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జి,చౌరస్తాల సుందరీకరణ వంటి ఎన్నో అభివృద్ధి పనులను తన హయాంలో చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ పసూల నాగలక్ష్మి,బీ.ఆర్.ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి,గోపు అయులయ్య యాదవ్, ఇంజపురి పులిందర్,పల్లే శ్రీనివాస్ యాదవ్, చిలుముల నాగరాజు,రాగం శ్రీనివాస్,నర్సింగ్, చంద్రయ్య, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ప్రిసైడింగ్ అధికారులు బాధ్యతగా వ్యవహరించాలి

- ఈవీఎంలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి .
- అచ్చంపేట నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్.

నాగర్ కర్నూల్ నవంబర్ 22(అక్షరం న్యూస్)

ఎన్నికలు సమర్థవంతంగా నిర్వహించాల్సిన బాధ్యత ప్రిసైడింగ్ అధికారుల (పీఓల)దేనని అచ్చంపేట కొల్లాపూర్ నియోజకవర్గాల ఎన్నికల సాధారణ పరిశీలకులు సతీష్ కుమార్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో అచ్చంపేట నియోజకవర్గానికి కేటాయించబడిన ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నిర్వహిస్తున్న రెండోవ విడత శిక్షణ తరగతులను ఆయన సందర్శించారు.

పోలింగ్‌కు ఒకరోజు ముందు, పోలింగ్ రోజు ఎన్నికల సిబ్బంది చేయాల్సిన పనులను ఆయన అడిగి తెలుసుకున్నారు.ఉపాధ్యాయులు పూర్తి అవగాహనతో ఎన్నికల విధులను నిర్వహించగలరని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ఎన్నికలకు సంబంధించి ప్రతి విషయాన్ని తెలియజేసే హ్యాండ్ బుక్‌లను తప్పనిసరిగా సరిచూసుకోవాలన్నారు.

పీఓలు, ఏపీఓలు, పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి తీసుకువెళ్లే ఎన్నికల సామాగ్రిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి వెళ్లాల్సి ఉంటుందన్నారు. ఈనెల 29వ తేదీన వారికి కేటాయించిన నియోజకవర్గ డిస్ట్రిబ్యూషన్ సెంటర్లకు చేరుకొని రిపోర్ట్ చేయాలని సూచించారు.

పివో, ఏపీఓలు ఈవీఎంలపై పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు.ఏదైనా సందేహాలు ఉంటే సంబంధిత సెక్టర్ అధికారిని సంప్రదించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో ఎన్నికల సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ కోసం ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ సందర్శించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట రిటర్నింగ్ అధికారి గోపిరామ్, ఎన్నికల శిక్షణ నోడల్ అధికారి నర్సింగ్ రావు, పదరా తాహసిల్దార్ తబిత, తహసీల్దార్ బల్మూర్ సలీముద్దీన్, మాస్టర్ ట్రైనర్ చంద్రశేఖర్, శ్రీకాంత్, రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు.

# హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు పర్యవేక్షించుకోవాలి

**జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ పి ఉదయ్ కుమార్.**

నాగర్ కర్నూల్ నవంబర్ 22(అక్షరం న్యూస్)

నాగర్ కర్నూల్ జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో మంగళవారం నుండే హెూమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పోలింగ్ ప్రక్రియను రాజకీయ పార్టీల ప్రతినిధులు పరిశీలించుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ఉదయ్ కుమార్ అన్నారు.బుధవారం నాగర్ కర్నూల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో హెూం ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ నిర్వహణపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.

జిల్లాలో జరిగే హెూం ఓటింగ్, పోస్టల్ ఓటింగ్ కు సంబంధించిన పూర్తి ప్రక్రియను, ఓటింగ్ అంశాలను రాజకీయ పార్టీలకు ముందస్తుగానే తెలియజేయడం జరిగిందని తెలిపారు.జిల్లాలోని మూడు నియోజకవర్గాల పరిధిలో పోలింగ్ ప్రక్రియ ప్రారంభం అయ్యిందని, పోస్టల్ బ్యాలెట్ హెూమ్ ఓటింగ్ పోలింగ్ ప్రక్రియను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, రాజకీయ పార్టీల అభ్యర్థుల ప్రతినిధులు కూడా పోలింగ్ ప్రక్రియను పరిశీలించుకోవచ్చని ఆయన సూచించారు.



నాగర్ కర్నూల్ కలెక్టరేట్ తో పాటు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియను నిర్వహిస్తున్నామని ఓటింగ్ ప్రక్రియను పోలీస్ భద్రతతో, పూర్తిగా వీడియో కవరేజ్ చేస్తున్నట్లు తెలిపారు.హెూమ్ ఓటింగ్ తో పాటు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియను కూడా రాజకీయ పార్టీలు తమ ఏజెంట్లను నిర్వహించి పోలింగ్ ప్రక్రియను పరిశీలించుకోవచ్చని సూచించారు.రాజకీయ పార్టీల ప్రతినిధులు కొల్లాపూర్ నియోజకవర్గం ఎన్నికల్లో పోటీ ఉన్న శిరీష బర్రెలక్క కుటుంబ సభ్యులపై జరిగిన దాడి ఘటనను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు.జరిగిన ఘటనను ఆధారం చేసుకుని శిరీష కు భద్రతను కల్పిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.జిల్లా ఎస్పీకి ఆదేశాలు జారీ చేసినట్లు కలెక్టర్ వారికి తెలిపారు.ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా రాజకీయ పార్టీల అభ్యర్థులు ప్రతినిధులు జిల్లా ఎన్నికల యంత్రాంగానికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఎన్నికల సెక్షన్ తహసిల్దార్ జాకీర్ అలీ, వివిధ రాజకీయ పార్టీల నుండి వెంకటయ్య, శివశంకర్, బాలకృష్ణ ఎండి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకునేది కాంగ్రెస్ పార్టీ



- కరీంనగర్ లో గంగుల, బండి వైఫల్యాలతో ప్రజలు ఇబ్బందులపాలు
- కాంగ్రెస్ .ఆరు గ్యారంటీ లతో గెలుస్తాం, కాంగ్రెస్
- కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి పురమళ్ళ శ్రీనివాస్

కరీంనగర్ జిల్లా బ్యూరో,22 నవంబర్ (అక్షరం న్యూస్):

కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాలతో గెలుస్తామని కాంగ్రెస్ కరీంనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి పురమళ్ళ శ్రీనివాస్ అన్నారు. కొందరు దొంగలు వస్తారు డబ్బులు ఇస్తారు తీసుకోండి, చేతి గుర్తుకు ఓటు వేయండి, మీకు సేవ చేసుకుంటా కాంగ్రెస్ గెలిచిన వెంటనే, ఆరు గ్యారెంటీ లను మీకు చేర్చుతుంది అని అన్నారు. కరీంనగర్ పట్టణ అధ్యక్షులు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, యూనివర్సిటీ చేసుకుంటున్నాం యూనివర్సిటీ కాంగ్రెస్ హయాంలో ఇవ్వడం జరిగింది, అప్పటి నుండి ఇప్పటివరకు ఎలాంటి అభివృద్ధి జరగలేదు ఎలా ఉందో అలానే ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం లో ఇందిరమ్మ ఇల్లు ఇచ్చారు,బి ఆర్ ఎస్ మీకు ఇండ్లు ఇచ్చిందా అని అడిగారు. కాంగ్రెస్ వస్తేనే మన జీవితాలు బాగుపడతాయి కాంగ్రెస్ లేదా కుటుంబాలను ఆదుకుంటుంది అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి, పురుమళ్ళ శ్రీనివాసులు గెలిపించుకోవాలి, సోనియమ్మ చేతి గుర్తుకు ఓటు వేయాలి అని ఎమ్మెల్సి సంతోష్ కుమార్ అన్నారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, పట్టణ ఎన్నికల జోనల్ ఇంచార్జ్ ఎస్.కే. సిరాజ్ హుస్సేన్ ఆధ్వర్యంలో కరీంనగర్ నగర కేంద్రంలోని రాంనగర్ తో పాటు వివిధ ప్రధాన చౌరస్తా లలో ఎన్నికల ప్రచారం లో పాలుగోన్న పురమళ్ళ శ్రీనివాస్ మాట్లాడుతూ, పోరాడి తెచ్చుకొన్న తెలంగాణ లో ముప్పై లక్షల మంది నిరుద్యోగులకు అన్యాయం చేసిన బీఆరెస్ పార్టీ ని ప్రజలు నమ్మవద్దన్నారు. కరీంనగర్ ఎమ్మెల్యే గా మూడు సార్లు గెలిచి మంత్రి గా కొనసాగుతున్న గంగుల కమలాకర్ ప్రజల సంక్షేమం చూడకుండా తన సంపాదన పెంచుకున్నారని, తనకు అనుకూలంగా లేని వారి పై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులు పట్టరన్నారు. కరీంనగర్ ఎంపీ గా ఉన్న బండి సంజయ్ కుమార్ ప్రజలకు అందుబాటులో లేకుండా గంగుల తో చీకటి దోస్తాన్ చేస్తున్నారన్నారు. కరీంనగర్ ప్రజలు అన్ని గమనించి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు.

### రూరల్ గ్రామాల్లో నోటుకి ఓటు అమ్ముకుంటే ఐదేళ్ల భవిష్యత్తు అధోగతే...!

ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్తులు చూపే డబ్బు ఎరకు ఆశపడితే, మరో ఐదేళ్ల పాటు మోస పోవడం ఖాయమని కరీంనగర్ కాంగ్రెస్ అభ్యర్థి పురుమల్ల శ్రీనివాస్ ప్రజలకు విన్నవించారు కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందని, ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందని, కరీంనగర్ లో కూడా మనం గెలుస్తున్నామని శ్రీనివాస్ అన్నారు నిబద్ధత, సమర్ధత కలిగిన అభ్యర్థిని నన్ను ఎన్నుకోవాలని సూచించారు ఎన్నికల ప్రచారం లో భాగంగా మొగ్దుంపూర్, మందులపల్లి, ఇరుకుల్ల గ్రామాలలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పురుమల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలన్నారు 'ధనస్వామ్యాన్ని బద్దలు కొట్టండి – ప్రజాస్వామ్యాన్ని నిలబెట్టండి' ఓటు అమ్ముకోవద్దన్నారు కరీంనగర్ లో బీఆర్ఎస్ అభ్యర్థి గంగుల కమలాకర్ ఓటుకు రూ.10వేలు, సెల్ఫోన్, ప్రతి మహిళ కు పావులేత్తు బంగారం, వెండి ఆభరణాలు ఇస్తున్న తీరును, ధనప్రలోభాన్ని, ఓట్ల కొనుగోలును ఎండ గట్టారు, ప్రజాస్వామ్య పరిరక్షణ పట్ల ఓటర్ల బాధ్యతను చాటిచెపుతూ స్వచ్ఛందంగా ముందుకు వచ్చి కాంగ్రెస్ వైపు ఉన్నారని అన్నారు. నోటుకి ఐదేళ్ల భవిష్యత్తుని అమ్ముకోవద్దన్నారు బీఆర్ఎస్, బీజేపీ నాయకులు పోస్తున్న మద్యానికీ, పడేస్తున్న నోటుకీ ఓటుని అమ్ముకో వద్దన్నారు ప్రజాస్వామ్యం ధనస్వామ్యంగా మారిపోయిన ఇలాంటి వికృత వ్యవస్థ కోసమా గాంధీ, నెహ్రూ, ఇందిరమ్మ, రాజీవ్ గాంధీ,వంటి మహనీయులు జీవితాలు అర్పించింది అని ఆయన ప్రశ్నించారు. అందుకేనా సోనియా అమ్మ తెలంగాణ ఇచ్చింది అన్నారు, బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు కరీంనగర్ నియోజకవర్గంలో గెలుపుకోసం కోట్లకు కోట్లు డబ్బుని ఎరగా వేస్తుంటే, ప్రజలు, ఓటర్లు మాత్రం కాంగ్రెస్ వైపు,పురుమల్ల శ్రీనివాస్ వైపు ఉన్నారని అన్నారు వారిచ్చే డబ్బులు, ధనం మీవే నని, మీ నుండి దొసుకున్న డబ్బులుతిరిగి నీకే ఇస్తున్నారని అన్నారు, వారిచ్చే డబ్బులు, ధనం తీసుకుని చేతి గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరారు. డబ్బు ప్రలోభానికి ఎర వేసి బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థులు చిల్లరదొంగల కంటే హీనమైన స్థితిలో మళ్ళీ అధికారం కోసం ఆరాటపడు తున్నారని అన్నారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కాంరెడ్డి రాంరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ సాయిని తిరుపతి, సీనియర్ నాయకులు మైలారం నాగరాజు, మైలారం శ్రీనివాస్,వంగల నిరంజన్, తగరు ఎల్లారెడ్డి, కొమ్మిడి రాఘవ రెడ్డి, కాలువ మల్లయ్య, గంగయ్య, సాయిలు, నాయకులు, కార్యకర్తలు,గ్రామప్రజలు పాల్గొన్నారు.

## లయన్స్ కంటి ఆసుపత్రి చరిత్రలో మరో మైలురాయి...



**లేజర్ ఫాకో ద్వారా కంటి శాస్త్రచికిత్సలు..**

ఖమ్మం/ వైరా నవంబర్ 22 (అక్షరంన్యూస్)

వైరాలోని లయన్ కాపా గోపాలరావు ఆదిలక్ష్మి లయన్స్ కంటి ఆసుపత్రి నందు లేజర్ ఫాకో ద్వారా కంటి శాస్త్ర చికిత్సలు, నిర్వహిస్తున్నామని కంటి హాస్పిటల్ చైర్మన్

డాక్టర్ కాపా మురళీకృష్ణ తెలిపారు, కంటి ఆస్పత్రి నందు అడ్వాన్స్ ప్యాకో మిషన్

లేజర్ ద్వారా కాట్రాక్ట్, సర్జరీ ద్వారా శుక్లాలు ఆపరేషన్ చేస్తున్నామని , ఆపరేషన్లు, అత్యాధునిక పద్ధతిలో టేరీజియం, గ్రాఫ్ ద్వారా చేయబడునని, డి సి ఆర్ డి సి టి ఆపరేషన్ కూడా నిర్వహిస్తున్నామని, గ్లకోమా నీటికాసులు, యాగ్ పియల్ ద్వారా లేజర్ చేయబడునుకంటి ఆపరేషన్ ద్వారా వచ్చే పొరపి పి సి ఓ ను యాగ్ క్యాప్, సీయోట్ని లేజర్ ద్వారా తొలగించబడతాయని, కంటి ఆస్పత్రి నందు, కళ్లద్దాలతో పాటు విద్యార్థులకు ప్రత్యేక కంటి పరీక్షలు షుగర్ వ్యాధిగ్రస్తులకు డయాబెటిక్ రెటినోపతి, చెకప్ చేస్తారని, తెలిపారు అది తక్కువ ఖర్చుతో కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా అనుభవం కలిగిన డాక్టర్ బృందం,డాక్టర్ సిహెచ్ కృష్ణ చైతన్య డాక్టర్ జి. రవిచంద్ర గౌడ్ డాక్టర్ అయేషా డాక్టర్ శ్రీధర్ గౌడ్, ఆధ్వర్యంలో ఆపరేషన్ నిర్వహిస్తున్నామని తెలిపారు వైరా శాంతినగర్లో ఉన్న లయన్స్ విద్యానగర్ నందు ఉన్న లయన్

ఆస్పత్రి నిర్వాహకులు అడ్మినిస్ట్రేటర్ ఉం డ్రు శ్యాంబాబు ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో కంటి శిబిరాలు నిర్వహించామని ఆయన తెలిపారు. తక్కువ ఖర్చుతో కంటి ఆపరేషన్లుకూడా నిర్వహించామని, దాదాపు కంటి ఆస్పత్రి నందు 30 వేలకు పైగా కంటి శస్త్ర చికిత్సలు నిర్వహించామని తెలిపారు.ప్రతిరోజు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఏడు గంటల వరకు కంటి ఆసుపత్రిలో పరీక్షలు నిర్వహిస్తారని ఆయన తెలిపారు.

## యాదవ కురుమల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాను...

**ఖమ్మం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు**




ఖమ్మం/తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

రాష్ట్రంలో ఏ పార్టీ కూడా యాదవ కురుమల ప్రస్తావన తేలేదని, కాంగ్రెస్ పార్టీమాత్రమే యాదవ కురుమలకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, గొర్రెల పెంపకం కోసం 2 లక్షల రూపాయలు నగదు నేరుగా అకౌంట్లో జమ చేస్తామని మేనిఫెస్టోలో ప్రకటించడం జరిగిందని, యాదవ కురుమల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో నా వంతు పూర్తిగా బాధ్యత వహించి కృషి చేస్తానని ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు హామీ ఇచ్చారు. బుధవారం

ఎస్ఆర్ కన్వెన్షన్ హాల్ నందు టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం, అఖిలభారత యాదవ మహాసభ నాయకులు మచ్చ శ్రీనివాస్, గంగదేవుల లోకేష్, వాగదాన్ని పుల్లారావు,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఆధ్వర్యంలో యాదవ కురుమల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదవ కురుమలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఖమ్మం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ యాదవ కురుమలను అధికారం కోసం పార్టీ ప్రయోజనాల కొరకు వాడుకుంటున్నారని, రాజకీయంగా తనకు ఎల్లప్పుడూ అండగా ఉండే యాదవ కురుమలను జీవితకాలం గుర్తుంచుకుంటానని రాబోయే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అర్హులైన యాదవ కురుమలకు ఇళ్ళు, కమ్యూనిటీ హాల్ కట్టిస్తామని, గొర్రెల మార్కెట్ యార్డును అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. యాదవ కురుమల డిమాండ్లను మేనిఫెస్టోలో ప్రకటించిన కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని, ఖమ్మం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరావు ను గెలిపించాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కార్పొరేటర్లు పల్లెబోయిన భారతి చంద్రం, దొడ్డ నగేష్, మలీదు జగన్, మలీదు వెంకటేశ్వర్లు, అఖిల భారత యాదవ మహాసభ నాయకులు లోడిగ వెంకన్న, మల్లె బోయిన శ్రీనివాస్, దుబాకుల వెంకటేశ్వర్లు, బమ్మిడి శ్రీనివాస్, మూడుముంతల గంగరాజు, జోనబోయిన పాపయ్య, సోమనబోయిన మల్లికార్జున్ సత్తి వెంకన్న మీగడ రామారావు, పగడాల మధు, ఎర్రగుంట్ల హనుమంతరావు, రామారావు నరసింహారావు పుచ్చకాయల సత్యనారాయణ, పొదిల భూపతి పొదిల బిక్షం , పెద్ద పాపారావు పుట్ట ఉపేందర్ దాసరి శివ, యాదవ సర్పంచులు గొర్రెల సంఘాల అధ్యక్షులు యాదవ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అభాగ్యులకు అండగా పల్లా కిరణ్



ఖమ్మం/తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

స్వర్గీయ కీర్తిశేషులు పల్లా జాన్ రాములు 85వ జయంతిని పురస్కరించుకుని నిరుపేద గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని అనే ఉద్దేశంతో వారికి మదర్ హార్లిక్స్ , ప్రోటీన్స్ తో నిండిన బిస్కెట్స్ మరియు పండ్లు పంపిణీ చేసి మరోసారి మానవత్వం చాటుకున్న పల్లా కిరణ్..

# హైదరాబాద్‌కు ధీటుగా ఖమ్మం ...



- అభివృద్ధి కొనసాగేందుకు అజయ్ ని గెలిపించండి..
- 29,46 డివిజన్ల ఎన్నికల ప్రచారంలో ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ...

ఖమ్మం/తల్లాడ నవంబర్ 22 (అక్షరంన్యూస్)

రాష్ట్రం లోని మిగతా జిల్లాల వారు ఆశ్చర్య పడేలా హైదరాబాద్ కు దీటు గా గడిచిన దశాబ్ద కాలంలో ఖమ్మం నియోజక వర్గ%శీ% అభివృద్ధి చెందిందని దీనికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ సహకారం, ఖమ్మం ఎమ్మెల్యే రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కార్యదక్షత యే కారణమని బిఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల జిల్లా సమన్వయ కర్త గుండాల కృష్ణ పేర్కొన్నారు. ఈనెల 30న జరగనున్న ఖమ్మం అసెంబ్లీ ఎన్నికలలో పార్టీ నియోజక వర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం నగరంలోని 29వడివిజన్ అధ్యక్షులు యర్రా అప్పారావు,46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవీ ప్రసన్న కృష్ణ ల ఆధ్వర్యంలో ఆయా డివిజన్లలో జరిగిన ఎన్నికలప్రచారంలో కృష్ణ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు.ఈసందర్భంగా ఆయన అజయ్ నాయకత్వంలో ఖమ్మం నగరం లో జరిగిన అభివృద్ధి తో పాటు దశాబ్ద కాలంగా ప్రభుత్వం అందించిన పదకాలను, ఎన్నికల మ్యానిఫెస్టో ను ఇంటింటికీ తిరిగి వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత పది సంవత్సరాలలో 3వేల కోట్ల రూపాయల తో నియోజక వర్గం లో ఎన్నడూ జరగని అభివృద్ధిని చేసిన ఘనత కేసిఆర్ ప్రభుత్వానికి,మంత్రి అజయ్ కే దక్కుతుందన్నారు.గత ప్రభుత్వాల హయాం లో మురికి కుపంగా ఉన్న గోళ్ళపాడు కాలువను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో రూ100 కోట్లతో ఆధునీకరించి సుగంధ పరిమళాలు వెదజల్లే లా చేసి ప్రజల సమస్యకు విముక్తి కల్పించడం జరిగిందన్నారు. మున్నేరు ముంపు కు అడ్డుకట్ట వేసేందుకు ఇరువైపులా సిమెంట్ గోడల నిర్మాణంకోసం 696 కోట్ల రూపాయల ను మంజూరు చేయించడం జరిగిందన్నారు.

గుక్కెడు త్రాగు నీటికోసం నిత్యం నీటి యుద్ధాలు జరిగే పరిస్థితి నుండి రూ.265 కోట్ల తో మిషన్ భగీరద పదకం కింద ఇంట్లో నే నల్లా తిప్పితే రోజు త్రాగు నీరు లభించేలా చర్యలు చేపట్టడం జరిగిందన్నారు.వీటితో పాటు లకారం ట్యాంక్ బండ్ నిర్మాణం, నూతన బస్టాండ్,నూతన మున్సిపల్ కార్యాలయ నిర్మాణం, దంసలాపురం రైల్వేబ్రిడ్జి నిర్మాణం, ఐటీ హబ్ ఏర్పాటు తో పాటు సీసీ డ్రైన్,రోడ్ల నిర్మాణం, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు,ప్రధాన కూడళ్ల ఆధునీకరణ, వైకుంఠదామాల ఏర్పాటు,జిమ్ లు, పార్కుల ఏర్పాటు ను తెలంగాణ ప్రభుత్వ సహకారంతో వేలాది కోట్ల రూపాయలు వెచ్చించి చేయడం జరిగిందని తెలిపారు.దీనితో పాటు తెలంగాణ ప్రభుత్వ హయాంలో ప్రజల సంక్షేమానికి కూడా పెద్దపీట వేయడం జరిగిందని వివరించారు.ఈ అభివృద్ధి కొనసాగేందకు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తు పై ఓటు వేసి పార్టీ అభ్యర్థులను మరలా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆయా డివిజన్ల నాయకులు మాతంగి అనీల్, అద్దంకి శివ, బాస సైదులు, ధర్మారపు వెంకన్న, నారపొగు వెంకటేష్, బడే సాహెబ్,పాక సాయి, ఆలస్యం చిన్నరవి,అశోక్, హుస్సేన్ సాహెబ్,కనకం భద్రయ్య, దేవర వెంకన్న, యాదయ్య,కన్నం రమేశ్, శనిగరం ఉప్పలయ్య, బొల్లేపల్లి విజయ్, బాల్దే నాగేశ్వర రావు, తొగరు భాస్కర్, కాల్వొడ్డు శ్రీను, గోగే నాగులు, అచ్చిని వెంకన్న, అజ్జు,వేముల సత్యనారాయణ, పగిళ్ళ బుచ్చిబాబు, గోనెల రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు..

## నేడే వైరా మండలంలో రాందాస్ నాయక్ ప్రచారం...



ఖమ్మం/ వైరా నవంబర్ 22 (అక్షరంన్యూస్)

వైరా మండలంలో నియోజవర్గ, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి, మాలోత్ రాందాస్ నాయక్ ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారని నియోజకవర్గ బాధ్యులు, శీలం వెంకట నర్సిరెడ్డి ఎడ్లపల్లి వీరయ్య చౌదరి తెలిపారు. ఉదయం 8 గంటలకు, గండగల పాడు గ్రామం నుండి, ప్రచారం ప్రారంభమవుతుంది, అని తెలిపారు 9 గంటలకు ముసలమడుగు 10 గంటలకు లక్ష్మి పురం 11 గంటలకు పినపాక 12 గంటలకు కేజీ సిరిపురం ఒంటిగంటకు సిరిపురం లంచ్ అనంతరం రెండున్నరకు పూసలపాడు మూడు గంటలకు గౌండ్లపాలెం నాలుగు గంటలకు నారపునేని పల్లి , ఐదు గంటలకు ఉప్పలమడక, 6 గంటలకు లింగన్నపాలెం 7:00 గరికపాడు ఎనిమిది గంటలకు దాచపురం గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తారని ఆయన తెలిపారు. కావున మండలంలో ఉన్న బూతు కమిటీ సభ్యులు కార్యకర్తలు నాయకులు ఎన్నికల ప్రచారంలో పాల్గొనాలని , వారు తెలిపారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609